LGTV

# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,136 | పేజీలు -12 | శనివారం - 14 - మార్చి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## ఇరాన్ సహజ సిద్ధమైన హక్కులను అధికారికంగా గుర్తించాలి



- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సంచలన ప్రకటన చేశారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సంచలన ప్రకటన చేశారు.అమెరికా-ఇజ్రాయెల్ దళాలతో సాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలంటే మిగతా 2లో

## ఇరాన్‌పై దాడులతోనే చమురు ధరలు తగ్గుతాయి



- ఇరాన్‌పై సైనిక చర్యతో చమురు ధరలు తగ్గుతాయన్న డొనాల్డ్ ట్రంప్
- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్ సైన్యాన్ని నాశనం చేశామని వెల్లడి
- ఇరాన్ వాయుసేన, రాడార్ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వ్యాఖ్య

ఇరాన్‌పై అమెరికా చేపట్టిన సైనిక చర్య కారణంగానే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు తగ్గుతాయని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజు



- పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి కి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తి ని అపహాస్యం చేసినట్టే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.
- స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని విమర్శించారు.
- ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు తర్వాత అధికారంలో ఉన్న పార్టీలో పనిచేయడం ప్రజల తీర్పును తుంగలో తొక్కినట్టేనని అన్నారు.

హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి కి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తి ని అపహాస్యం చేసినట్టే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజుగా మిగతా 2లో

## నెట్ ఫ్లిక్స్ తో నా కల

# నిజం కాబోతోంది


- నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కార్యాలయాన్ని హైటెక్ సిటీలో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
- హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని నెట్ ఫ్లిక్స్ కు మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు.
- బాల్యం నుంచే తనకు సినిమాలపై ఆకస్తి ఉందని తన చిన్నతనం నుంచి ఇప్పటి వరకు సినిమాలో అనేక మార్పులు వచ్చాయన్నారు.
- నెట్ ఫ్లిక్స్ కు ఇది దేశంలోనే రెండో కార్యాలయం అని సీఎం చెప్పారు. మా దృష్టి హాలివుడ్ పైననే అని నేను గతం లోనే చెప్పాను
- నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతుందన్నారు.

ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం.

**విజన్-2047కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధికి ప్లాన్**

**రోడ్ల నిర్మాణంలో సమస్యలు లేకుండా చూడాలి...**

**ఆసుపత్రుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి**




నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కార్యాలయాన్ని హైటెక్ సిటీలో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని నెట్ ఫ్లిక్స్ కు మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. బాల్యం నుంచే తనకు సినిమాలపై ఆకస్తి ఉందని తన చిన్నతనం మిగతా 2లో

## స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ

# ప్రజల తీర్పును కాలరాయడమే

స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

అడుగడుగునా అగౌరవం

రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.




రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి లాంటి పార్టీ ఫిరాయింపుదారులకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ ప్రజల తీర్పును కాలరాయడమేనని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ అనుసరించిన విధానాలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఒక ప్రకటనలో పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, తర్వాత ముఖ్యమంత్రి సమక్షంలో కండువా మార్చుకుని, ఏకంగా కాంగ్రెస్ బీ-ఫామ్ మీద మిగతా 2లో

## స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం



- పార్టీ ఫిరాయింపు అంశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకర్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
- శాసనవ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా తీర్పు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.


హైదరాబాద్, : పార్టీ ఫిరాయింపు అంశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకర్ మిగతా 2లో

## 'ఆందోళన వద్దు

# శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం'

**ఆత్మనిర్భర్ అవసరం**

- గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.
- రూ. 10 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.




గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కేరళలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 10 వేల కోట్ల మిగతా 2లో

## వ్యక్తిగత విమర్శలు చేస్తూ

# సభను పక్కదారి పట్టిస్తున్నారు

**'చరిత్రలో ఇదే తొలిసారి': లోక్‌సభలో రాహుల్ ఆగ్రహం**

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడతలో రాజకీయ సెగలు మరింతగా రాజుకున్నాయి.
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభలో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది.



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడతలో రాజకీయ సెగలు మరింతగా రాజుకున్నాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభలో మిగతా 2లో

## ప్రజాసేవలో భాగస్వామ్యం.. భగవంతుడిచ్చిన వరం !



- అభివృద్ధికి బాటలు వేద్దాం..
- సమన్వయంతో సమస్యల పరిష్కారం..
- అందరి లక్ష్యం ప్రజా శ్రేయస్సే..
- "రాజకీయాల్లోకి మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మన గ్రామం, మన వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలి.

"రాజకీయాల్లోకి మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మిగతా 2లో

## ప్రభుత్వం ప్రజలకు

# క్షమాపణలు చెప్పాలి

**సత్యం తోడుగా ఉన్నంత వరకు అంటూ ట్వీట్**

**ఇళ్లను కూల్చేసేందుకు ప్రభుత్వానికి ఎంత ధైర్యం**

- ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ నోటీసులు ఇవ్వడం పట్ల జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు.
- ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరుకావాలని సీబీఐ అధికారులు తెలిపారని. సీబీఐనోటీసులపై మా లీగల్ టీమ్ తో చర్చిస్తున్నట్లు చెప్పారు.
- ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత.. 'ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో చార్జెస్ ఫ్రేమ్ చేయడానికి కూడా రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరిస్తూ కేసును కొట్టేసింది.
- కేసు కొట్టేయడంతో పాటు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను సైతం ఎంక్వయిరీ చేయాలని సైతం కోర్టు కామెంట్ చేసింది.
- ఇదంతా మీ అవగాహనలో ఉన్నది. అయితే రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.
- ఈ కేసు విచారణ ఈనెల 16న ఉన్నదన్న విషయాన్నీ సీబీఐ అధికారులు స్వయంగా తెలియ చేశారు.



ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ నోటీసులు ఇవ్వడం పట్ల జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరుకావాలని సీబీఐ అధికారులు తెలిపారని. సీబీఐనోటీసులపై మా లీగల్ టీమ్ తో చర్చిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత.. 'ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో చార్జెస్ ఫ్రేమ్ చేయడానికి కూడా మిగతా 2లో

## ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్న కాంగ్రెస్



- కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్నదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.
- మోండా డివిజన్‌లోని ఇస్లామియా మజీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్నదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే మిగతా 2లో

## ఇరాన్ సహజ సిద్ధమైన హక్కులను అధికారికంగా గుర్తించాలి

మూడు కీలక షరతులను ఆయన తెరపైకి తెచ్చారు. ఈ డిమాండ్లకు అంగీకరిస్తేనే ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరుస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ మేరకు పెజెష్కియాన్ తన సోషల్ మీడియా వేదికగా అంతర్జాతీయ సమాజానికి ఇరాన్ పక్షాన ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు.అంతర్జాతీయ వేదికలపై ఇరాన్ సహజ సిద్ధమైన హక్కులను అధికారికంగా గుర్తించాలని తెలిపారు. ప్రస్తుత యుద్ధం కారణంగా ఇరాన్‌కు జరిగిన ఆస్తి, ప్రాణ నష్టానికి అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇరాన్ సార్వభౌమాధికారంపై మళ్లీ ఎటువంటి దాడులు చేయబోమని అంతర్జాతీయంగా గ్యారెంటీ (హామీ) ఇవ్వాలని వెల్లడించారు.గత ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా-ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై ఆకస్మిక దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా ఖమేనీ సహా పలువురు అగ్రశ్రేణి నాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన ఇరాన్.. ప్రతీకారంగా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై దాడులు కొనసాగిస్తోంది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిలో చమురు ట్యాంకర్లను పేల్చివేయడంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలపై ప్రభావం పడుతోంది.

## ఇరాన్‌పై దాడులతోనే చమురు ధరలు తగ్గుతాయి

డొనాల్డ్ ట్రంప్ అన్నారు. వ్యూహాత్మక నిల్వల నుంచి అత్యవసరంగా ముడిచమురును విడుదల చేయడం, టెహ్రాన్‌పై ఒత్తిడి కొనసాగించడం ద్వారా ఇంధన మార్కెట్లు స్థిరపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కెంటకీలోని హెబ్రాన్‌లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇరాన్‌లోని ఉగ్రవాద పాలన నుంచి ముప్పును నివారించేందుకే 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' చేపట్టామని, ఈ ఆపరేషన్ విజయవంతమైందని ట్రంప్ తెలిపారు. గత 11 రోజులుగా అమెరికా దళాలు ఇరాన్ సైనిక సామర్థ్యానికి భారీ నష్టం కలిగించాయని చెప్పారు. "మా సైన్యం ఇరాన్‌ను దాదాపుగా నాశనం చేసింది" అని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వైమానిక దళం పూర్తిగా ధ్వంసమైందని, ఆ దేశంలో రాడార్, విమాన విధ్వంసక వ్యవస్థలు పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఇరాన్ క్షిపణి సామర్థ్యం 90 శాతం, డ్రోన్ల సామర్థ్యం 85 శాతం తగ్గిపోయిందని ఆయన వివరించారు.ఈ సైనిక చర్యలతో పాటు, ఇంధన మార్కెట్లను రక్షించడానికి కూడా చర్యలు తీసుకుంటున్నామని ట్రంప్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూా) ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల వ్యూహాత్మక నిల్వల నుంచి రికార్డు స్థాయిలో 40 కోట్ల బ్యారెళ్ల చమురును విడుదల చేయడానికి అంగీకరించిందని తెలిపారు. దీనివల్ల చమురు ధరలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. తమ లక్ష్యాలు పూర్తయ్యే వరకు ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజు

మిగిలిపోతుందని విమర్శించారు.ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు తర్వాత అధికారంలో ఉన్న పార్టీలో పనిచేయడం ప్రజల తీర్పును తుంగలో తొక్కినట్టేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్‌కు స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచి, ప్రజల తీర్పును పూర్తిగా అవమానించినట్టేనని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.కడియం శ్రీహరి కూతురు కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా ఎన్నికల్లో పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తుచేశారు. కడియం శ్రీహరి స్వయంగా కాంగ్రెస్ కండువా వేసుకుని తన కూతురు తరపున ఎన్నికల ప్రచారం చేయడమే కాకుండా, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ బీఫామ్‌పై పోటీ చేసిన అభ్యర్థుల తరపున బహిరంగంగా ప్రచారం చేసిన విషయం ప్రజలు ప్రత్యక్షంగా చూశారని తెలిపారు.ఇలాంటి స్పష్టమైన పరిస్థితుల్లో కూడా వారికి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం పార్టీ ఫిరాయింపు లను ప్రోత్సహించే చర్య మాత్రమే కాకుండా రాజ్యాంగ వ్యవస్థలను అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉపయోగిస్తున్నారనే వాదనకు బలం చేకూరుస్తుందని విమర్శించారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే ఈ తీర్పు శాసన వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజుగా నిలుస్తుందని పేర్కొన్నారు.


## స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం

డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శాసనవ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా తీర్పు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినా అనర్హతవేటు వర్తించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో... శాసన వ్యవ స్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంతకంటే పాపమన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని చెప్పారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ...కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డే ఆయా నేతలకు స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈ అంశంపై సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించేలా.. శాసన వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోయేలా స్పీకర్ తీర్పు ఉందన్నారు. పార్టీ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనే లా న్యాయవ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకముందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాసేవలో భాగస్వామ్యం.. భగవంతుడిచ్చిన వరం !

మన గ్రామం, మన వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలి.ఆ ఆత్మీయతే మనం సంపాదించుకునే అసలైన ఆస్తి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గ్రామ పంచాయతీల బలోపేతం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. "గడిచిన కొద్ది రోజుల్లోనే పంచాయతీల ఖాతాల్లోకి గణనీయంగా నిధులు జమ అయ్యాయి. మార్చి ఆఖరు నాటికి మరిన్ని నిధులు రాబోతున్నాయి. ఈ నిధులను ఒక ప్రణాళికాబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగించాలి. మన సొంత డబ్బును ఎంత జాగ్రత్తగా వాడుకుంటామో.. ప్రజాధనాన్ని కూడా అంతే బాధ్యతగా కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలి" అని సర్పంచులకు సూచించారు.అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి కోరారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనలో చిన్నపాటి సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు."ఎన్నికల వరకే రాజకీయాలు.. గెలిచిన తర్వాత మనమంతా ప్రజల సేవకులం. పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులకు అధికారులు పూర్తి స్థాయిలో మార్గనిర్దేశం చేస్తూ, వారిని ప్రోత్సహించాలని ఈ వేదిక ద్వారా కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల ప్రణాళికలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్న కాంగ్రెస్



తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. మోండా డివిజన్‌లోని ఇస్లామియా మజీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం రోజా చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఆయూబ్, ఆసిఫ్‌లను అభినందించారు. కేసీఆర్ ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడమే కాకుండా, రంజాన్ కిట్ కింద నూతన దుస్తులను అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు.అదేవిధంగా రంజాన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో మసీదులు, ఈద్గాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలను పట్టించుకోవడం లేదని అన్నారు. అమెరికా, ఇరాన్, ఇరాక్ యుద్ధంతో రానున్న రోజులలో సమస్యలు ఏర్పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్‌యాదవ్, తలసాని శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతోంది

నుంచి ఇప్పటి వరకు సినిమా అనేక మార్పులు వచ్చాయన్నారు. బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని గుర్తు చేశారు. తెలుగు చిత్రపరిశ్రమను చెన్నై నుంచి ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్?కు తీసుకు వచ్చారన్నారు.

భూమి ఇచ్చేందుకు రెడీ:

నెట్ ఫ్లిక్స్ కు ఇది దేశంలోనే రెండో కార్యాలయం అని సీఎం చెప్పారు. మా దృష్టి హాలివుడ్ పైననే అని నేను గతం లోనే చెప్పాను. నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతుందన్నారు. ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం. మీ విస్తరణకు పెద్ద ఆఫీస్ నిర్మాణానికి కావాల్సిన భూమి ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. నెట్ ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్ ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరుతున్నానన్నారు. ప్రపంచంలో ఉన్న 500 పెద్ద కంపెనీలు తెలంగాణ కు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ అంటేనే వ్యాపారం అని చెప్పారు.రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధిని దీర్ఘకాలిక దృష్టితో ముందుకు తీసుకెళ్లాలని, 2047 విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి ప్రణాళికలు, పురోగతి, భవిష్యత్ అవసరాలపై అధికారులు ప్రెజెంటేషన్ ఇచ్చారు. 2047 విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సీఎం అధికారులతో చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేందుకు కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి అవసరమైన చర్యలను గుర్తించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్ల నిర్మాణంలో సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమీక్షలు నిర్వహించి స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రానికి రింగ్ రోడ్డు అభివృద్ధి చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. అలాగే ఆ రింగ్ రోడ్లను జాతీయ, రాష్ట్ర హైవేలతో అనుసంధానించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సాధ్యాసాధ్యాలను సమగ్రంగా అధ్యయనం చేసి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.ఇక ఆరోగ్య రంగంపై కూడా సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల భవనాల పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చేలా ఆసుపత్రి భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు సహా రోడ్లు భవనాల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. డేటా డ్రివెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలని అన్నారు. డిజిటల్ లిటరసీని పెంచాలని ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకుందామని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.సెప్టెంబర్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరిముందు పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. అందుకు అనుగుణంగానే కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులన్నీ వచ్చే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్మిట్టల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలని ముఖ్యమంత్రి అన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్థంగా వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు.పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై చర్చ జరగాలని చంద్రబాబునాయుడు అన్నారు. పీ4 కూడా ఒక గేమ్ ఛేంజర్ అని, కానీ రావడానికి కొంత సమయంపడుతుందని అన్నారు. దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలని ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి రూ.55 లక్షల తలసరి ఆదాయం మన లక్ష్యమని అన్నారు.ప్రభుత్వం పని చేసేది మిలియనీర్లు లేదా బిలియనీర్ల కోసం కాదని పేదల అభ్యున్నతి కోసమని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్‌తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారని అన్నారు. కొన్ని ఉత్పత్తుల ధరలు పెరుగుతుంటే, గుడ్లు, అరటి పండు లాంటి ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని అన్నారు.అధికారులు, ప్రభుత్వం, ప్రజల మధ్య స్పష్టత సమన్వయం లేకుంటే అనుకున్న ఫలితాలు రావని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 నెలల కాలంలో సమష్టి కృషితో ఒక నూతన రాజకీయ, పాలనా సంస్కృతికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మార్చి 13న అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తామని తెలిపారు. ప్రతినెలా సంక్షేమ పథకాలపై సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేస్తామన్నారు. జులైలో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని, 2027లో పోలవరాన్ని జాతికి అంకితమిస్తామని చంద్రబాబు ప్రకటించారు. అలాగే వచ్చే ఏడాది మార్చినాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ వివాదాలు లేకుండా చేస్తామన్నారు.

# ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరిస్తూ కేసును కొట్టేసింది. కేసు కొట్టేయడంతో పాటు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను సైతం ఎంక్వయిరీ చేయాలని సైతం కోర్టు కామెంట్ చేసింది. ఇదంతా మీ అవగాహనలో ఉన్నది. అయితే రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణ ఈనెల 16న ఉన్నదన్న విషయాన్నీ సీబీఐ అధికారులు స్వయంగా తెలియ చేశారు. సత్యం నా తోడుగా ఉన్నంత వరకు సంపూర్ణంగా అధికారులకు సహకరిస్తాను' అని ట్వీట్ చేశారు.దేశ రాజకీయాల్లో సంచలనంగా మారిన లిక్కర్ స్కామ్ కేసులో కవితను 2024 మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. ఈ కేసు విచారణ అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. అదే ఏడాది ఆగస్టులో కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంతకు ముందే ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కవితను అరెస్టు చేయడం తెలంగాణ రాజకీయాల్లో సెన్సేషన్ గా మారింది. అయితే ఇప్పుడు కవిత బీఆర్ఎస్ నుండి సస్పెండ్ అయి సొంతంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో సీబీఐ నుంచి మళ్లీ నోటీసులు రావడంతో స్టేట్ పాలిటిక్స్ లో ఎలాంటి పరిణామాలు జరుగుతున్నాయనేది వేచి చూడాలి. ప్రైవేట్ ప్రాపర్టీలోకి వచ్చి ఇళ్లను కూల్చేసేందుకు ప్రభుత్వానికి ఎంత ధైర్యం అని.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా అనే అనుమానం కలిగేలా అర్ధరాత్రి పేదల ఇళ్లను కూల్చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.రాజ్యాంగం పట్టుకొని తిరిగే రాహుల్‌గాంధీ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై గట్టి చర్యలు తీసుకోవాలని.. దీనిపై ప్రభుత్వం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే మీరు రాజ్యాంగం పట్టుకోవటం వృథా అన్నారు. ఖమ్మం వెలుగుమట్ల బాధితుల ఇళ్లు కూల్చేసిన చోటనే ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష బుధవారం సాయంత్రం విరమించారు. రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఈశ్వరయ్య సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ప్రభుత్వం ఆక్రమణదారులు అంటూ వెలుగుమట్లలో ఇండ్లు కూల్చేసిన వారినే ఆ స్థలాలకు యజమానులుగా పేర్కొంటూ టోకెన్లు జారీ చేయడంతో దీక్ష విరమిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. వెలుగుమట్లలో జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రజలంతా బాధగా ఉన్నారన్నారు. బాధితులను అవహేళన చేస్తూ వారికి భూమి మీద హక్కులు లేవంటూ మాట్లాడారని.. ఘటన తర్వాత చాలా పార్టీలు టూరిస్టుల మాదిరిగా బాధితుల వద్దకు వెళ్లారని.. కానీ వారి సమస్య పరిష్కారమయ్యేలా పెద్ద ఎత్తున పోరాటం చేయలేదని అన్నారు. అన్ని అర్హతలు ఉన్న వారి ఇళ్లు కూలగొట్టే అధికారం అసలు ఈ ప్రభుత్వానికి ఎక్కడిదని నిలదీశారు. ఇలాంటి ఘటనపై ఎలాంటి పోరాటం చేయాలన్న దానిపై విశారదన్ మహారాజ్‌తో మాట్లాడానని.. భూదాన్ భూమి ఎట్టి పరిస్థితుల్లో పేదలకే అప్పగించాలని తాము సీరియస్‌గా తీసుకున్నామని తెలిపారు. భూమి ఆక్రమించుకున్నారని మొన్నటివరకు చెప్పిన మంత్రులు.. తాజాగా ప్రెస్‌మీట్ పెట్టి అక్కడ అర్హులు ఉన్నారని చెబుతున్నారని అన్నారు. మంత్రులు 310 మందికి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని ప్రకటించారని.. డిసెంబర్ 9న సీఎం వచ్చి గృహప్రవేశం చేస్తారని భట్టి చెబుతున్నారని.. కానీ, ఇచ్చిన టోకెన్లపై తమకు ఇంకా అనుమానం ఉన్నదన్నారు. లే అవుట్ చేసి ఫిజికల్ ప్రాపర్టీని ప్రతి కుటుంబానికి చూపించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కూల్చిన ఇళ్లను కొంతమంది పది లక్షలతో కొంతమంది 20 లక్షలతో కొంతమంది 30 లక్షలతో కట్టుకున్నారని.. కానీ ప్రభుత్వం మాత్రం అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెబుతున్నదని.. 5 లక్షల రూపాయలు మాత్రమే ఇస్తే వారి మిగతా నష్టం ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగిందా లేదా అన్నది తాము ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేసుకుంటామన్నారు. జస్టిస్ ఈశ్వరయ్య సమక్షంలో మళ్లీ బాధితులతో వెళ్లి మాట్లాడుతామని చెప్పారు. వారందరికీ సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్నారు.

# 'ఆందోళన వద్దు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం'

విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులను కాంగ్రెస్ రాజకీయంగా వాడుకుంటుందని దుయ్యబట్టారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని కాంగ్రెస్ పార్టీ ఈ గడ్డు పరిస్థితులనూ రాజకీయం చేస్తుందన్నారు. వీటిని సైతం రాజకీయంగా వాడుకుంటుందన్నారు. యుద్ధంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంక్షిస్తుందని ఆ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బాధ్యతాయుతంగా మట్లాడుతున్నారని.. దేశ యువతపై రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని మోదీ ఆరోపించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో భారతీయుల భద్రతపై ఆందోళన నెలకొందన్నారు. మోదీ మాట్లాడుతూ " మన దేశ ప్రజలు సమస్యల్లో ఉన్న ప్రతీసారి వారిని కాపాడడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాం. ఇరాక్ సంక్షోభంలో భారతీయ నర్సులను క్షేమంగా తీసుకవచ్చాం. యెమెన్‌లో ఉగ్రవాదుల చెర నుంచి ఫాదర్ టామ్‌ను రక్షించాం " అని అన్నారు. ప్రస్తుతం గల్ఫ్‌లో జరుగుతున్న సంక్షోభం స్వయం సమృద్ధితి అవసరాన్ని మరింత నొక్కిచెబుతుందన్నారు.కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ ఎంత అవసరమో ఇటీవల కాలంలో జరిగిన సంక్షోభాలు తెలియజేస్తున్నాయన్నారు. కరోనా , ఉక్రెయిన్- రష్యా యుద్ధం, ఇరాన్ వార్ దాని అవసరాన్ని తెలియజేశాయన్నారు. ఆత్మనిర్భర్ ప్రారంభ సమయంలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు దానిని ఎగతాళి చేశాయని ప్రస్తుతం దాని విలువ అందరికీ అర్థమైందని తెలిపారు. దేశం ఇతర దేశాలపై ఆదారపడేలా చేసిందని ఈ రెండు పార్టీలే ఇంతకాలం భారత్‌ను వేరే దేశాలపై ఆధారపడేలా చేశాయన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇంధన రంగంలో ఆత్మనిర్భర్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇంధనం కోసం ఇతర దేశాలపై ఆదారపడడం చాలావరకూ తగ్గించుకున్నామన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై ఫోకస్ పెట్టామని తెలిపారు. పెట్రోల్, డీజిల్ దిగుమతులు తగ్గించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అందుకే కేంద్రం ఎలక్ట్రిక్ బస్సులకు, వాహనాలకు ప్రోత్సహకాలు అందిస్తున్నామని మోదీ అన్నారు. ప్రస్తుతం గల్ఫ్‌లో చిక్కుకున్న భారతీయులకు ఆయా దేశాలు తగిన రక్షణ కల్పిస్తున్నాయని అందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలని తెలిపారు.విజయ డెయిరీ వివాదంపై ఆయన స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.తెలంగాణ విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి చేసిన ఆరోపణలపై లోకేశ్ మాట్లాడారు. తమరు చేసిన ఆరోపణలపై తాము సమీక్షిస్తున్నామని తెలిపారు. విజయ డెయిరీ పాలు శ్యాంపిల్స్‌ను తీసుకుని ఏపీడీడీసీఎఫ్ నాణ్యత పరీక్షలను నిర్వహిస్తోందని తెలిపారు. సీఏఎల్ఎఫ్-ఎన్డీడీబీ పరీక్ష నివేదికలనూ పరిశీలిస్తామని చెప్పారు.

# వ్యక్తిగత విమర్శలు చేస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారు

తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించడంతో గందరగోళం నెలకొంది. చర్చ సందర్భంగా అధికార పక్ష సభ్యులు పదేపదే తన పేరును ప్రస్తావించడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో ప్రతిపక్ష నేతను సభలో మాట్లాడనివ్వకుండా అడ్డుకోవడం ఇదే తొలిసారి అని ఆయన మండిపడ్డారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు.సభాపతి ఓం బిర్లా అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తున్నారని విపక్ష సభ్యులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అవిశ్వాస తీర్మానంపై ఫిబ్రవరిలోనే సుమారు 118 మంది ఎంపీలు సంతకాలు చేయగా, దీనిపై చర్చకు 10 గంటల సమయాన్ని కేటాయించారు. తీర్మానం నెగ్గాలంటే విపక్షాలకు సాధారణ మెజారిటీ అవసరం. అయితే, స్పీకర్ ఎన్నడూ పక్షపాతంగా వ్యవహరించలేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. విపక్షంలోని 50 మందికి పైగా ఎంపీలు వ్యక్తిగతంగా తనను కలిసి, ఈ తీర్మానంతో తాము ఏకీభవించడం లేదని, కేవలం ఒత్తిడి మేరకే సంతకాలు చేశామని చెప్పారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారుదేశంలో వంట గ్యాస్ (ఎల్పీజీ) కొరతను నిరసిస్తూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో విపక్ష నేతలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల సరఫరా వ్యవస్థ దెబ్బతిని, గ్యాస్ ధరలు పెరగడమే కాకుండా సామాన్యులకు సిలిండర్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని సిపిఐ ఎంపీ సంతోష్ కుమార్ రాజ్యసభలో వాయిదా తీర్మానాన్ని ఇచ్చారు. 2019 నుంచి లోక్‌సభలో 'డిప్యూటీ స్పీకర్' పదవి ఖాళీగా ఉండటం రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ ఆరోపించింది. గతంలో స్పీకర్‌పై తీర్మానం ఉన్నప్పుడు డిప్యూటీ స్పీకర్ సభను నడిపించేవారని, కానీ ప్రస్తుతం ఆ వ్యవస్థే లేకుండా పోయిందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కీలక చర్చలుఏపీ వారసత్వ సంపదకు డిజిటల్ సొబగులు..పర్యాటక రంగంలో సాంకేతిక విప్లవం తెస్తూ దేవాలయాలు, వారసత్వ కట్టడాల వద్ద పర్యాటకులకు అద్భుతమైన 'డిజిటల్ ఇమ్మర్సివ్' అనుభూతులు కల్పిస్తామని వెల్లడి'క్రియేటర్ ఎకానమీ'లో ఏపీ యువతకు గ్లోబల్ ప్లాట్‌ఫామ్..కళాకారులు, క్రియేటర్లకు బంపర్ ఆఫర్..పర్యాటక రంగంలో సరికొత్త ఉపాధి మార్గాలు కల్పిస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్‌ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కార్యాచరణ వెరసి గ్లోబల్ లీడర్‌గా ఏపీ టూరిజం ఎదిగేందుకు క్రమక్రమంగా అడుగులు పడుతున్నాయి.

# స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ ప్రజల తీర్పును కాలరాయడమే

ఎంపీగా నా మీద పోటీ చేసిన సాక్ష్యాలు సరిపోవా స్పీకర్ కు అంటూ ప్రశ్నించారు. ఫిరాయింపులను అరికట్టాల్సిన అత్యున్నతమైన స్పీకర్ పదవిలో ఉండి, వాటికి చట్టబద్ధత కల్పించడం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం అన్నారు. రక్షించాల్సిన వారే భక్షకులుగా మారి రాజ్యాంగ వ్యవస్థలను అధికార పార్టీ చేతిలో బందీగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల తీర్పును కాంగ్రెస్ పార్టీ అపహాస్యం చేసిన తీరుకు నిదర్శనం. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, పదవుల కోసం ప్రజా తీర్పును అంగట్లో సరకులాగా మారిస్తే దానికి స్పీకర్ వత్తాసు పలకడం దురదృష్టకర మన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీలు పార్టీఫిరాయింపుల చట్టాన్ని కాలరాయడం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడంలో ఒకరికొకరు పోటీపడి ప్రజాతీర్పునకు వెన్నుపోటు పొడుస్తున్నారు. కళ్లముందు జరుగుతున్న ఈ అన్యాయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోంది. రాజ్యాంగాన్ని పరిహసిస్తున్న వారికి ప్రజా క్షేత్రంలో తగిన శాస్తి తప్పదన్నారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. ఒక వ్యక్తి ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఆరు నెలల లోపే మరో పార్టీలో చేరి అదే పార్టీ తరపున లోక్‌సభకు పోటీ చేయడం రాష్ట్రమంతా తెలుసన్నారు. ఇంత స్పష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ దాన్ని పార్టీ ఫిరాయింపుగా పరిగణించలేమని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఇది పార్టీ ఫిరాయింపు కాదని చెప్పడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే తీర్పు అన్నారు. యాంటీ డిఫెక్షన్ చట్టాన్ని తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ ఆ సమయంలో రాజ్యాంగ సవరణ ద్వారా ఆ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఈ అంశంపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్?చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అదే యాంటీ డిఫెక్షన్ చట్టం స్పష్టంగా ఉల్లంఘనకు గురవుతున్న పరిస్థితుల్లో స్పీకర్ ఇలాంటి తీర్పు ఇవ్వడం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కడమే. రాహుల్ గాంధీ ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడుతున్నామని చెప్పుకుంటూ తిరుగుతున్నారు. కానీ మరోవైపు మీ పార్టీకి చెందిన నాయకుల చర్యలను సమర్థించే విధంగా ఇలాంటి తీర్పులు రావడం ఎలా సమర్థించగలరని ప్రశ్నించారు.తెలంగాణలో ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ పాలనలో అవమానం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపుదారుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై ఆయన స్పందించారు. పార్టీ ఫిరాయింపుదారులకు స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడం హాస్యాస్పదమని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ వ్యవహారశైలి ఉందని విమర్శించారు."దానం నాగేందర్, కడియం శ్రీహరి కేసుల్లో స్పీకర్ తీరు రాజ్యాంగ విరుద్ధం. బీఆర్ఎస్ -- కాంగ్రెస్ ఒకే తీరుతో వ్యవహరిస్తున్నాయి. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్‌పై వేటు వేయకపోవడం అప్రజాస్వామికం. ఫిరాయింపులను అరికట్టాల్సిన స్పీకర్.. క్లీన్‌చిట్ ఇవ్వడంతో ఫిరాయింపులను ప్రోత్సహించినట్టే. ప్రజా తీర్పును కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కాలరాస్తున్నాయి. అధికారంతో వ్యవస్థలను మేనేజ్ చేయవచ్చు కానీ ప్రజల ఆగ్రహాన్ని కాదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తార"ని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు, చీకటి రోజని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com



## బాధిత కుటుంబానికి కొండేటి పరామర్శ.



నల్లగొండ .మార్చి 13.(లోకల్ గైడ్)నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో కంచర్ల జగన్ మోహన్ రెడ్డి మరణించడంతో ఆయన భౌతికకాయం వద్ద టి పి పి సి ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య పుష్ప గుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.ఆయన వెంట మాజీ శివాలయం చైర్మన్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

## ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు




సిద్దిపేట ప్రతినిధి(మార్చి13: లోకల్ గైడ్ తెలంగాణ)బేగంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠశాల తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్విత్ శ్వర్ ఇంగ్లీష్ టీచర్ గా,మల్లికార్జున్ హెచ్ఎం గా,బి.అవిజ్ఞ ఎంఈఓ గా వ్యవహరిస్తూ తమ బాధ్యతలను చక్కగా నిర్వహించారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు పాఠశాల జీవితంలోని జ్ఞాపకాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి భావి జీవితానికి ప్రేరణగా నిలుస్తాయని పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలి ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 13. (లోకల్ గైడ్).అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 1991 మార్చి 12న ఏర్పడిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవనీ పురస్కరించుకొని గురువారం రాత్రి నల్లగొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ 41 డివిజన్ లో ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించుకోవడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో తుమ్మల పద్మ మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక



మహిళదినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు గొప్ప బహుమతిని ఇచ్చిందని అన్నారు .అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దాడులు చేసిన నోరు విప్పని ప్రధానమంత్రి దేశాల మధ్య యుద్ధాలు జరిగిన మన దేశానికి ఇబ్బంది లేదని చమురు నిల్వలు ఉన్నాయని ఆందోళన చెందవద్దని గొప్పలు పలికిన మోడీ రెండు రోజులలోనే వంట గ్యాస్ సిలిండర్ ధర 65 రూపాయలు పెంచి. పేద మధ్యతరగతి ప్రజలపై అధికభారాలు మోపిందని నిత్యావసర సరుకులు ధరలు పెరిగి పనులు లేక అర్థాకలితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు .వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఆమె డిమాండ్ చేసినారు. అనంతరం ఆటలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ ద్వితీయ బహుమతులతో పాటు పాల్గొన్న మహిళలందరికీ కూడా కన్సోలేషన్ బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకరి అనురాధ, లత, మంజుల, లక్ష్మి, జయమ్మ, మమత, లలిత, కవిత, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మండలం --రుద్రాక్షపల్లి గ్రామం లో ...... హెల్త్ క్యాంప్ మరియు ఫ్రైడే & డ్రై డే కార్యక్రమం



సత్తుపల్లి:లోకల్ గైడ్ : సత్తుపల్లి మండలం, రుద్రాక్షపల్లి ప్రభుత్వ పాఠశాల లో బాసారం, కొమ్ముగూడెం, తోగ్గుడెం, సత్యం పేట, రంగాపురం మరియు రుద్రాక్షపల్లి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శాఖ సహకారం తో " ఉచిత హెల్త్ మెగా క్యాంప్ " నిర్వహించి, ప్రారంభించిన ... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .రుద్రాక్షపల్లి గ్రామం లో ఫ్రై డె, డ్రై డే కార్యక్రమం సందర్భంగా మహిళలను కలుసుకొని పరిశుభ్రత గురించి వివరించి, గ్రామం లో పారిశుధ్య కార్యక్రమం లో స్వయంగా పాల్గొన్న .. రాగమయి దయానంద్ హెల్త్ క్యాంప్ లో రోగులకు స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందించిన. రాగమయి దయానంద్, గంగారాం పీహెచ్ డాక్టర్స్, సిబ్బంది..అనంతరం అంగన్వాడీ సెంటర్ ను పరిశీనలించిన. రాగమం ఈ కార్యక్రమం లో సర్పంచ్ పాయం నాగేంద్ర బాబు, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, ఎమ్మార్వో ఎండిఓ,ఎంపీడీఓ, గంగారాం పీహెచ్ డాక్టర్స్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఈ సీడీపీఓ, సూపర్ వైజర్స్, సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్, ప్రభుత్వ అధికారులు, ఎస్సై ×,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుమలత,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,ఉపసర్పంచ్ భూపతి రెడ్డి, అంగన్వాడీ సిబ్బంది, ఆషా వర్కర్స్ , లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దామోదర్ రావు, భరత్ కుమార్, హలవత్ అర్జున్, వార్డ్ నెంబర్స్ రమేష్, స్వప్న, గంట కేశవ, బుచ్చిబాబు, గంప మధు, కోర్స వసంత రావు, అంగోతు వెంకటేశ్వరరావు, పుల్లారావు, పాషా, బోడ రాము, ప్రతాప్, పంచాయతీ సిబ్బంది, లైన్ మెన్, ఇందిరమ్మ కమిటీ, రుద్రాక్షపల్లి పంచాయతీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు....



## మధిర రూరల్ పోలీస్ స్టేషన్‌లో మామిడి మొక్కలు నాటిన ఏసీపీ సారంగపాణి..



మధిర రూరల్:లోకల్ గైడ్ :ఖమ్మం జిల్లా మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఏసీపీ సారంగపాణి ఆధ్వర్యంలో మామిడి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు.చెట్లు నాటడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ప్రతిజ్ఞ చేశారు.చెట్లు పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర రూరల్ సీఐ మధు,టౌన్ సిఐ రమేష్,ఎస్సైలు లక్ష్మీ భార్గవి,రమేష్,వెంకన్న,పోలీస్ అధికారులు,సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు...

# జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదు

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ : లోకల్ గైడ్ : హైదరాబాద్ నుంచి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా శుక్రవారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగుతోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగినంత స్టాక్ అందుబాటులో ఉంచామని, సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని తెలిపారు. గ్యాస్ సిలిండర్ల లభ్యతపై వ్యాప్తి చెందుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా పరిస్థితి, రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధికారులతో మాట్లాడిన ఆమె జిల్లాలో ఎక్కడా గ్యాస్ సిలిండర్ల కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా ప్రజల అవసరాలకు సరిపడినన్ని గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, సరఫరా వ్యవస్థను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ప్రజల గృహ అవసరాల కోసం అవసరమైన మేరకు గ్యాస్ సిలిండర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల కొరతపై వస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందకూడదని ఆమె కోరారు.అలాగే జిల్లాలో రైతుల పంటలకు అవసరమైన సాగునీరు కూడా సమృద్ధిగా అందుబాటులో ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సీపీఓ జీవరత్నం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఈవో భోజన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 సంవత్సరాలలో బీరోలు గ్రామ అభివృద్ధికి 29 కోట్ల 92 లక్షలు మంజూరు

తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి




తిరుమలాయపాలెం:లోకల్ గైడ్ :పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో



పాల్గొన్నారు.బీరోలులో 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, 64 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయిగూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా బీరోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆత్మ గౌరవంగా జీవించేలా చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసిందని అన్నారు. 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారి గూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు, 64 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రోడ్లు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయి గూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. బంధం పల్లి నుండి అస్నాబాద్ వరకు 4 కోట్ల 5 లక్షల రూపాయలతో చేపట్టిన తారు రోడ్డు, కట్టెల పాడు నుంచి బీరోలు వరకు 6 కోట్ల 50 లక్షలతో తారు రోడ్డు, చౌటుపల్లి బీరోలు రోడ్డుకు 3 కోట్ల 20 లక్షల కల్వర్టు నిర్మాణం, కూసుమంచి బీరోలు రోడ్డుకు 2 కోట్లతో కల్వర్టు నిర్మాణం, బీరోలు నుంచి మేడేపల్లికి కోటి 87 లక్షలతో తారు రోడ్డు, బీరోలు నుంచి మేడేపల్లి రోడ్డు సిడీ పనులకు 30 లక్షల రూపాయలు, బీరోలు పెద్ద చెరువు మరమ్మత్తుకు 2 కోట్ల 25 లక్షలు, 80 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 15 లక్షలతో అంగన్వాడి భవనం, 6 లక్షల రూపాయలతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేశామని, బీరోలు గ్రామానికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల మూడు నెలల్లో 29 కోట్ల 92 లక్షలు ఖర్చు చేసిందని అన్నారు.రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, పేదలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు, రైతును రాజును చేసేందుకు తీసుకుంటున్న చర్యలు, మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. నిరుద్యోగ యువత కు గతంలో ఎన్నడూ లేని విధంగా 72 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సాగునీరు, త్రాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం భవిష్యత్తులో పేదలకు మరింత అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ బీరోలు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నిక కాబడిన పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు అవసరమైన శిక్షణ అందించామని, ప్రభుత్వ ఆశయాల మేరకు 99 రోజుల వ్యవధిలో పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ గ్రామాలలో పారిశుధ్యం, పచ్చదనం, చిన్న చిన్న మరమ్మత్తు పనులు చేయాలని అన్నారు. అనంతరం సమావేశంలో రాకాసితండా గ్రామంలోని ఆకేరు ముంపు బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు, ముస్లిం లకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను మంత్రి అందజేశారు.అనంతరం బీరోలు గ్రామంలోని శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# నూతన ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ప్రకటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 13. (లోకల్ గైడ్) నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ లో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి పది ప్రధాన అంశాలను తీసుకొని వాటి పై అవగాహనతో పాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధి పై ప్రజలకు తెలియజేసేందుకు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను



చేపట్టేందుకు నిర్దేశించడం జరిగిందని, అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు.ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటినిపరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎంపీడీవోలు గ్రామ వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపించాలని, అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో,మున్సిపల్ పట్టణాలలో చర్చించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ -3 నుండి ఎల్- 1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని , ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ నెల 14 నుండి జరిగే ఎస్ ఎస్ సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని ,జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు .పశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని, వాణిజ్యపరమైన సిలిండర్లకు మాత్రమే కొరత ఉందని అందువల్ల ప్రజలు అపోహలను నమ్మవద్దని, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయమై గురువారమే ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను అక్రమంగా కమర్షియల్ కు వాడిన 16 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు,మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులందరుకలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారు ఉన్నారని, వారికి విద్య ,వైద్యానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. యూరియాకు సంబంధించి మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా తమకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలు, మండలాలలో పర్యటించి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని, అంతేకాక సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధుల అంచనాలను రూపొంది సమర్పించాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు .ప్రజాభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, నియోజకవర్గంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని, ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో ఈఎస్ఐ ఆసుపత్రి,ప్రస్తుత ఆసుపత్రిని స్థాయి పెంచడం, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, రింగ్‌రోడ్డు ఏర్పాటు, విద్య ,వైద్యానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో సంస్కరణలు తెచ్చిందని తెలియజేశారు.మున్సిపల్ చైర్మన్ సుధ,వైస్ చైర్మన్ , తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు హాజరయ్యారు.

# డంపింగ్ యార్డ్ వెంటనే తొలగించాలి. సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి మార్చి 13 ( లోకల్ గైడ్).చందనపల్లి లో ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ నగరానికి దూరంగా తరలించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చందనపల్లి లో ఉన్న డంపింగ్ యార్డ్ ఉదయ సముద్రం మంచినీటి చెరువుకు పక్కన ఉండడంతో నీరు కలుషితం అవుతున్నది. 565 జాతీయ రహదారి పొగ మంచు కమ్ముకొని ప్రమాదాలు జరిగే అవకాశాలున్నవి. చనిపోయిన జంతు కళేబరాలు వేయడం ద్వారా దుర్గంధం వ్యాపించి అక్కడి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. చందనపల్లి గ్రామ శివారు ఉదయ సముద్రం పక్కన చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో అప్పటినుంచి ఇప్పటివరకు గత 20 సంవత్సరాలుగా చెత్త డంపింగ్ యార్డ్ దుర్గంధ వాసనతో ప్రజలు సావాసం చేస్తున్నారని అన్నారు. ప్రతినిత్యం నల్లగొండ నుండి దాదాపు 60 నుంచి 70 ట్రాక్టర్లు చెత్తను తరలించడం జరుగుతుంది. చెత్తతోపాటు కుళ్ళిన కళేబరాలు కూడా రావడంతో కుక్కలు మాంసపు కసితో సైన్య విహారం చేస్తూ పక్కనే ఉన్న 565 రహదారిపై వెళ్తున్న వాహనదారుల, పాదచారులపై దాడులు చేస్తున్నాయి. నల్లగొండ నుంచి టాక్టర్ల ద్వారా తెచ్చిన చెత్తను అక్కడున్న సిబ్బంది సాయంత్రం సమయంలో తగలబెట్టడంతో ఆ చుట్టుపట్టు ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మడంతో పక్కనే ఉన్న రహదారి పై వెళ్తున్న వాహనదారులకు పాదచారులకు రోడ్డు కనపడక ఉదయ సముద్రం కాలువలు పడి మృతి చెందిన సంఘటనలు కూడా చాలా చోటు చేసుకున్నాయని అన్నారు. ప్రభుత్వం వెంటనే నగరానికి దూరంగా ఆధునీకరణ తో డంపింగ్ యార్డ్ నిర్మాణం చేయాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రకటనలో ప్రభుత్వన్ని హెచ్చరించారు.

# సీతారాంపురం గ్రామం లో దొంగలు నగదు ఆపహరణ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 13 : రోజు రోజుకు దొంగల ఆగడాలు ఎక్కువై పోతున్నాయి. కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన నాగండ్ల నాగేశ్వరావు ఇంట్లో శు క్రవారం తెలవారుజామున మూడు గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బీరువాలో అవసరాల నిమిత్తం దాచుకున్న లక్ష 18 వేల రూపాయలను దొంగిలించినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఎవ్వరోగాని మాస్టర్ కీ ఉపయోగించి బీరువా తెరచి నగదును మాయం చేసినట్లు తెలిపారు. బైట వ్యక్తులు ఇపని చేసే ప్రసక్తే లేదని పక్క ప్లాన్ ప్రకారం స్థానికులే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని ఇంటి యజమాని, గ్రామస్తులు వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన మల్ల వేరే ఇంట్లో జరగకుండా ఉండేందుకు పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయనున్నట్లు ఇంటి యజమాని నాగేశ్వరావు తెలిపారు.

# పారిశుధ్య పనుల్లో జాప్యం దొర్లకుండా నిమగ్నణమైన

-కారేపల్లి ఎం పీ డీ వో పీ. శ్రీనివాసరావు

-సర్పంచ్ మత్రు నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 13 : కారేపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టతమ్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో ఎటువంటి జాప్యం దొర్లకుండా ప్రతీ ఒక్క గ్రామ పంచాయతీ అభివృద్ధి పదంలో ముందుకు సాగేవిధంగా, రోజు వారీ వీధుల్లో మండలానికే పరిమితం కాకుండా ప్రత్యేక చొర్వతీసుకొని తనకు దొరికిన కొద్దీ పాటి టైం నైనా వృధా చెయ్యకుండా ప్రతీ ఒక్క గ్రామ పంచాయతీ పనుల్లోను తను ఒక్క సిబ్బంది లా పారా, పలుగు , చీపురు చేతప్పటి మండల ప్రజల మన్నలను పొందుతున్న కారేపల్లి మండల అధికారి ఎం పీ డీ వో పీ. శ్రీనివాసరావు. 99 రోజుల ప్రణాళిక కార్యాచరణ లో భాగంగా శుక్రవారం రోజు దుబ్బ తండా గ్రామ పంచాయతీ నందు పనుల్లో నిమగ్నణమై, పంచాయతీ సిబ్బంది కీ పలు రకాల సలహాలు, చూచనలు ఇస్తూ గ్రామం లోనీ రహదారి పనులకు దెగ్గరుండి మారం తో రహదారికీ పూర్వ వైభవం తెచ్చిన ఎం పీ డీ వో. గ్రామ పంచాయతీ లోనీ ప్రతి ఒక్క గడప తొక్కుతూ ఇండ్లల్లో వాడని ఆపరిశుభ్రంగా ఉన్న గబుల్లోని నీటిని ఆశవార్కర్స్ తో రానున్న రోజుల్లో ప్రజలు దోమల భారిన పడకుండా రక్షించా వాలసిన భాద్యత మనపై ఉందాని క్లీన్ చేయించడం జరిగింది. గ్రామ విధుల్లోని చెత్తను తనుకూడా చీపురు చే పట్టి శుభ్రం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ , కార్యదర్శి డి. రఘు, పంచాయతీ సిబ్బంది హిట్లర్ , రవి, వీరన్న , మహేష్ , రమేష్ , ఆశవర్కర్స్ , అంగన్వాడీ టీచర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్లు దొంగిలించిన ఇద్దరు నిందితులు అరెస్ట్ వాహనాలు స్వాధీనం

మిడ్జిల్ మార్చి 13:(లోకల్ గైడ్ )వ్యవసాయ పనులు ముగిసిన తరువాత పొలాల వద్ద ఉంచిన ట్రాక్టర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మిడ్జిల్ పోలీసులు గురువారం రాత్రి పట్టుకున్నారు.ఈసందర్బంగా శుక్రవారం మిడ్జిల్ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సిఐ నాగరాజు నాగార్జున గౌడ్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు వారి వద్ద నుండి దొంగిలించిన రెండు ట్రాక్టర్లు, రెండు ట్రాలీలు మరియు ఒక ప్లాటినా బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నందిగం పాపరావు (34) జీవనోపాధికి కూలీ పని చేస్తూ ఉండేవాడు. మూడు నెలల క్రితం వరి కుప్పలు తీయుటకు మిడ్జిల్ మండలం కొత్తూరు గ్రామానికి వచ్చాడు. ఆ సమయంలో అక్కడి రైతులు వ్యవసాయ పనులు ముగించుకొని తమ ట్రాక్టర్లను పొలాల వద్ద బహిరంగంగా ఉంచి ఇళ్లకు వెళ్లడం గమనించాడు.సులభంగా డబ్బులు సంపాదించాలని భావించిన అతను ట్రాక్టర్లు దొంగిలించి వాటిని తన ప్రాంతానికి తీసుకెళ్లి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మాలని యోచించాడు. ఈ విషయాన్ని తన స్నేహితుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్‌కు చెప్పగా అతను కూడా సహకరించాడు.ఈ నేపథ్యంలో గత ఫిబ్రవరి మూడవ వారంలో ఇద్దరూ ప్లాటినా బైక్ (ఏపీ07డీవీ8362) పై కొత్తపల్లి గ్రామం నుండి మిడ్జిల్ మండలంలోని కొత్తూరు గ్రామానికి వచ్చి ఫిబ్రవరి 18 అర్ధరాత్రి సమయంలో జాన్ డీర్ ట్రాక్టర్ (టీ06ఖజ9056) మరియు దాని ట్రాలీ (టీ06ఖజ9057) ను దొంగిలించారు. అనంతరం ఊర్కొండపేట గ్రామ సమీపంలోని సూర్యజ్యోతి కాటన్ మిల్ వద్ద పొదల్లో దాచిపెట్టారు.అలాగే మార్చి 9 రాత్రి సుమారు 11 గంటల సమయంలో మరోసారి కొత్తూరు గ్రామంలోని రైతు పొలంలో ఉన్న మహీంద్రా ట్రాక్టర్ (టీ06ఖజ9146) మరియు దాని ట్రాలీ (టీ06ఖజ9147) ను దొంగిలించి అదే ప్రాంతంలో దాచిపెట్టారు.మరొక దొంగతనం చేయాలనే ఉద్దేశంతో గురువారం మార్చి 12 రాత్రి బైక్ పై మిడ్జిల్ నుండి కల్వకుర్తి వైపు వెళ్తుండగా బోయిన్పల్లి ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న మిడ్జిల్ ఎస్.ఐ.శివ నాగేశ్వర్ కి అనుమానం వచ్చి ఆపి విచారించగా దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ప్లాటినా బైక్‌తో పాటు రెండు ట్రాక్టర్లు, రెండు ట్రాలీలను స్వాధీనం చేసుకున్నారు.

# మిలియన్ మార్చ్ ధర్నాకు వెళ్లనియకుండా ముందస్తుగా

నిరుద్యోగ జే.ఎ.సి. జిల్లా అధ్యక్షుని అరెస్ట్



నిర్మల్ : లోకల్ గైడ్ :నిరుద్యోగ జేఏసీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కొత్తూరు శంకర్ ను బెంసా పోలీసులు పైసా లోని తన నివాసంలో శుక్రవారం తెల్లవారుజామున 4.గం.లకు అరెస్టుచేసి స్టేషన్ కు తరలించారు. హైదరాబాద్ దిల్సుఖ్ నగర్ నిరుద్యోగ మిలియన్ మార్చ్ లో భాగంగా మిలియన్ మార్చ్ ధర్నాకు వెళ్లనియకుండా ముందస్తు అరెస్టు చేస్తున్నమని పోలీసులు తెలిపారు పోలీస్ ఈ సందర్భంగా కొత్తూరు శంకర్ మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం ఈ మిలియన్ మార్చ్ ను తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులు అందరూ కలిసి పోరాడుతున్నారని ఈ పోరాటాన్ని మీరు అంచివెయ్యాలని చూస్తే మరో తెలంగాణ మిలియన్ మార్చ్ ల మారి ప్రభుత్వం కూలిపోయే రోజు వస్తుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో రాక ముందు నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని దాని పక్కదారి మళ్లించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు యమపాశంల మారుతున్నాయని కొత్తూరు శంకర్ మాట్లాడుతూ మండిపడ్డారు. ఈ అసెంబ్లీ సమావేశంలో నిరుద్యోగుల గురించి మాట్లాడి వెంబడే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలని తెలపడం జరిగింది.లేనిపక్షంలో ధర్నాలు రాస్తారోకోలు చేసి మరో తెలంగాణ ఉద్యమంలా నియమకల కోసం పోరాడుతమని అన్నారు.

# యుద్ధ నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఖమ్మంలో పెన్షనర్ల ప్రదర్శన




ధర్నా. (ఖమ్మం: లోకల్ గైడ్)భారత ప్రభుత్వం యుద్ధ నివారణ చర్యలు చేపట్టి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని డిమాండ్ చేస్తూ వందలాది పెన్షనర్లు నగరంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి మానవహననాన్ని ఆపాలి పర్యావరణాన్ని కాపాడాలని పెన్షనర్లు ప్లకార్డులు చేతపట్టి వైరా రోడ్ లోని పెన్షనర్స్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సుబ్బయ్య టి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ఇవ్వకుండా గత రెండు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో యుద్ధాన్ని ఆసరాగా చూపి నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ నివారణ కు పూనుకోవాలని తద్వారా నిత్యవసర వస్తువుల ధరలను అదుపులో ఉంచాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఏకపక్షంగా ఇరాన్ పై దాడులు నిర్వహించడంతో దాని ప్రభావం భారతదేశంలో పడుతున్నదని బడి పిల్లలు అని చూడకుండా పాఠశాలల మీద బాంబులు వేయటం న్యాయం కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు విడుదల చేయాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ ఉపాధ్యక్షులు ఎస్ పూర్ణచంద్రావు కార్యదర్శి టి జనార్దన్ పి జానయ్య సీనియర్ నాయకులు సి బాబురావు తో పాటు ఖమ్మం నగర శాఖ నాయకులు పి బసవరావు ఆర్ రాధాకృష్ణ దొడ్డ రమేష్ జి ఆదినారాయణ నాగేశ్వరరావు సిహెచ్ బాబు సత్యనారాయణ వెంకటపతి రాజు ఆంజనేయులు పని రాజ్ కుమార్ గోవిందు మోహన్ దాస్ వెంకటేశ్వర్లు భాస్కర్ రెడ్డి గురవయ్య సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం




మిర్యాలగూడ మార్చి 13 ( లోకల్ గైడ్ తెలంగాణ )కే ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మిర్యాలగూడెం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం మిర్యాలగూడ మండలం గూడూరు కృష్ణాపురం గ్రామాలలో గత ఏడు రోజులుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి శుక్రవారం నాడు గూడూరు ప్రాథమిక పాఠశాలలో ముగింపు సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి గత ఏడు రోజులుగా ఎన్ఎస్ఎస్ వాలంటరీలు నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలను, వాలంటరీల అనుభూతులను అడిగి తెలుసుకున్నారు తదనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటరీలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం భీమార్జున్ రెడ్డి ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ నాగరాజు, డాక్టర్ రవీందర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, లింగరాజు, ఎల్లయ్య, వీరబాబు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీనివాసరావు, డాక్టర్ స్వప్న, మరియు ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలు అన్నదమ్ముల్లాగా విడిపోయామే తప్ప.

కళాకారులుగా విడిపోలేదు




మిర్యాలగూడ మార్చి 13 (లోకల్ గైడ్ తెలంగాణ )అన్నాదమ్ములుగా తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపోయాయి తప్ప నాటక రంగంలో మేము ఒకే కుటుంబ సభ్యులం...కళామతల్లి బిడ్డలమని అన్నారు తెలంగాణ రాష్ట్ర కళాకారుల రంగస్థల సమాఖ్య ఉపాధ్యక్షులు దరుమూరి వెంకటేశ్వర్లు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ మరియు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్.. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ 2026 జాతీయస్థాయి పద్య నాటక సాంఘిక నాటక పోటీలు ఐదవ రోజు ప్రముఖ పారిశ్రామికవేత్త పోలిశెట్టి ధనంజయతో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. ఆంధ్ర...తెలంగాణ అన్న తారతమ్యం లేకుండా ఈ నాటిక పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు కళాభివందనాలు. ప్రదర్శిస్తున్న నాటికలు యువతరానికి మేల్కొల్పే విధంగా ఉన్నాయని అలాగే నాయకులకు తగిన సూచనలు అందించే విధంగా ఉన్నట్లు తల్లిదండ్రుల పట్ల వారి పిల్లలు అనుసరించాల్సిన విధివిధానాలను తెలియపరిచే విధంగా ఈ నాటికలు ప్రదర్శిస్తున్నట్లు వారన్నారు. అనంతరం శివలీలలు నాటక ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది. నాటికల అనంతరం నటీనటులకు.. నిర్వాహకులకు పారితోషకంతో పాటు షీల్డు ప్రశంసా పత్రాలను అందజేశారు.మోహినీ భస్మాసుర" పద్య నాటకం అక్కినేని సాంస్కృతిక సమాజం, విజయనగరంగేమ్ సాంఘిక నాటిక సిరిమువ్వ కల్చరల్, హైద్రాబాద్ అమ్మ చెక్కిన బొమ్మ" సాంఘిక నాటిక గోవాడ క్రియేషన్స్, హైద్రాబాద్.నాటికలు ప్రదర్శించబడ్డాయి. ప్రేక్షకుల అర్షద్వానాలతో ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు,అధ్యక్షులు రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ, సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు, రాఘవయ్య, శ్రీమతి శైలజ, సరస్వతి, శ్రీమతి నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.



# చందానగర్‌లో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం

-ఫర్నిచర్ షోరూం దగ్ధం..భారీ ఆస్తి నష్టం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి పరిధిలోని చందానగర్ ప్రాంతంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న అను ఫర్నిచర్ అండ్ ఎలక్ట్రానిక్స్ షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి భారీగా వ్యాపించాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం సంభవించినట్లు షోరూం యజమాని రమణారెడ్డి తెలిపారు. సంఘటన సమయంలో సెక్యూరిటీ గార్డ్ భోజనానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి షోరూం లోపల నుంచి పొగలు వస్తుండటం గమనించాడు. షట్టర్ తెరవడానికి ప్రయత్నించేలోపు మంటలు వేగంగా వ్యాపించాయని తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మూడు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. కొంతసేపటి తర్వాత మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడం ఊరటనిచ్చినప్పటికీ, షోరూం లోని ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా దగ్ధమై భారీ ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.అగ్ని ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రజాఎజెండా అమలు పరచండి



(లోకల్ గైడ్) షాద్ నగర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి మున్సిపల్ చైర్మన్ కు సామాజిక వేత్త వంగూరి గంగిరెడ్డి విజ్ఞప్తి ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూరి బసవేశ్వర్ సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డిని వారి స్వగృహంలో కలిసి పట్టణంలోని సమస్యలను గురించి చర్చించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ కు మిఠాయిలు తినిపించి శాలువా కప్పి గంగిరెడ్డి సన్మానించారు. అనంతరం ఎన్నికల సమయంలో పట్టణంలోని ప్రజల ఆకాంక్షలుగా వెలుగులోకి వచ్చిన సమస్యలను క్రోడీకరించి" ప్రజా ఏజెండాగా " గంగిరెడ్డి రూపొందించిన వినతిపత్రాన్ని చైర్మన్ కు అందజేశారు. వాటిని పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో అమలు పరిస్తే షాద్ నగర్ పట్టణ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. ప్రజాఎజెండాలోని అంశాలపై వారిద్దరి మధ్య విస్తృత చర్చ జరిగింది. వినతి పత్రంలోని అంశాలపై చైర్మన్ బసవేశ్వర్ సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో వాటిని అమలుపరచి షాద్ నగర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

**ప్రజా ఎజెండా లోని అంశాలు:**

1.షాద్నగర్ పట్టణ హైవే చౌరస్తాను 100 ఫీట్ల డయాతో రౌండ్ అబౌట్ సర్కిల్ చేసి రోడ్డు విస్తరణ చేయడం 2.వివిధ కాలనీలలో మురుగు కాలువలు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం 3.రోడ్డుకు ఇరువైపులా ట్రీ గార్డుతో కూడిన మొక్కలు నాటించడమే కాకుండా నీటి సరఫరాతో వాటిని పెంచి పచ్చదనం పెంపొందించడం. 4.ప్రతి వార్డులో ఓపెన్ జిమ్ తో కూడిన పార్కును అభివృద్ధి పరచడం. 5.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడానికి పల్లపు ప్రాంతాలలో మున్సిపాలిటీ ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణం. 6.ప్రధాన రహదారులలో మూత్రశాలల నిర్మాణం. 7.పరిశుభ్రమైన వాతావరణంలో ప్రశాంతమైన ప్రజాజీవనం కొరకై కుక్కలు పందులు దోమల నివారణ చర్యలు చేపట్టడం. 8.డంప్ యార్డ్ ఆధునికీకరణ 9. సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఓపెన్ ఎయిర్ థియేటర్ (కళా భవన్) నిర్మాణానికి కృషి. 10.ఖాళీ స్థలాల్లో గల పిచ్చి మొక్కలు చెత్త చెదారం శుభ్రపరచడం. 11.చటాన్ పల్లి రోడ్డు కేశంపేట్ రోడ్లలో గల రైల్వే గేట్ ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేయడం. 12.అర్థాంతరంగా ఆగిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పూర్తి చేయడానికి కృషిచేయడం. 13.సామాన్య ప్రజలు చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకోవడానికి అనుకూలంగా కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం. 14.కమ్మదనం అటవీ ప్రాంతంలో ఎకో పార్క్ నిర్మాణం గావించడం. 15.ఇందిరానగర్ కాలనీ ,శ్రీనివాస కాలనీ ,విజయనగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ వద్ద గల గుంతల్లోని మురుగునీటికి పరిష్కారం. 16.ప్రస్తుతమున్న బస్ స్టాండ్ సరిపో నందున బస్ డిపోను వేరే ప్రాంతానికి తరలించి బస్టాండ్ విస్తరించేందుకు కృషి చేయడం. 17.కేశంపేట రోడ్ లోని యమ్మీ హోటల్ వద్ద "మినీ బస్టాండ్ " ఏర్పాటు చేయడం కోసం కృషి చేయడం. 18.హైదరాబాదు నుండి సబర్బన్ బస్సులు నడపడానికి కృషి చేయడం. 19.షాద్నగర్లో టౌన్ సర్వీసులు రాయికల్ టోల్గేట్ నుండి లింగారెడ్డిగూడెం వరకు, కమ్మదనం నుండి ఎలికట్ట చౌరస్తా వరకు నడపడానికి కృషి చేయడం. 20.ముంబాయి బైపాస్ రోడ్డు షాద్ నగర్ పట్టణంలో నుండి పోవడం వలన పెద్ద పెద్ద ట్రక్కులు రావడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి పట్టణం వెలుపల నుండి పోయే మార్గం కొరకు ప్రయత్నించడం. 21.స్థానిక పరిశ్రమలలో యువతకు ఉద్యోగాలకై ప్రయత్నించడం.

# ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు పోయినా మరిన్ని అవకాశాలు వస్తాయి

-గీతం ఇండస్ట్రీ కాంక్లేవ్‌లో పరిశ్రమ నిపుణుల అభిప్రాయం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాద్ కృత్రిమ మేధస్సు (ఏఐ) విస్తృత వినియోగంతో తొలి దశలో కొన్ని ఉద్యోగాలు తగ్గినా, భవిష్యత్తులో మరిన్ని కొత్త అవకాశాలు ఏర్పడతాయని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడ్డారు. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 8.5 కోట్ల ఉద్యోగాలు ఏఐ వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉన్నప్పటికీ, అదే సమయంలో 9.7 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని వారు తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ లోని కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) ఆధ్వర్యంలో 'భవిష్యత్తును ఇంజనీరింగ్ చేయడం, ప్రధాన రంగాలలో ఆవిష్కరణలు అంశంపై నిర్వహించిన మూడవ ఇండస్ట్రీ కాంక్లేవ్ విజయవంతంగా ముగిసింది. విద్యార్థులు ఏఐ యుగానికి తగిన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, ముఖ్యంగా ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల సందర్శనలు, ఆచరణాత్మక అభ్యాసం ద్వారా తమ జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని నిపుణులు సూచించారు. నియామకాలలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు అభ్యర్థుల ప్రవర్తన, వైఖరి కూడా కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎక్స్‌పీ సెమీకండక్టర్స్ ఇండియా ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ అధిపతి ప్రీత్ యాదవ్, స్టెల్లాంటిస్ డెలివరీ లీడ్ సుమన్ గోర్లా ముఖ్య అతిథులుగా పాల్గొని కీలకోపన్యాసాలు చేశారు. కోర్ ఇంజనీరింగ్ రంగాల భవిష్యత్తులో ఆవిష్కరణలు, పరిశ్రమవిద్యా సంస్థల సహకారం ప్రాముఖ్యతను వారు వివరించారు. ఇండస్ట్రీ కాంక్లేవ్‌లో భాగంగా మూడు ప్యానెల్ చర్చలు నిర్వహించారు. పారిశ్రామిక భవిష్యత్తును నడిపించడం శక్తి, చలనశీలత, తయారీ అంశంపై జరిగిన చర్చలో యాక్సిస్ ఎనర్జీ హెచ్ఆర్ హెడ్ వీణ పుత్రేవుల, ప్రజ్ ఇండస్ట్రీస్ డీజీఎం యోగేష్ ఖటాలే, ఓడీఎఫ్ డీజీఎం కె.సి. మోహన్, అల్ట్రాటెక్ (ఆపరేషన్స్-సేల్స్) అధిపతి ఎన్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.వ్యూహాత్మక మార్పు, హార్స్ పవర్ నుంచి కంప్యూట్ పవర్' చర్చలో డ్రోనవేషన్ ఇండస్ట్రియల్ ఏఐ డ్రోన్ సీఈవో డాక్టర్ సౌరభ్ శ్రీవాస్తవ, ఎంటసార్ట్స్ సీటీవో డాక్టర్ ఎ. కృష్ణకాంత్, అనలాగ్ పోర్ట్ డైరెక్టర్ వై.షమీర్, బాష్ ఫంక్షనల్ ఎక్సలెన్స్ లీడ్ వంశీ మగపు, గ్లోబల్ ఫౌండ్రీస్ డిజైన్ ఇంజనీర్ ప్రియాంకర్ మాథురియా పాల్గొన్నారు. సాంకేతిక నైపుణ్యాలకు మించి సామర్థ్యాలను పెంపొందించడం' అంశంపై జరిగిన మూడో చర్చలో బాష్ యూనివర్సిటీ రిలేషన్స్ ప్రణీత్ సరన్, స్టెల్లాంటిస్ టాలెంట్ అక్విజిషన్ లీడ్ నిషితా రాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్యానలిస్టులు గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్‌లోని ఆధునిక ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలను సందర్శించి అభినందించారు. కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె.మమతారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ కె. వాసుదేవ్, అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# చట్టసభల్లో రాజకీయ విలువలను పెంపొందించిన ఓంకార్

మార్చి 17 న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలి

ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్...వెల్లడి



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి13(లోకల్ గైడ్ న్యూస్):ప్రస్తుత యుద్ధోన్మాద మతోన్మాద అవినీతికర నేరమయ ప్రలోభాల రాజకీయాల్లో విలువలను పెంపొందించేందుకు చట్టసభల్లో ఓంకార్ పాత్ర ఎంతో ఆదర్శనీయమని, ఈ క్రమంలో చట్టసభల్లో ఓంకార్ పాత్ర అనే అంశంపై మార్చి 17న హైదరాబాదు రవీంద్ర భారతిలో సభ నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు.ఈ సభను జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.శుక్రవారం రోజున భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ కన్నం వెంకన్న అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఓట్లు సీట్లు అధికారం సంపాదననే ధ్యేయంగా రాజకీయ విలువలను భ్రష్టు పట్టించిన విధానాలను నిరసిస్తూ, నీతి నిజాయితీ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన మార్క్సిస్టు మహా నాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ జీవిత చరిత్రను ఆదర్శ రాజకీయాలను చట్టసభలలో ఆయన పాత్రను నెమరు వేసుకునేందుకు కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా మార్చి 17న హైదరాబాదులోని రవీంద్రభారతిలో సభ నిర్వహిస్తున్నట్లు దీనికి అధికార ప్రతిపక్ష వామపక్ష పార్టీలు సామాజిక సంఘాల ముఖ్య నాయకత్వాన్ని ఆహ్వానించినట్లు ఈ సభను జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని తగిన విధంగా సమీకరణ చేయాలని కోరారు. వర్గ సామాజిక ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి నీతి నిజాయితీ ప్రత్యామ్నాయ రాజకీయాలను పెంపొందించేందుకు కామ్రేడ్ ఓంకార్ అనుసరించిన పద్ధతులను విధానాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూముల్లో మౌళిక వసతుల పనులకు శ్రీకారం

భూదాన్ ప్లాట్లలో విద్యుత్, త్రాగునీటి సరఫరా ఏర్పాట్లు

లబ్ధిదారులకు సౌకర్యవంతమైన నివాస వాతావరణం లక్ష్యం

మోడల్ కాలనీగా తీర్చిదిద్దే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన పనులు



ఖమ్మం, మార్చి - 13:లోకల్ గైడ్ :ఖమ్మం నగరం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మౌళిక వసతుల అభివృద్ధి పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వం గృహ స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించే దిశగా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా ప్లాట్లలో విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు త్రాగునీటి సరఫరా కోసం పైపులైన్ పనులు ప్రారంభించారు. ఇంటింటికి నల్లా లు ఏర్పాటుచేసి, శుద్ధమైన త్రాగునీరు అందించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ పనులను కొనసాగిస్తున్నారు.ఈ ప్రాంతంలో నివసించబోయే లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌళిక వసతులను దశలవారీగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అర్హులైన 311 మంది నిరుపేదలకు ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు ఇళ్ళ స్థలాల పట్టాలతో పాటు, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు పత్రాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ నెల 12న 38 మంది లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసుకోగా, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, వెలుగుమట్ల ఒక అందమైన కాలనీగా, రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా అన్ని వసతులు ఏర్పాటు చేయనున్నట్లు, ఆ దిశగా పనులు వెంటనే ప్రారంభించనున్నట్లు హామీ ఇచ్చారు.మిగతా లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యుత్, త్రాగునీటి, పిల్లల చదువులకు తెలంగాణ పబ్లిక్ స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల వంటి మౌళిక సదుపాయాలను ప్రాధాన్యతగా కల్పించనున్నారు. పనులను పూర్తి నాణ్యతతో, త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు.



# పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి పేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్



నారాయణపేట మార్చి 13(లోకల్ గైడ్): పారిశుద్ధ్యం పట్ల అందరూ శ్రద్ధ తీసుకోవాలని ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలనీ నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రజలకు సూచించారు.శుక్రవారం 18వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా పారిశు ధ్యంపై వార్డు ప్రజలతో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రజా ఆరోగ్యం కోసం సిబ్బం ది,ప్రజలు పారిశుధ్యనికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నా రు. ఎవరి ఇంటి పరిసరాలు వారు శుభ్రంగా ఉంచు కోవా లని చెత్తను రోడ్డుపై వేయ కుండా చెత్త ట్రాక్టర్లలో వేసి శుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు.మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రవితేజ యాదవ్ మాట్లాడుతూ వార్డులో ప్రధానంగా డ్రైనేజీ సమస్య, తాగునీటి సమస్య ఉందని వాటిని పరిష్కరిం చాలని చైర్ పర్సన్ కొండా శ్వేతను కోరారు.సమస్యల పరిష్కా రానికి కృషి చేద్దామ ని ఆమె తెలిపారు. ఈకార్య క్రమంలో మున్సిపల్ సిబ్బం ది ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించి పేరు ప్రతిష్టలుతీసుకురావాలి



బిజెపి ఎస్సీ మోర్చారాష్ట్ర నాయకులు విజయ్

నారాయణపేట మార్చి 13:(లోకల్ గైడ్)పదో తరగతి విద్యార్థులు విద్యార్థులు ఎలాంటి వత్తిడి లేకుండా పరీక్షలను ప్రశాంతంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎస్.విజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఉట్కూర్ మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలకు అవస రమైన పరీక్ష సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా ఆనందంగా ప్రశాం తంగా పరీక్షలను రాయాలని అన్నారు సంవత్సర కాలం పాటు చదివిన అంశాలను ఎన్నో పరీక్షలు రాసి ఇప్పటికే మీరు సంసిద్ధంగా ఉన్నారని వారు అన్నారు పరీక్షలకు కనీసం అరగంట ముందుగా చేరుకొని ఒత్తిడికి లోను కాకుండా ఉండాలని అన్నా రు అదేవిధంగా వేసవికాలం ప్రారంభమైనందున సాత్విక హారం తీసుకొని ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్త కుండా జాగ్రత్తలు తీసుకోవా లి అన్నారు ఈ విద్యా సంవ త్సరం పరీక్షకు పరీక్షకు మధ్య కొంత విరామం ఇవ్వడం వల్ల ఆ సమయంలో పాఠశాలకు విచ్చేసి ఉపాధ్యాయుల సహకారంత సహకారం తీసుకోవాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్,మాజీ ఉప సర్పంచ్ కే.గోపాల్,బిజెపి నాయకులు రఘువీర్ ,బాలాంజనేయులు,రమేష్ ,హాస్టల్ వార్డెన్ వెంక టేష్ తదితరులు పాల్గొ న్నారు.

# అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ చేసిన కౌన్సిలర్



నారాయణపేట మార్చి 13(లోకల్ గైడ్)నారాయణపేట పట్టణంలోని 7వ వార్డు అంగన్వాడీ కేంద్రానికి వేసవిని దృష్టిలో ఉంచుకుని చిన్నారుల కోసం వార్డు కౌన్సిలర్ నాదేపల్లి భరత్ ఫ్యాన్ ను వితరణ చేశారు.ఆఫ్యాన్ ను బి ఆర్ ఎస్ మహిళా నాయకురాలు పళ్ళ వాసంతిక శుక్రవారం అంగన్వాడీ టీచర్ కు అందజేశారు.తన సూచన మేరకు ఫ్యాన్ వితరణ చేసిన కౌన్సిలర్ భరత్ కు వాసంతిక కృతజ్ఞతలు తెలిపారు

# పేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం....

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, లోకల్ గైడ్:2 సంవత్సరాలలో బీరోలు గ్రామ అభివృద్ధికి 29 కోట్ల 92 లక్షలు మంజూరుతిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటితిరుమలాయపాలెంపేదల సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.బీరోలులో 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారిగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు,



64 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయిగూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా బీరోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆత్మ గౌరవంగా జీవించేలా చర్యలు చేపట్టిందని, ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసిందని అన్నారు. 2 కోట్ల 59 లక్షలతో బీరోలు నుండి ఏలువారి గూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు, 64 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రోడ్లు, బంధంపల్లిలో 5 కోట్ల 50 లక్షలతో దమ్మాయి గూడెం నుండి సోలిపురం రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. బంధం పల్లి నుండి అస్నాబాద్ వరకు 4 కోట్ల 5 లక్షల రూపాయలతో చేపట్టిన తారు రోడ్డు, కట్టెల పాడు నుంచి బీరోలు వరకు 6 కోట్ల 50 లక్షలతో తారు రోడ్డు, చౌటుపల్లి బీరోలు రోడ్డుకు 3 కోట్ల 20 లక్షల కల్వర్టు నిర్మాణం, కూసుమంచి బీరోలు రోడ్డుకు 2 కోట్లతో కల్వర్టు నిర్మాణం, బీరోలు నుంచి మేడేపల్లికి కోటి 87 లక్షలతో తారు రోడ్డు, బీరోలు నుంచి మేడేపల్లి రోడ్డు సిడీ పనులకు 30 లక్షల రూపాయలు, బీరోలు పెద్ద చెరువు మరమ్మత్తుకు 2 కోట్ల 25 లక్షలు, 80 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, 15 లక్షలతో అంగన్వాడి భవనం, 6 లక్షల రూపాయలతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేశామని, బీరోలు గ్రామానికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల మూడు నెలల్లో 29 కోట్ల 92 లక్షలు ఖర్చు చేసిందని అన్నార రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని, పేదలకు అందించే సంక్షేమ కార్యక్రమాలు, రైతును రాజును చేసేందుకు తీసుకుంటున్న చర్యలు, మహిళలు ఆత్మ గౌరవంతో జీవించేలా పలు కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. నిరుద్యోగ యువత కు గతంలో ఎన్నడూ లేని విధంగా 72 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. సాగునీరు, త్రాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వం భవిష్యత్తులో పేదలకు మరింత అండగా ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి బీరోలు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నూతనంగా ఎన్నిక కాబడిన పాలక వర్గానికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరిట ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు అవసరమైన శిక్షణ అందించామని, ప్రభుత్వ ఆశయాల మేరకు 99 రోజుల వ్యవధిలో పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ గ్రామాలలో పారిశుద్ధ్యం, పచ్చదనం, చిన్న చిన్న మరమ్మత్తు పనులు చేయాలని అన్నారు. అనంతరం సమావేశంలో రాకాసితండా గ్రామంలోని ఆకేరు ముంపు బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను, తిరుమలాయపాలెం మండలానికి చెందిన మస్జిద్ కమిటీలకు, ముస్లిం లకు రంజాన్ గిఫ్ట్ ప్యాకెట్లను మంత్రి అందజేశారు.అనంతరం బీరోలు గ్రామంలోనీ శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టం పై విద్యార్థులకు అవగాహన



నారాయణపేట మార్చి 13:(లోకల్ గైడ్) నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు.పిల్లలు,మహిళలపై లైంగిక వేధింపులు నేరం అనే అంశంపై 8, 9వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ సపోర్ట్ పర్సన్ నాగలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ లైంగిక వేధిం పుల గురించి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తూ ధ్యానము మెడికల్ చట్టాల గురించి వివరించారు. ఎవరైనా లైంగి కలకు వేధింపు చేస్తే 100 1098 101 నెంబర్లకు ఫోన్ చేసినచో వారి ఫోన్ నెంబర్లు గోప్యంగా ఉంచుతారని తెలియజేశారు.18 ఏళ్లలోపు పిల్లలను లైంగిక వేధింపులు, దోపిడీ నుండి రక్షించడానికి రూపొందించబడిన కఠిన మైన చట్టం. 2019 సవర ణలతో, ఇది అత్యాచారానికి మరణశిక్ష లేదా జీవిత ఖైదును విధిస్తుందనీ తెలి పారు. ఇది బాధితుల వివ రాలను గోప్యంగా ఉంచు తూ, వేగవంతమైన విచార ణకు ప్రత్యేక కోర్టులను ఏర్పా టు చేస్తుందన్నారు. పోక్సో చట్టం 2012 ముఖ్య వివరాలుపిల్లలపై జరిగే శారీరక, మానసిక, లైంగిక వేధింపులను అరికట్టడం. 18 సంవత్సరాల లోపు బాలురు, బాలికలు ఇద్దరికీ ఈ చట్టం సమానంగా వర్తి స్తుందన్నారు.ఒకసారి చట్టం కఠిన కారాగార శిక్ష కనీసం 7-10 ఏళ్లనుండి మరణశిక్ష లేదా జీవిత ఖైదు వరకు విధించవచ్చునని తెలిపారు.కేసు నమోదైన ఏడాదిలోపు విచారణ పూర్తి చేయాలనీ. తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో భరోసా సెంటర్ నుండి రాధిక అశ్విని,ఉపాధ్యాయ బృందం భాను ప్రకాష్ శిరీష శ్రీదేవి లక్ష్మణ్ మధుసూదన్ పాల్గొన్నారు.

# శత శాతం ఫలితాలు సాధించాలి

ఎచ్ ఎం భారతి



నారాయణపేట మార్చి 13:(లోకల్ గైడ్)పదోతరగతి పరీక్షలలో శత శాతం ఫలితాలు సాధించా లని నారాయణపేట మండ లం జాజాపూర్ పాఠశాల ఎచ్ ఎం భారతీ అన్నా రు.శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతి మాట్లాడుతూ విద్యా ర్థులు ప్రశాంత వాతావర ణంలో పరీక్ష రాయవలెనని సూచించారు. పాఠశాలలో అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులు అయి పాఠశాల కు గ్రామానికి మంచి పేరు తేవా లనికోరారు.జిల్లాస్థాయిలో మొదటి రెండు స్థానాల్లో ర్యాంకులు సాధించాలని పరీక్ష కేంద్రాలకు ఒక గంట ముందు వెళ్లాలని తెలియ జేశారు నిద్ర సమయానికి పోవాలని సెల్ఫోన్ కు దూరం గా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ భాను ప్రకాష్ మధుసూదన్ రావు లక్ష్మణ్ శ్రీదేవి ప్రతాప్ నరసిం హ నర్సింలు రఘురాం రెడ్డి శిరీష వెంకటేష్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# మోదీ పాలనలో తెలంగాణ రహదారులకు మహర్దశ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ



నారాయణపేట మార్చి 13(లోకల్ గైడ్):ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో తెలంగాణ వ్యాప్తంగా రహదారులకు మహర్దశ వచ్చిందని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.2014 నుంచి ఇప్పటివరకు తెలంగాణలో 5,000కి.మీ. జాతీయ రహదారులు నిర్మాణం జరిగిందన్నారు.భారత్ మాల ప్రాజెక్టు కింద 38,297 కోట్ల వ్యయంతో 1,719 కి.మీ. జాతీయ రహదారుల అభివృద్ధి జరిగిందన్నారు. తాజాగా 3,175.08 కోట్లతో జాతీయ హైవే167 గుడెబల్లూర్ మహబూబ్‌నగర్ మార్గం4 లేన్లకు విస్తరణకు ఆమోదం తెలిపిందన్నారు.ప్రధాన మంత్రి సడక్ యోజన ద్వారా12,000 కి.మీ. పైగా గ్రామీణ రహదారుల నిర్మాణం.మోదీ పాలనలో తెలంగాణ రహదారుల ప్రగతి జరగడం ప్రతిష్టాత్మకమని అన్నారు.

# పరిశుభ్రతే ప్రధానం..

మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించండి..

ఇల్లందలపాడులో పారిశుద్ధ కార్యక్రమం..

పరవేక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత..



మధిర,మార్చి 13 (లోకల్ గైడ్):మధిర మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీటి సమస్య,పారిశుద్ధ్యంపై అధికారులు ప్రేత్యేక ద్రుష్టి సారించి శాశ్వత పరిస్కారం చూపాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతికి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధిర మున్సిపాలిటీ ఇల్లందులపాడులో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో కలిసి చైర్మన్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైన్ వ్యవస్థను పరిశీలించారు.మున్సిపాలిటీ నాలుగో వార్డు ఇల్లందులపాడు వ్యాప్తంగా ఉన్న కాల్వలను శానిటేషన్ సిబ్బంది శుభ్రపరిచారు. అదే విధంగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,పరిశుభ్రతే ప్రధానంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా కాల్వలను శుభ్రం చేయించడం ద్వారా దోమల బెడద తప్పుతుందని చెప్పారు.మున్సిపాలిటీ వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు అనునిత్యం నిర్వహిస్తూ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,ఇందుకు అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు.మధిర మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా ప్రజలు తనను నేరుగా సంప్రదించాలని,ఆ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు, సామినేని రామనాథం,వాసిరెడ్డి నాగేశ్వరావు, కోట దేవిడ్,తాళ్లూరి రాధా కుమార్,బోడెపుడి గోపి,నంద్రు శ్రీనివాసరావు,మున్సిపల్ సిబ్బంది తదితరులు,పాల్గొన్నారు...

# మైనార్టీ గురుకులం జూనియర్ కళాశాల, సుశీల జూనియర్ కళాశాల పరీక్ష సెంటర్ల నందు కరపత్రాల పంపిణీ కార్యక్రమము.



మధిర,మార్చి 13 (లోకల్ గైడ్):2026 -27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర అధ్యాపక బృందము కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ప్రిన్సిపాల్ ఎం. రవీంద్రారెడ్డి సూచనలను అనుసరించి కళాశాల అధ్యాపక బృందం వైస్ ప్రిన్సిపాల్ జి.అరుణ నేతృత్వంలో బృందాలుగా వివిధ ఇంటర్మీడియట్ పరీక్ష సెంటర్లను సందర్శించారు.. మైనారిటీ జూనియర్ కళాశాల,మధిర మరియు సుశీల జూనియర్ కళాశాల,మధిర పరీక్ష సెంటర్ల నందు విద్యార్థులను కలిశారు.ఈరోజు ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు చివరి పరీక్ష రోజు కావడంతో విద్యార్థులకు కరపత్రాలను మరొకమారు ఇచ్చి ఉజ్వలమైన భవిష్యత్తుకు ఆనందకరమైన,ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించాలంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మధిర నందే చేరాలని విజ్ఞప్తి చేశారు.కళాశాల పూర్వ విద్యార్థులు సాధించిన ప్రగతిని, కళాశాలలో జరుగుతున్న అభివృద్ధిని విద్యార్థులకు తెలియజేశారు.అంతేకాకుండా కొంతమంది ఇంటర్ సెకండియర్ విద్యార్థులను కళాశాలకు ఆహ్వానించి ఇక్కడ ఉన్న సౌకర్యాలను తరగతి గదులను ప్రత్యక్షంగా పరిశీలింప చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.అరుణ,దోస్త్ కోఆర్డినేటర్ ఎస్.ఇందిర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సుజాత, పి.లక్ష్మీనారాయణ,షేక్ ఇమ్రాన్,పి శ్రీనివాస్, కే.రామకృష్ణ వి.నాగరాజు,కే.వెంకటేష్, ఎస్.జ్యోతి,పి.మాధురి,ఎం.హారిక పాల్గొన్నారు...

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విద్యా హై స్కూల్ లో అగ్నిమాపక పోలీసులు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఎలా తప్పించుకోవాలి అనే విషయాన్ని మాదాపూర్ ఫైర్ సేఫ్టీ అధికారులు అంజయ్య నగర్ లోని విద్యా హై స్కూల్ లో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు, స్కూల్ సిబ్బంది కి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుండి ఎలా తప్పించుకోవాలి, లిఫ్ట్ వాడకుండా మెట్ల మార్గం, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఎలా బయట పడాలో అధికారులు మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు. అధైర్య పడకుండా తాము తప్పించుకోవడమే కాకుండా ఇతరులను కూడా ఎలా రక్షించాలో, ఎలాంటి నియమ నిబంధనలు పాటించాలనే విషయాన్ని చక్కగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ త్రిమూర్తులు పొన్నాడ, మాదాపూర్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్: డి.ఆంజనేయులు,, స్టేషన్ ఆఫీసర్ పి.అమరేందర్, కిషోర్ కుమార్, దేవేందర్, సూర్యప్రకాష్, టీమ్, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ను త్వరిత గతిన పూర్తి చేయాలి:పిడి



నారాయణపేట మార్చి 13(లోకల్ గైడ్ న్యూస్):ఇందిరమ్మ మొదటి విడత ఇళ్లను త్వరిత గతిన పూర్తి చేయాలని హౌసింగ్ పిడి శంకర్ నాయక్ ఆదేశించారు.శుక్రవారం నారాయణపేట మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామంలో హౌసింగ్ పిడి ఇందిరమ్మ 3నిర్మాణాలను పరిశీలిం చారుపురోగతి లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా మొండి గజాలమ్మ, బేగం ఇంటిని పరిశీలించి స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇండ్ల ను పూర్తి చేయాలనీ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో గ్రామం సర్పంచ్ పోలీస్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ అంజనమ్మ హన్మత కోహిలి, వార్డ్ సభ్యులు పోలీస్ రవి, బొక్క లక్ష్మి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాండ్ల దేవేంద్రప్ప, అవుసలి హన్మంతు పాల్గొన్నారు.

## విద్యార్థులు 10 పరీక్షల్లో 10 జీపీఏ సాధించాలి.

**నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి.**

**కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బొట్టుగూడ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 13.(లోకల్ గైడ్).పదవ తరగతి పరీక్షల్లో ప్రతీక్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల బోట్టుగూడు హైస్కూల్ విద్యార్థులు 10 జిపిఏ సాధించి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు .జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బొట్టుగూడ 10వ తరగతి విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో ఫ్యాడ్, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద విద్యార్థులకు కార్పొరేటర్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో తన సొంత నిధులు రూ.8.50 కోట్లతో ఎక్కడలేని విధంగా ఈ పాఠశాలను నిర్మించి అదే స్థాయిలో సౌకర్యాలు కల్పించాడని అన్నారు .పాఠశాలలో చదువుతున్న 10 తరగతి విద్యార్థులు 10 జిపిఎస్ సాధించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి గిఫ్ట్ ఇవ్వాలని కోరారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విద్యార్థుల నుంచి ఆశించేది అదేనని అన్నారు . ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రతిక్ ఫౌండేషన్ సీఈవో ఎం.గోనా రెడ్డి , పాఠశాల హెచ్ఎం రామకృష్ణ, రిటైర్డ్ ప్రిన్సిపల్ సుధారాణి, సలీం, గిరిబాబు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయుష్ మందుల నాణ్యత, సరఫరాపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



న్యూఢిల్లీ/హనుమకొండ ప్రతినిధి మార్చి13(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ఆయుష్ వైద్య సంస్థల్లో మందుల నాణ్యత, నిరంతర సరఫరాపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల్లో వరంగల్‌లోని ప్రభుత్వ ఆయుష్ కేంద్రాల్లో మందుల నాణ్యతపై ఎలాంటి తనిఖీలు నిర్వహించారో వివరాలు ఇవ్వాలని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖను ఎంపీ కోరారు.అలాగే ఆయుష్ వైద్య కేంద్రాల్లో సరఫరా అయ్యే మందులపై సంవత్సరం వారీగా చేసిన తనిఖీలు, సేకరించిన నమూనాలు, పరీక్షల ఫలితాలు, నాసిరకం లేదా నకిలీగా తేలిన మందుల వివరాలు తెలియజేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని తయారీదారులు లేదా సరఫరాదారులపై తీసుకున్న చర్యలు లైసెన్స్ సస్పెన్షన్, రద్దు, బ్లాక్‌లిస్టింగ్, బకాయిల వసూళ్లు, కేసులు నమోదు వంటి చర్యలపై వివరాలు కోరారు.అదేవిధంగా, ఆయుష్ మందుల కొరత లేకుండా ఉండేందుకు నేషనల్ ఆయుష్ మిషన్ (చీూవీ) లేదా ఇతర కేంద్ర పథకాల కింద డిజిటల్ స్టాక్ మానిటరింగ్ వ్యవస్థ అమలు చేస్తున్నారా అనే అంశంపై కూడా ఎంపీ ప్రశ్నించారు.దీనికి సమాధానంగా కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ మాట్లాడుతూ ప్రజారోగ్యం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండే అంశమని తెలిపారు. తెలంగాణలోని వరంగల్ సహా అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రులకు నాణ్యమైన మందుల సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన వివరాల ప్రకారం ఆయుష్ విభాగం ద్వారా మందుల నమూనాలను యాదృచ్ఛికంగా,బ్యాచ్ వారీగా సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నాణ్యత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన మందులనే ఆసుపత్రులకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యతలో లోపాలు తేలితే సరఫరాదారులు తమ ఖర్చుతోనే మందులను వెనక్కి తీసుకుని కొత్తవి అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే తెలంగాణలో ఈ-ఔషధి (వ-ూబంష్త్ఘుస్త్రఱ) డిజిటల్ వ్యవస్థను అమలు చేసి ఆయుష్ మందుల నిల్వలు, సరఫరాను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు లేదా వైద్యాధికారులు ఈ వ్యవస్థ ద్వారా మందుల కోసం ఇండెంట్ పెట్టే అవకాశం ఉందని, స్టాక్ వివరాలు ఆన్లైన్లో అందుబాటులో ఉండటంతో అక్రమాలు, కొరతలను నివారించవచ్చని పేర్కొన్నారు.వరంగల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయుష్ వైద్య వ్యవస్థ బలోపేతంపై ఎంపీ డా. కడియం కావ్య నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## పదో తరగతి పరీక్షలకు చర్ల మండలంలో సర్వం సిద్ధం

**పరీక్షల సమయంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలి ఎంఈవో రమణ**



చర్ల, భద్రాద్రి జిల్లా (లోకల్ గైడ్ న్యూస్) : మండల పరిధిలో నిర్వహించనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖాధికారి పీ వీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 311 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 228 మంది, సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణ కోసం ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ముగ్గురు కస్టోడియన్లు, 19 మంది ఇన్విజిలేటర్లను జిల్లా విద్యాశాఖ నియమించినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు సహా అవసరమైన అన్ని వసతులు కల్పించామని, ఆరోగ్య కార్యకర్తలను కూడా నియమించినట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పోలీసుల సహకారం తీసుకుంటున్నామని, పరీక్ష కేంద్రాల వద్ద అనవసరంగా ఇతర వ్యక్తులు సంచరించరాదని సూచించారు. పరీక్షల సమయంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని అధికారులు తెలిపారు.

## ఆచార్య ఐ. ఐ. టి. అకాడమీ తోనే ఎంసెట్ సాధ్యం.



మిర్యాలగూడ మార్చి 13 (లోకల్ గైడ్ తెలంగాణ) ఎంతో కష్టపడి చదివి ఇంటర్మీడియట్ పరీక్షలను పూర్తిచేసుకొన్న విద్యార్థిని విద్యార్థులు ఎంసెట్,నీట్ పరీక్షలకు సిద్ధం కావాలని ఆచార్య ఐ.ఐ.టి అకాడమీ ని నిర్వహిస్తున్న మాథ్స్ వినోబారెడ్డి అన్నారు. మేనేజ్మెంట్ సీట్ల కోసం లక్షల రూపాయలు చెల్లించి తల్లిదండ్రులు ఇబ్బంది పడవద్దని ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థులను జీరో టు హీరోలను చేసిన నెంబర్ వన్ ఆచార్య ఐఐటి అకాడమీలో ఈ మార్చి 16 నుండి క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ఇంటర్మీడియట్ అయిపోయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని కోరారు.9848 41 8201 కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# మార్చి నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

**- కామేపల్లి మండలంలో రూ. 12.48 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన**



కామేపల్లి:, లోకల్ గైడ్ :కామేపల్లి : రాష్ట్రంలోని నిరుపేదలందరికీ సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం



కామేపల్లి మండలంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి పర్యటించిన ఆయన సుమారు 12.48 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.

### అభివృద్ధి పనుల హోరు

మండల వ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మంత్రి పలు బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. జాస్తిపల్లి నుంచి కెప్టెన్ బంజర వరకు రూ. 3.15 కోట్లతో చేపట్టే పనులతో పాటు, లాల్యతండ నుంచి జగన్నాథ తండ వరకు రూ. 3.33 కోట్లు, ఊటుకూరులో ముత్యాలంపాడు గుడి నుంచి శ్మశాన వాటిక వరకు రూ. 1.80 కోట్లు, తాళ్ళగూడెం పరిధిలో టేకులతండ, పింజరిమడుగు మీదుగా డోర్నకల్ రోడ్డు వరకు రూ. 4.20 కోట్లతో నిర్మించనున్న రహదారులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు మంత్రికి ఘనస్వాగతం పలికారు.

### గత ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజం

ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించిన అనంతరం మంత్రి సభలో మాట్లాడారు. గత పాలకుల పదేళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని ఆయన విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఊరించి మోసం చేశారని మండిపడ్డారు. వైఎస్సార్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను అవహేళన చేసిన వారు, తాము అధికారంలో ఉండి కనీసం ఇళ్లు పూర్తి చేయలేకపోయారని ధ్వజమెత్తారు.

### ఏప్రిల్‌లో రెండో విడత

ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని మంత్రి పొంగులేటి తెలిపారు. యుద్ధప్రాతిపదికన పనులు సాగుతున్నాయని, మార్చి చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లను పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేస్తామని ప్రకటించారు. వచ్చే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చి తీరుతామని భరోసా ఇచ్చారు.

### సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ముఖ్యంగా పేదింటి మహిళల కష్టాలను గుర్తించి సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఊటుకూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలం లోపే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పాటు, స్థానిక ఎమ్మెల్యే కోరిన మరిన్ని రహదారి పనులను ఏప్రిల్‌లో మంజూరు చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు.

# ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న మామిళ్లగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



( ఖమ్మం: లోకల్ గైడ్)సమర్థమైన వైద్య సేవలు అంకితభావంతో పనిచేస్తున్న వైద్య బృందం చిన్న సమస్య పరిష్కారమైతే మరింత సౌకర్యంవి ఆర్ కే వెంకట్రాజు కేశిరాజు ప్రత్యేక కథనం ఖమ్మం, ఖమ్మం నగరం, మామిళ్లగూడెం ప్రాంతంపట్టణ ప్రాంతాల్లో సాధారణ ప్రజలకు సులభంగా అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆరోగ్య వ్యవస్థలో కీలక భాగంగా నిలుస్తున్నాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రాథమిక వైద్య సేవలు చేరువ చేయడం ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యం.ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతంలో పనిచేస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అదే లక్ష్యంతో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్య పాత్ర పోషిస్తోంది. ప్రతిరోజూ నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు ఈ కేంద్రం విశ్వసనీయ వైద్య సేవల కేంద్రంగా మారింది.వైద్యులు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు, పరిపాలనా సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రోగులకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారు. రోగులను ఆత్మీయంగా స్వీకరించడం, వారి సమస్యలను శ్రద్ధగా వినడం, సరైన చికిత్స అందించడం వంటి అంశాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.అయితే ఈ ప్రాంతంలో ప్రజలు ప్రస్తావిస్తున్న ఒక చిన్న సమస్య కూడా ఉంది. ఆరోగ్య కేంద్రానికి సమీపంలోనే పశు వుల వైద్యశాల ఉండటంతో రెండు వైద్య కేంద్రాలకు వచ్చే ప్రజలు రహదారి దాటాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటం వల్ల కొన్నిసార్లు రహదారి దాటడంలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సరైన రహదారి భద్రత చర్యలు తీసుకుంటే ఈ సమస్య సులభంగా పరిష్కారం కావచ్చని భావిస్తున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రాధాన్యంప్రాథమిక వైద్య సేవలు ప్రతి సమాజానికి అత్యంత అవసరం. పెద్ద ఆసుపత్రులు అందరికీ సులభంగా అందుబాటులో ఉండకపోవచ్చు. అందుకే ప్రజలకు దగ్గరగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆరోగ్య సేవలను అందించేందుకు ముఖ్య వేదికలుగా మారాయి.ఈ కేంద్రాలలో సాధారణ వ్యాధులకు చికిత్స, టీకాలు, తల్లిశిశు ఆరోగ్య సేవలు, పోషకాహార సూచనలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు వంటి అనేక సేవలు అందిస్తారు. నగరాల్లో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవసరం మరింత పెరుగుతోంది.మామిళ్లగూడెం ప్రాంతంలోని ఈ కేంద్రం కూడా అదే లక్ష్యంతో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ సమాజ ఆరోగ్య పరిరక్షణలో భాగస్వామిగా నిలుస్తోంది.వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసంఈ కేంద్రంలో సేవలు అందిస్తున్న డాక్టర్ ఎన్. కృష్ణ చైతన్య రోగులకు సమర్థవంతమైన వైద్య సేవలు అందిస్తున్నారు. రోగుల సమస్యలను శ్రద్ధగా వినడం, అవసరమైన పరీక్షలు సూచించడం, సరైన చికిత్స అందించడం వంటి అంశాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.అలాగే డాక్టర్ శ్రావ్య శ్రీ మహిళలు, పిల్లలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తూ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, అవసరమైన వైద్య సలహాలు ఇవ్వడం వంటి సేవలు అందిస్తున్నారు.నర్సింగ్ సేవలుఆసుపత్రి వ్యవస్థలో నర్సింగ్ సిబ్బంది కీలక భాగం. ఈ కేంద్రంలో పనిచేస్తున్న బి. నాగ్మా నర్సింగ్ సిబ్బంది రోగులకు అవసరమైన ప్రాథమిక సేవలు అందిస్తున్నారు. టీకాలు ఇవ్వడం, వైద్యులకు సహకరించడం, రోగులకు అవసరమైన సూచనలు ఇవ్వడం వంటి పనులను సమర్థంగా నిర్వహిస్తున్నారు. రోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం వల్ల ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సానుకూల అనుభవం కలుగుతోంది.మందుల పంపిణీప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మందుల అందుబాటు ప్రజలకు ముఖ్యమైన అంశం. ఈ కేంద్రంలో పీ. లక్ష్మి ఔషధ నిర్వాహకురాలు రోగులకు అవసరమైన మందులు అందిస్తున్నారు.జ్వరం, దగ్గు, వైరల్ వ్యాధులు వంటి సాధారణ సమస్యలకు అవసరమైన మందులు ఇక్కడ అందుబాటులో ఉండటం వల్ల ప్రజలు బయట మెడికల్ దుకాణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతోంది. ఇది ఆర్థికంగా బలహీన వర్గాలకు ఉపశమనం కలిగిస్తోంది.ప్రయోగశాల సేవలుఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించేందుకు ప్రయోగశాల సేవలు అందుబాటులో ఉన్నాయి.విజయకుమార్ ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు రక్తపరీక్షలు, ఇతర ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తూ వైద్యులకు అవసరమైన నివేదికలు అందిస్తున్నారు.ఈ సేవల వల్ల రోగులు బయట ప్రయోగశాలలకు వెళ్లాల్సిన అవసరం చాలా వరకు తగ్గుతోంది.ఆరోగ్య కార్యకర్తల సేవలుఈ కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.



**వీరిలో:**

పి. రాజేశ్వరికే. హేమలతచి. చంద్రామణివై. నాగరాణిఏ. భవానిఎస్. మేరీ ధయామణిప్రాంతంలో టీకా కార్యక్రమాలు నిర్వహించడం, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టడం వంటి పనులు చేస్తున్నారు.పరిపాలనా విభాగంఆసుపత్రి నిర్వహణలో పరిపాలనా విభాగం కూడా కీలక పాత్ర పోషిస్తోంది.చి. సంధ్యారాణి కార్యనిర్వాహణ సహాయకురాలుఎం. నాగలక్ష్మి ఖాతాల, గణాంకాల నిర్వాహకురాలుకార్యాలయ పనులను నిర్వహిస్తూ ఆరోగ్య కేంద్ర సేవలు సజావుగా కొనసాగేందుకు సహకరిస్తున్నారు.సహాయక సిబ్బంది సేవలుఆసుపత్రి నిర్వహణలో సహాయక సిబ్బంది కూడా ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. పరిశుభ్రత, నిర్వహణ పనుల్లో సహకరిస్తూ ఆసుపత్రి వాతావరణాన్ని శుభ్రంగా ఉంచుతున్నారు.వెంకన్న సహాయక సిబ్బంది ఆసుపత్రి నిర్వహణ పనుల్లో సహకరిస్తున్నారు.తల్లి శిశు ఆరోగ్య సేవలుఈ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు, పిల్లలకు టీకాలు, పోషకాహార సూచనలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య అవగాహన పెంపుకు దోహదపడుతున్నాయి.సమీపంలో పశువుల వైద్య కేంద్రంమామిళ్లగూడెం ప్రాంతంలో ఈ ఆరోగ్య కేంద్రానికి సమీపంలో పశువుల వైద్య కేంద్రం కూడా ఉంది. రైతులు, పశు పోషకులు తమ పశువులకు చికిత్స కోసం అక్కడికి వస్తుంటారు.ఒకే ప్రాంతంలో రెండు ముఖ్య సేవా కేంద్రాలు ఉండటం స్థానికులకు సౌకర్యంగా మారింది.రహదారి భద్రతపై సూచనలురెండు వైద్య కేంద్రాలకు వచ్చే ప్రజలు రహదారి దాటాల్సి రావడం వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు, పశువులతో వచ్చే రైతులు రహదారి దాటడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తోంది.ఈ ప్రాంతంలోజీబ్రా క్రాసింగ్ ఏర్పాటువేగ నిరోధక గుట్టలు ఏర్పాటుహెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తే ప్రజలకు మరింత భద్రత కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.వైద్య అధికారి స్పందనడాక్టర్ ఎన్. కృష్ణ చైతన్య మాట్లాడుతూ మామిళ్లగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలతో పాటు ఉచిత మందులు అందించడం, అవసరమైన రక్తపరీక్షలు, ఇతర సాధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని వివరించారు.ఈ ఆరోగ్య కేంద్ర సేవలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు పర్యవేక్షణలో కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రాంత ప్రజల సహకారం, సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకుంటూ సిబ్బంది ద్వారా డివిజన్ ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు.ప్రత్యేక వైద్య చికిత్స అవసరమైన కేసులు గుర్తించినప్పుడు వాటిని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి పంపించి అవసరమైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ముగింపుమామిళ్లగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖమ్మం నగర ప్రజలకు విశ్వసనీయ వైద్య కేంద్రంగా నిలుస్తోంది. వైద్య బృందం అంకితభావంతో పనిచేయడం, మందుల అందుబాటు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.రహదారి భద్రతకు సంబంధించిన చిన్న సమస్యకు తగిన చర్యలు తీసుకుంటే ఈ ఆరోగ్య కేంద్ర సేవలు మరింత సౌకర్యవంతంగా మారే అవకాశం ఉంది.ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో ఇలాంటి కేంద్రాలు మరింత బలపడితే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ కావడం ఖాయం.

## ప్రజల దాహార్తిని తీరుస్తున్న దనికొండ చిన్నారి సేవలు అభినందనీయం

**చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ రాజువర్మ**



చర్ల, భద్రాద్రి జిల్లా (లోకల్ గైడ్ న్యూస్) : వేసవిలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న దనికొండ చిన్నారి సేవలు అభినందనీయమని తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ రాజువర్మ అన్నారు. చర్లలోని రఘు థియేటర్ రోడ్డులో చిన్నారి తన తల్లిదండ్రులు దనికొండ నర్సింహారావు అనసూయ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా రహదారి వెంట వెళ్లే పాదాచారుల దాహార్తిని తీర్చడం సంతోషకరమని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత మంది నిర్వహించాలని కోరారు. చిన్నారిని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని ప్రాంతాల్లో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కేశవ్, ఆర్ఐ నరసింహారావు, “మీకోసం మేమున్నాము” సంస్థ చైర్మన్ నీలి ప్రకాశ్, వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి, దనికొండ చిన్నారి, దొడ్డి సూరిబాబు, సయ్యద్ అజీజ్, రౌతు నరసింహారావు, కాకి అనిల్, కొమరవరపు రవి, ఆకుల సర్వేశ్వరావు, రంగు లక్ష్మీనారాయణ, తన్నీరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో ఘనంగా తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల మాంబ 586వ జయంతి-



లోకల్ గైడ్ కామారెడ్డి ప్రతినిధి మార్చ్ మొల్ల మాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి- టీఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు - కామారెడ్డి తెలుగు సాహిత్యంలో అపూర్వమైన స్థానం సంపాదించిన మహా తొలి తెలుగు కవయిత్రి ఆత్మకూరి కుమ్మర మొల్ల మాంబ 586 వ జయంతిని కామారెడ్డి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం (టీఆర్‌కేఎస్) కామారెడ్డి జిల్లా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌కేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమార్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాకూరి మోహన్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో సాధారణ కుమ్మరి కుటుంబంలో జన్మించిన మొల్ల తన ప్రతిభతో తెలుగు సాహిత్యానికి విశిష్టమైన సేవలందించారని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు భాషకు గొప్ప గౌరవాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన మహాకవయిత్రి మొల్ల జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. మొల్ల జయంతి సందర్భంగా శుక్రవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె సేవలను స్మరించుకుంటూ కుమ్మరి సంఘం నాయకులు మొల్ల జీవితం, సాహిత్య సేవలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సత్తయ్య, సంతోష్ కుమార్,, భూమయ్య, విట్టల్, సత్యనారాయణ, బిక్షపతి, రమేష్, సత్యం, అంజయ్య, కిషన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు ఘాట్లు, సౌకర్యాల ఏర్పాట్లు నాణ్యతతో చేపట్టాలి - జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాచలం, లోకల్ గైడ్ న్యూస్ :వచ్చే సంవత్సరం జరగబోయే గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రస్తుతం ఉన్న గోదావరి ఘాట్లు, కొత్తగా నిర్మించబోయే ఘాట్లు నాణ్యతతో, పదికాలాలపాటు నిలకడగా ఉండేలా నిర్మాణం చేపట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గోదావరి వరదలకు కొట్టుకుపోకుండా బలమైన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సబ్ కలెక్టర్ చాంబర్‌లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పీవో బీ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టలతో కలిసి గోదావరి పుష్కరాలకు చేపట్టవలసిన కార్యాచరణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వాజేడు, వెంకటాపురం మధ్యలో ఉన్న సుబ్బంపేట వద్ద ప్రత్యేక గోదావరి ఘాట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. అలాగే మల్లేపల్లి గ్రామంలో గోదావరి ఘాట్లతో పాటు పురాతన దేవాలయాలను పూర్వ వైభవంతో అభివృద్ధి చేయాలని కోరారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులు తప్పనిసరిగా ఆ దేవాలయాలను సందర్శిస్తారని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఘాట్లను అవసరమైన మేరకు మరమ్మతులు చేయించాలని, అవసరమైన చోట కొత్తగా ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ఘాట్ల నిర్మాణంతో పాటు రోడ్లను కూడా మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైతే కొత్త రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. సారపాక బ్రిడ్జి సమీపంలో గోదావరి ఘాట్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు చెప్పారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటామని, ముఖ్యంగా భద్రాచలం పట్టణానికి వచ్చే అన్ని మార్గాల్లో విద్యుత్ దీపాల అలంకరణ చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కరకట్ట ఎత్తును పెంచే పనులు కూడా చేపడుతున్నామని చెప్పారు.అనంతరం గోదావరి కరకట్ట పక్కన ఉన్న డంపింగ్ యార్డ్‌ను కలెక్టర్ పరిశీలించారు. సుందరయ్య నగర్, ముదిరాజ్ బజార్ ప్రాంతాల ప్రజల కోరిక మేరకు అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డంపింగ్ యార్డ్‌లో ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధించేలా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తరువాత శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం జరిగే మిథిలా స్టేడియంను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వీఐపీలు మరియు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, సీపీఓ సంజీవరావు, ఏఈ వెంకటేశ్వర్లు, డీఈ రవీందర్, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు గ్యాస్ కొరత లేదు ఆందోళన చెందవద్దు

– తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదు

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ




లోకల్ గైడ్,తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :జిల్లా ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వందతులను కూడా నమ్మవద్దని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గ్యాస్ నిలువలు, సరఫరాపై ఎల్పీజీ డీలర్లు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...యుద్ధం ప్రభావం వలన జిల్లాలో ఎలాంటి ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని, ఇంతకు ముందు గ్యాస్ బుక్ చేసుకున్నా తరువాత సరఫరా ఉన్నట్లే ప్రస్తుతం కూడా అదే విధంగా గ్యాస్ సరఫరా ఉంటుందన్నారు. జిల్లాలో సరిపడా గ్యాస్ నిల్వలు ఉన్నాయని, గృహ అవసరాలకు వినియోగించే ఎల్.పి.జి గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అనాధ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు వంటి సంస్థలకు ఎలాంటి కొరత లేదని ఆయన తెలిపారు . జిల్లా ప్రజలు గ్యాస్ పై వస్తున్న అవాస్తవాలను, వదంతులను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్బన్ ప్రాంతాలకు చెందిన వారు 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒక సారి చొప్పున గ్యాస్ బుక్ చేసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్యాస్ బ్లాక్ మార్కెట్ చేసినట్లు తమ దృష్టికి వస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఏదేని సమస్యలు అధికారుల దృష్టికి వచ్చినట్లయితే తనకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ... గ్యాస్ సరఫరా సందర్భాల్లో శాంతి భద్రతను కాపాడిన బాధ్యత పోలీసు అధికారుల దన్నారు. గ్యాస్ బ్లాక్ మార్కెట్ కాకుండా నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్డీవో వాసుచంద్ర, డిసిఎస్ఓ సుదర్శన్, డీఎంసిఎస్ మురళి కృష్ణ, డీఎంహెచ్ఓ స్వర్ణ కుమారి,డిఇఓ రేణుకాదేవి, డిబిసిడిఓ మాధవ రెడ్డి, డీఏఓ రాజారత్నం, డిడబ్ల్యుఓ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకారానికి హాజరైన అశ్వారావుపేట నాయకులు



అశ్వారావుపేట లోకల్ గైడ్ :టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన మానకొండూరు శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ పరమాణ స్వీకారానికి అశ్వారావుపేట కాంగ్రెస్ నాయకులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పలువురు ఎస్సీ సెల్ నాయకులు ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, అశ్వారావుపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తగరం రాజేష్, ములకలపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, చంద్రుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపలమడుగు రాములు, దమ్మపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపతి రావు, అన్నపురెడ్డిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదల వెంకన్న తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా కవ్వంపల్లి సత్యనారాయణ నియామకంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మరింత బలోపేతం అవుతుందని, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీ బలోపేతానికి ఆయన పూర్తి సహకారం అందిస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిద్ధిపేటలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

### 26 మంది కి జరిమాణ, ముగ్గురికి ఐదు రోజుల జైలు శిక్ష




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి13:(లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మందిపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా మొత్తం రూ.2,54,000 జరిమానా విధించబడింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ కె. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిని స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరుపరచగా ముగ్గురు వ్యక్తులకు ఐదు రోజుల జైలు శిక్ష కూడా విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇద్దరికీ కలిపి రూ.10,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మరియు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు.

# వేసవిలో తాగు, సాగునీటి కొరత లేకుండా చూడాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 13. (లోకల్ గైడ్).: వేసవిలో తాగు, సాగునీటి కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులతో సాగు, తాగునీరు, ఎల్పిజి గ్యాస్ సరఫరా తదితర విషయాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మిర్యాలగూడలో నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే




విషయమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నల్గొండ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి రిజర్వాయర్లు, తదితర వివరాలన్నింటిని ఇంజనీరింగ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటికీ అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ముఖ్యంగా గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జూన్ చివరి వరకు ప్రజలకు ఆయా రిజర్వాయర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమైనంత నీటిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉదయ సముద్రం ద్వారా నల్గొండ పట్టణానికి, చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమయ్యే నీటిని నిలువ ఉంచాలని చెప్పారు. ఇదే సమయంలో ఉదయ సముద్రం కింద సాగవుతున్న పంటల పరిస్థితిలను ఎప్పటి వరకు సాగునీరు అవసరం ఉందో క్షేత్రస్థాయిలో ఇరిగేషన్, రెవెన్యూ ,వ్యవసాయ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలన్నారు. సాధ్యమైనంత త్వరగా రైతులు ప్రస్తుత పంటలను కోసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఎట్టి పరిస్థితులలో తాగునీటికి సమస్య ఏర్పడకుండా చూడాలని, ఆ విధంగా ప్రణాళిక రూపొందించాలని, సాగర్, ఇతర ప్రాజెక్టుల ద్వారా వచ్చే సాగునీరు, తాగునీటి రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు సమీక్షించి తనకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అలాగే మిర్యాలగూడ పట్టణానికి తాగునీరిచ్చే నాగార్జునసాగర్ ప్రాజెక్టు టేలండ్ ను సందర్శించి ఇరిగేషన్ ,తాగునీటి అధికారులతో సందర్శించి నివేదిక ఇవ్వాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కోరారు. ఆయా ప్రాజెక్టుల కింద ఎక్కడైనా భూ సేకరణకు సంబంధించి సమస్య ఉంటే పరిష్కరించాలని ,అలాగే పేమెంట్ లకు సంబంధించిన వివరాలను సైతం సమర్పించాలని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణకు గుర్తించిన భూములకు సంబంధించి వెంటనే సరిహద్దులను ఏర్పాటు చేయాలని, పెగ్ మార్కింగ్ లేదా కందకాలు తవ్వడం వంటివి చేపట్టాలని కలెక్టర్ సూచించారు.అంతకుముందు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సరఫరా ప్రస్తుత పంటపొలాలకు సాగు నీరు, రబీ సీజన్లో చేపట్టే ధాన్యం సేకరణ పై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్లు అధికారులు ఎక్కడ సాగునీరు, విద్యుత్ కొరత కారణంగా పంటలు ఎండిపోకుండా చూడాలని, ఈనెలాఖరు వరకు అత్యంతప్రమత్తంగా ఉండి పంటలను కాపాడాలని, ప్రతి రెండు ,మూడు రోజులకు ఒకసారి ఆయా ప్రాజెక్టుల కింద ఇంజనీర్లు, వ్యవసాయ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని పరిస్థితులను సమీక్షించాలని చెప్పారు. ఇరిగేషన్ అధికారులు లస్కర్ల తో మొదలుకొని అందరు అందుబాటులో ఉండాలని, విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలని, వ్యవసాయం, నీటిపారుదల ,విద్యుత్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సాగునీరు లేని కారణంగా ఎక్కడ పంటలు ఎండిపోయాయన్న అపవాదు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన తేల్చి చెప్పారు.ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు.సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతో కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు.ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని, అయితే గృహ వినియోగదారులతో పాటు, ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు.అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు .ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు.పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని,ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ తోటల సాగు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆయా జిల్లాలకు ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఈఅంశంపై సమీక్షించి నిర్దేశించిన లక్ష్యాలు సాధించేలా చూడాలని కోరారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇరిగేషన్, వ్యవసాయ, రెవెన్యూ, పౌరసరఫరాలు తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## గుట్టకింద గుంపు గంగాదేవి తవ్వకాలను వెంటనే ఆపాలి

-ఉమ్మడి జిల్లాల ఏ ఈ అజయ్ కు విన్నతిపత్రం

-సీ పీ ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, మార్చి 13 : కాలుష్య నియంత్రణ మండలి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏ ఈ అజయ్ పరిరక్షణ నిర్వహణలో తనిఖీ కీ వచ్చినా.... గుట్ట కింద గుంపు గంగాదేవి కొండల తవ్వకాలను అడ్డుకుంటాం అనీ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ , సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ వైరా ఇన్చార్జి భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ కారేపల్లి మండలం గుట్ట కింద గుంపు పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రకృతిని నాశనం చేస్తూ అక్రమంగా కొండల తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ అక్రమ తవ్వకాలపై గత మూడు రోజుల క్రితం కారేపల్లి తాసిల్దార్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు అందజేశాము కానీ ఇప్పటి వరకు క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్య తీసుకోలేదు, నిన్న కొత్తగూడెంలోనే కాలుష్య నియంత్రణ మండలి (పీ సీ బీ ) ప్రాంతీయ కార్యాలయంలో అధికారి రవీందర్ ను కలిసి వినతి పత్రం అందజేయగా ఆయన తగు చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రకృతిని కాపాడాల వలసిన బాధ్యత కలిగిన అధికారులే ఈ విధంగా అక్రమాలకు సహకరిస్తూ ఫిర్యాదు చేసిన వారిని అవమానించడం అత్యంత విచారకరం అధికారుల నిర్లక్ష్యం వల్ల పర్యావరణ తీవ్రంగా దెబ్బ తింటుంది పాము తక్షణమే స్పందించి అక్రమ కొండల తవ్వకాలను నిలిపివేయాలని వీధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టక తప్పదని అధికారికి తెలియజేసినారు.

## ముస్లిం నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా

–కారేపల్లి బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ జిల్లా నాయకుడు గౌసుద్దిన్



కారేపల్లి, మార్చి 13 : ముస్లింల పవిత్ర పండగ రంజాన్ ను పురస్కరించుకుని కారేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ పేద ముస్లిం కుటుంబాలకు శుక్రవారం రంజాన్ " తోఫా " ను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధల తో పాటిస్తారని , అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు . ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్న పిల్లల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసంలో మత సామరస్యానికి ప్రతీక , మత సామరస్య భావం పెంపొంది ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ఆరాధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా మంది నిత్యావసర సరుకుల సేకరణకే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు . అటువంటి వారికి కొంత ఉపశమనం కలిగించేలా తాను వివిధ రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్టును అందజేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. ఖలీల్ ఉల్లా ఖాన్, మోషిన్ , షేక్ సద్దాం , షేక్ అజార్ , షేక్ పేరోజ్ , షేక్ ముస్తాన్, ఎండి రియాజ్ , షేక్ ఫకీరమ్మ , షేక్ అబ్దుల్ వాహబ్ , షేక్ తోహిన్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ పట్టణంలోని శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం/ఎస్ గుల్షన్ బ్రదర్స్ మరియు ఎం/ఎస్ శ్రీ లక్ష్మీ నారాయణ ఏజెన్సీస్ ఎరువుల దుకాణాలను సందర్శించి అక్కడ ఎరువుల విక్రయ విధానం, నిల్వలు మరియు రికార్డులను పరిశీలించారు. దుకాణాల్లో ఉన్న యూరియా, డి.ఏ.పీ, పొటాష్ తదితర ఎరువుల నిల్వలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయిస్తున్నారా, సరైన బిల్లులు ఇస్తున్నారా అనే విషయాలను తనిఖీ చేశారు.దుకాణదారులు స్టాక్ రిజిస్టర్, విక్రయాల రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సరఫరా చేయాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులకు అవసరమైన ఎరువులు సరిపడా నిల్వ ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు..ఈ తనిఖీలో భాగంగా ఎరువుల విక్రయం ఈ-పాస్ (వ-ూూా) యంత్రం ద్వారా జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్, ఎరువుల బుకింగ్ యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించి సంబంధిత రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.దుకాణాల్లో ఉన్న ఎరువుల వాస్తవ నిల్వలను (గ్రౌండ్ బ్యాలెన్స్) కూడా పరిశీలించి రికార్డులతో సరిపోల్చి తనిఖీ చేశారు. అదేవిధంగా పురుగుమందుల విక్రయానికి సంబంధించిన లైసెన్సులు మరియు ప్రిన్సిపల్ సర్టిఫికేట్లను కూడా పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే ఎరువులు మరియు పురుగుమందులు విక్రయించాలని, ప్రతి విక్రయాన్ని తప్పనిసరిగా ఈ-పాస్ యంత్రంలో నమోదు చేయాలని దుకాణదారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్ల వ్యవసాయ అధికారి రాజా రత్నం, రెగ్యులర్ ఎ డి ఎ సందీప్ కుమార్ , ఎం ఎ ఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఏకాగ్రతతో పరీక్ష రాయండి. పది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్.

టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.మార్చి 13. (లోకల్ గైడ్)పదవ తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య పలు సూచనలు చేశారు. విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు ఇది మొదటి అడుగని, పరీక్ష రాయబోయే ప్రతీ ఒక్కరూ కూడా ఆందోళన చెందకుండా లక్ష్యాన్ని నిర్దేశించికుని మరింత దృష్టిపెట్టి రాయాలని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఏకాగ్రతతో ఇష్టపడి ఆత్మవిశ్వాసం తో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి మీ అమ్మ నాన్నల ఆశయాలను మీ ఉపాధ్యాయుల సంకల్పాన్ని నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలుపుతూ నేటి నుంచి పరీక్ష రాయబోయే పది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# భయపడకుండా ధైర్యంగా పదో తరగతి పరీక్షలు రాయాలి

**నూరు శాతం ఫలితాలతో భద్రాచలం ఐటీడీఏ అగ్రస్థానంలో నిలవాలి ఐటీడీఏ పీవో బీ రాహుల్**



భద్రాచలం, భద్రాద్రి జిల్లా (లోకల్ గైడ్ న్యూస్) :గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి గిరిజన విద్యార్థులు ఎటువంటి భయాందోళనలు లేకుండా ధైర్యంగా, ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ సూచించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా రాయేందుకు సంబంధిత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయిగా నిలుస్తాయని, ప్రణాళికాబద్ధంగా చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు 56, వసతి గృహాలు 21, గురుకులాలు 12, బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు 3 కలిపి మొత్తం 92 విద్యాసంస్థలలో 3,628 మంది గిరిజన విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఇందులో 1,689 మంది బాలురు, 1,939 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరవేయడానికి ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. పరీక్షలు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని, ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి నూరు శాతం ఫలితాలు సాధించి భద్రాచలం ఐటీడీఏను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆయన మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు.

# నారాయణపేట ఆర్డీవో గా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్



నారాయణపేట మార్చి 13( లోకల్ గైడ్). నారాయణపేట ఆర్డీవో గా ట్రైనీ కలెక్టర్ కే.ప్రణయ్ కుమార్ నియమితుల య్యారు. ఈ నెల 12నుండి ఏప్రిల్ 15 వరకు 5 వారాల కాలపరిమితికి గాను శుక్రవారం అధికారికంగా విధులు,బాధ్యతలు స్వీకరించారు. నారాయణ పేట రెవెన్యూ డివిజన్ అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన ట్రైనీ కలెక్టర్ ను ఆర్డీవో గా 5 వారాల కాలపరిమితికి గాను నియమించడం జరిగింది. అందుకు గాను ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట రెవెన్యూ డివిజన్ లో మౌలిక వసతుల పర్యవేక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని,అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొని 5 వారాల వ్యవధిలో పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ప్రణయ్ కుమార్ పేర్కొన్నారు. కాగా రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, మండల అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ రెవెన్యూ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలలో పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# విద్యా సంవత్సరం ముగియక ముందే వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభించిన ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు.

**రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్గూరి కిరణ్ కుమార్**

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మార్చి 13.( లోకల్ గైడ్). ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక పి డి ఎస్ యి జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పి డి ఎస్ యి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ బొల్గూరి కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ 2025-2026 విద్యా సంవత్సరం ఇంకా ముగించక ముందే కనీసం విద్యార్థుల పరీక్షలు ఇంకా జరగకముందే అప్పుడే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల, కళాశాలల యజమాన్యాలు ఇంటి ఇంటింటికి తిరుగుతూ, ప్రతి స్కూల్ వద్దకు తిరుగుతూ మా స్కూల్ మంచిదంటే మా స్కూల్ మంచిదని, మా కాలేజ్ మంచిది అంటే మా కాలేజ్ మంచిది అని కరపత్రాలతో పిఆర్ఓ లను పెట్టి మరియు తమ స్కూలు, కళాశాల సిబ్బందిని గ్రూపులు గ్రూపులుగా చేసి ప్రచార ఆర్భాటాలతో అడ్మిషన్స్ చేస్తున్నారు. వేల రూపాయల, లక్షల రూపాయల ఫీజులు చెప్పుతూ విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయంలోకి నెట్టి తమ పని కానిచ్చేస్తున్నారు. ఒక్కొక్క కళాశాల, పాఠశాల స్టాఫ్ కు కనీసం 10 అడ్మిషన్ల టార్గెట్ ఇస్తున్నారు. అలా చేస్తేనే మీ పోస్ట్ ఉంటుందని లేకపోతే ఇంకొకరు వస్తారని బెదిరింపులకు గురి చేస్తూ మరి అడ్మిషన్స్ కానిస్తున్నారు. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా, ఇష్టారాజ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలకు, కళాశాలకు పర్మిషన్లు ఇచ్చినటువంటి విద్యాధికారులు వాటిని కట్టడి చేయడంలో, వాటిని నిలువరించడంలో పూర్తిగా విఫలమైనారు. ఒకపక్క ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నటువంటి అధిక ఫీజులను నియంత్రించలేని విద్యాధికారులు, మరోపక్క అక్రమ అడ్మిషన్లు కొనసాగిస్తున్నటువంటి పాఠశాల, కళాశాల యజమాన్యాలను కూడా నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే విద్యాధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతూ అడ్మిషన్లు కొనసాగిస్తున్నటువంటి పాఠశాలల, కళాశాలల యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అట్టి కళాశాలల, పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని చట్టపరంగా శిక్షించాలని విద్యాధికారులను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ప్రచార ఆర్భాటాలు చేస్తూ అడ్మిషన్లు చేస్తున్నటువంటి పాఠశాల, కళాశాల క్యాంపెనింగ్ గ్రూపులను పట్టుకొని వారి కరపత్రాలను, ప్రచార సామాగ్రినీ ఎక్కడికక్కడ దగ్ధం చేస్తామని, వారిని నియంత్రిస్తామని అవసరమైతే ఎలాంటి దాడులకైనా సిద్ధమవుతామని, విద్యార్థుల హక్కులను కాపాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పి డి ఎస్ యి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బొల్గూరి అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి వర్కటపు సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బి. వినీత్, జిల్లా సహాయ కార్యదర్శి కన్నెబోయిన అంజిబాబు, జిల్లా కోశాధికారి సాయి, జిల్లా నాయకులు రవీందర్, విజయ్, గోపి, అజయ్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డే సందర్భంగా లీగల్ అవేర్‌నెస్





సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 13:(లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట ప్రతిభ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, హైదరాబాద్ మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి కే. సాయి రమాదేవి ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిద్దిపేట ఆధ్వర్యంలో వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డే సందర్భంగా లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్. వెంకటేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, సిద్దిపేట మరియు సయ్యద్ రియాజుద్దిన్, అడ్వకేట్, సిద్దిపేట పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఉన్న హక్కుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.



ఏదైనా వస్తువు కొనుగోలు చేసే సమయంలో దానిపై ఉన్న ఎక్స్‌పైరీ డేట్, తయారీ వివరాలు వంటి అంశాలను తప్పనిసరిగా చూడాలని తెలిపారు. ఎటువంటి వివరాలు లేని వస్తువులను కొనుగోలు చేయకూడదని పేర్కొన్నారు. అలాగే ఏ వస్తువు కొనుగోలు చేసినా, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మితే ఆ దుకాణ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు. వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని సూచించారు. వినియోగదారులకు ఏవైనా సమస్యలు ఎదురైతే కన్స్యూమర్ కోర్టులో ఉచితంగా కేసు వేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ.వి. రావు, ప్రిన్సిపాల్, ప్రతిభ డిగ్రీ కాలేజీ, విద్యార్థులు మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు... రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్

ఖమ్మం, లోకల్ గైడ్:అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి. గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ సచివాలయంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లు,పోలీస్ కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్






నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.పి.జి. గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు,విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్లు ఇదే విధంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్.పి. లు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పంటలు ఎండి పోకుండా సాగునీరు సరఫరా పై ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, యాసంగి ధాన్యం సేకరణకు గన్నీ లు, ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాల్లో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్రంలో పామాయిల్ సాగుకు జిల్లాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 4.96 లక్షల ఎల్. పి.జి. కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉందని, సాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని అన్నారు. ధాన్య సేకరణ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, వాసంతి, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, ఇరిగేషన్ ఇ ఇ అనసీయ, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి నాటికి 'భద్రగిరి మార్ట్' ప్రారంభానికి సన్నాహాలు

**అప్పగించిన పనులు సోమవారం నాటికి పూర్తి చేయాలి ఐటీడీఏ పీవో బీ రాహుల్**



భద్రాచలం, భద్రాద్రి జిల్లా (లోకల్ గైడ్ న్యూస్):సహజ సిద్ధమైన గిరిజన ఉత్పత్తులు, వాటి పోషక విలువలు మరియు ఆరోగ్య ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న గిరి బజార్‌ను "భద్రగిరి మార్ట్"గా రూపకల్పన చేసి ఈ నెల శ్రీరామనవమి పండుగ రోజున ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన పనులను సోమవారం నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో త్వరలో ప్రారంభించబోయే భద్రగిరి మార్ట్‌కు నిత్యవసర వస్తువుల సేకరణ కోసం నియమితులైన అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాలు తయారు చేస్తున్న వివిధ రకాల సహజ ఉత్పత్తులు, అలాగే గిరిజన రైతుల నుంచి సేకరించాల్సిన బియ్యం, పప్పు ధాన్యాలు తదితర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సేకరించే ప్రతి వస్తువు నాణ్యమైనదిగా, మన్నికైనదిగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా తేనె, మిల్లెట్ బిస్కెట్లు, పప్పు ధాన్యాలు, వివిధ రకాల బియ్యం, గృహ అవసరాలకు ఉపయోగపడే వస్తువులు అన్నీ సేంద్రియ పద్ధతిలో తయారైనవే ఉండాలని తెలిపారు. 88 ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాలు తయారు చేస్తున్న గిరి ఉత్పత్తులు, అడవి ఫలాలను ప్రాచుర్యంలోకి తీసుకురావడంతో పాటు భద్రగిరి మార్ట్‌కు వచ్చే వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందేలా చూడాలని అన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ ఏడి, డీఈవో, ఏవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. భద్రాచలంలో ప్రారంభించబోయే



భద్రగిరి మార్ట్‌కు వ్యవసాయ శాఖ సహకారం అవసరమని, గిరిజన రైతులు సేంద్రియ ఎరువులతో పండించే పంటలను మధ్య దళారుల పాలు కాకుండా నేరుగా భద్రగిరి మార్ట్‌కు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే డైరీ ఫారమ్‌ల నుంచి ఆవు నెయ్యి, గేదె నెయ్యి, నాటు కోడిగుడ్లు వంటి నాణ్యమైన ఉత్పత్తులను కూడా సేకరించనున్నట్లు తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలను సోమవారం నాటికి ఐటీడీఏ ఉద్యానవన అధికారికి అందించాలని ఆదేశించారు. గిరిజన మహిళా సంఘాలు, రైతులకు ఆర్థికంగా చేయూత అందించేందుకు ఏర్పాటు చేస్తున్న భద్రగిరి మార్ట్ విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని పీవో కోరారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏఓ సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏసీఎంవో రమేష్, పీవీటీజీ అధికారి గనియా, డీఎంజీసీ సమ్మయ్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా



ఖమ్మం :లోకల్ గైడ్ :మాంగళ్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు కలసి నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ



పాల్గొని ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేశారు. ప్రముఖ సినీ నటి శ్రీలీల గారితో ముచ్చటించారు. కార్యక్రమంలో వారితోపాటు స్థానిక కార్పొరేటర్ సరిపుడి రమాదేవి సతీష్ ఉన్నారు.

# కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం, భద్రాద్రి జిల్లా (లోకల్ గైడ్ న్యూస్) :కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా



పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అవుట్ పేషెంట్ (ఓపి) విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఆర్‌సీవో డాక్టర్ చైతన్య, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచినరే షన్ బియ్యం పట్టివేత



నారాయణపేట మార్చి 13:(లోకల్ గైడ్).: మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపల్లి మండ లం బునేడ్ గ్రామంలో అక్ర మంగా పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు మద్దూరు పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 19 బస్తాలు 7 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన వ్యక్తిగా బునేడ్ గ్రామానికి చెందిన మహ్మద్ ఆదిల్ ను గుర్తించారు. ఈ ఘటనపై డి టి పంచనా మ అనంతరం సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడం, తరలించడం లేదా విక్రయించడం చట్ట విరుద్ధ మని, అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా రక్తదాన శిబిరం

రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్న షాద్ నగర్ ఏ సి పి లక్ష్మీనారాయణ,తదితరులు



( లోకల్ గైడ్ షాద్ నగర్) రక్తదానము ప్రాణదానంతో సమానమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.తెలంగాణ డైగ్నోస్టిక్ వరల్డ్ ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాని సందర్శించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ... ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయాలని మనమందించే రక్తంతో ఎంతోమంది ప్రాణప్రయస్థితిలో ఉన్న వారిని కాపాడిన వాళ్లమవుతామని,ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్ ల్యాబ్ టెక్నీషియన్స్ ని అభినందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అందె బాబయ్య, ఏసిపి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ నందరం అశోక్, మాజీ కౌన్సిలర్ నందకిషోర్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నక్కల వెంకటేష్,శివ చారి,దినేశ్ సాగర్,యువసత్తా లక్షణ్ , టి డి ఎ జిల్లా ప్రెసిడెంట్ అరవింద్ చారీ ,షాద్నగర్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డి రాజేష్,సెక్రటరీ ఏ.యాదయ్య, శివకుమార్, ఏ.అమర్,టి డి ఎ సభ్యులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి విద్య మందిర్ లో కౌన్సిల్ ఎన్నికల సందడి.

- ఉస్తాహంగా పాల్గొన్న విద్యార్థులు.

- ఈ ఎన్నికల్లో శృతిజా 53 ఓట్లతో గెలుపు.





లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల కేంద్రంలోని శ్రీవాణి విద్యా మందిర్ లో విద్యార్థి కౌన్సిల్ ఎన్నికలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ప్రజాస్వామ్య విలువలను అవగాహన చేయడం లక్ష్యంగా ఈ ఎన్నికలను నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.ఈ ఎన్నికల ప్రక్రియలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి వంటి పలు పదవుల కోసం విద్యార్థులు పోటీ పడ్డారు.ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొని సందడి చేశారు. ఎన్నికల కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఓటింగ్ నిర్వహించారు.ఓటింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు జరిపి విజేతలను ప్రకటించారు. విజేతలుగా పి .శృతిజ53 ఓట్లు, భాగ్యశ్రీ27 ఓట్లతో గెలుపొందారు. గెలిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ... విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలేంటో తెలియజేయడమే ఎన్నికల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఫలితంగా ఓటు విలువ గురించి అవగాహన కల్పించడంలో భాగంగా ఎన్నికలు ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.ఎన్నికైన ప్రతినిధులు పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కడియాల కుంట తండాలో డ్రై డే ఫ్రైడే సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం

పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులు




( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికాలు భాగంగా 99 రోజుల ప్రణాళికలో భాగంగా కడియాలకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామపంచాయతీ పరిధిలోని ఇంటింటికి తిరుగుతూ డ్రైవింగ్ గురించి తండ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి జంగయ్య మరియు సర్పంచ్ రాజు నాయక్ చౌహాన్ మరియు ఉప సర్పంచ్ తావు సింగ్ నాయక్ అంగన్వాడి టీచర్ సుజాత మరియు ఆశ వర్కర్, సరిత వార్డు సభ్యులు తావు సింగ్ , చాట్ పట రవీందర్ నాయక్ ప్రియాంక దేవేందర్ నాయక్ దేవి రవి నాయక్, నీలా భాస్కర్ నాయక్ , గోపి నాయక్, జ్యోతి రాజు నాయక్ వివో రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఏనుగుల మడుగు తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

సర్పంచ్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం

పాల్గొన్న సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) ప్రతి పేదవాడికి సొంతింటి కల నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వై.యం సర్పంచ్ గోవింద్ నాయక్ అన్నారు.కొత్తూరు మండలంలోని ఏనుగు మడుగు తాండ గ్రామపంచాయతీలో సర్పంచ్ సర్పంచ్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఎల్లారం శేఖర్ రెడ్డి,సర్పంచ్ గోవింద్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్,వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన సామాజిక వేత్త వంగూరి గంగిరెడ్డి

ప్రజా ఏజండగా రూపొందించిన వినతి పత్రాన్ని చైర్మన్ కు అందజేసిన వంగూరి గంగిరెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ గా ఎన్నికైన అగ్గనూరి బసవేశ్వర్ సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డిని వారి స్వగృహంలో కలిసి పట్టణంలోని సమస్యలను గురించి చర్చించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ కు మిఠాయిలు తినిపించి శాలువా కప్పి గంగిరెడ్డి సన్మానించారు. అనంతరం ఎన్నికల సమయంలో పట్టణంలోని ప్రజల ఆకాంక్షలుగా వెలుగులోకి వచ్చిన సమస్యలను క్రోడీకరించి" ప్రజా ఏజెండాగా " గంగిరెడ్డి రూపొందించిన వినతిపత్రాన్ని చైర్మన్ కు అందజేశారు. వాటిని పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో అమలు పరిస్తే షాద్ నగర్ పట్టణ రూపురేఖలు మారిపోతాయని అన్నారు. ప్రజాఎజెండాలోని అంశాలపై వారిద్దరి మధ్య విస్తృత చర్చ జరిగింది. వినతి పత్రంలోని అంశాలపై చైర్మన్ బసవేశ్వర్ సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో వాటిని అమలుపరచి షాద్ నగర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు.

**ప్రజా ఎజెండా లోని అంశాలు..:**

1.షాద్నగర్ పట్టణ హైవే చౌరస్తాను 100 ఫీట్ల దయాతో రౌండ్ అబౌట్ సర్కిల్ చేసి రోడ్డు విస్తరణ చేయడం 2.వివిధ కాలనీలలో మురుగు కాలువలు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం 3.రోడ్డుకు ఇరువైపులా ట్రీ గార్డుతో కూడిన మొక్కలు నాటించడమే కాకుండా నీటి సరఫరాతో వాటిని పెంచి పచ్చదనం పెంపొందించడం. 4.ప్రతి వార్డులో ఓపెన్ జిమ్ తో కూడిన పార్కును అభివృద్ధి పరచడం. 5.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడానికి పల్లపు ప్రాంతాలలో మున్సిపాలిటీ ద్వారా ఇంకుడు గుంతల నిర్మాణం. 6.ప్రధాన రహదారులలో మూత్రశాలల నిర్మాణం. 7.పరిశుభ్రమైన వాతావరణంలో ప్రశాంతమైన ప్రజాజీవనం కొరకై కుక్కలు పందులు దోమల నివారణ చర్యలు చేపట్టడం. 8.డంప్ యార్డ్ ఆధునికీకరణ 9. సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ఓపెన్ ఎయిర్ థియేటర్ (కళా భవన్) నిర్మాణానికి కృషి. 10.ఖాళీ స్థలాల్లో గల పిచ్చి మొక్కలు చెత్త చెదారం శుభ్రపరచడం. 11.చటాన్ పల్లి రోడ్డు కేశంపేట్ రోడ్లలో గల రైల్వే గేట్ ల వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేయడం. 12.అర్ధాంతరంగా ఆగిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను పూర్తి చేయడానికి కృషిచేయడం. 13.సామాన్య ప్రజలు చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకోవడానికి అనుకూలంగా కమ్యూనిటీ హాల్స్ నిర్మించడం. 14.కమ్మదనం అటవీ ప్రాంతంలో ఎకో పార్క్ నిర్మాణం గావించడం. 15.ఇందిరానగర్ కాలనీ ,శ్రీనివాస కాలనీ ,విజయనగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ వద్ద గల గుంతల్లోని మురుగునీటికి పరిష్కారం. 16.ప్రస్తుతమున్న బస్ స్టాండ్ సరిపో నందున బస్ డిపోను వేరే ప్రాంతానికి తరలించి బస్టాండ్ విస్తరించేందుకు కృషి చేయడం. 17.కేశంపేట రోడ్ లోని యమ్మీ హోటల్ వద్ద "మినీ బస్టాండ్ " ఏర్పాటు చేయడం కోసం కృషి చేయడం. 18.హైదరాబాదు నుండి సబర్బన్ బస్సులు నడపడానికి కృషి చేయడం. 19.షాద్నగర్లో టౌన్ సర్వీసులు రాయికల్ టోల్గేట్ నుండి లింగారెడ్డిగూడెం వరకు, కమ్మదనం నుండి ఎలికట్ట చౌరస్తా వరకు నడపడానికి కృషి చేయడం. 20.ముంబాయి బైపాస్ రోడ్డు షాద్ నగర్ పట్టణంలో నుండి పోవడం వలన పెద్ద పెద్ద ట్రక్కులు రావడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి పట్టణం వెలుపల నుండి పోయే మార్గం కొరకు ప్రయత్నించడం. 21.స్థానిక పరిశ్రమలలో యువతకు ఉద్యోగాలకై ప్రయత్నించడ..

# ఘనంగా కుమ్మర తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి



తుర్కపల్లి , మార్చి 13 (లోకల్ గైడ్)సంస్కృత రామాయణాన్ని తెలుగులో రచించిన తొలి తెలుగు కవయిత్రి కుమ్మర్ల ఆడపడుచు శ్రీ మొల్ల మాంబ జయంతి వేడుక తుర్కపల్లి మండల కుమ్మరసంఘం కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య ఆధ్వర్యంలో తుర్కపల్లి చౌరస్తాలో తెలంగాణా తల్లి విగ్రహం వద్ద శుక్రవారం రోజున మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని నిర్వహించారు. కుమ్మరి కులానికే వన్నె తెచ్చిన రామాయణ రచయిత్రి మొల్లమాంబ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసంవత్సరం మార్చి 13 న అధికారికంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,కోశాధికారి జాగిల్లపురం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అల్లదుర్గం కర్ణాకర్, ప్రచార కార్యదర్శి కె,కొండల్, జీవిలికపల్లి రాములు,తీగుళ్ల బాలక్రిష్ణ,ఇంద్రపాల కృష్ణ, రేణికుంట భాస్కర్, నాగాయపల్లి మల్లేష్,నాగాయపల్లి శ్రీనివాస్,పేరాల రాజు,ఆలేటి శ్రీశైలం,దుబ్బాక వెంకటేష్,బేతాల కనకయ్య,గణేష్,కిషన్,భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో వంటగ్యాస్ కొరత లేదని కేంద్రం స్పష్టం -అవసరం లేకపోయినా సిలిండర్లు బుక్ చేయవద్దని సూచన



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): దేశంలో వంటగ్యాస్ (ఎల్పీజీ) కొరత ఉందన్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరా పూర్తిగా సక్రమంగా కొనసాగుతోందని, వంటగ్యాస్ కొరతపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. కొన్ని ప్రాంతాలలో వంటగ్యాస్ కొరత ఉన్నట్టుగా వస్తున్న వార్తల నేపథ్యంలో ప్రజలలో అనవసర భయాలు కలగకుండా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. దేశంలో ఎల్పీజీ నిల్వలు తగినంతగా ఉన్నాయని, సరఫరా వ్యవస్థలో ఎలాంటి అంతరాయం లేదని అధికారులు పేర్కొన్నారు. అయితే వదంతుల ప్రభావంతో అవసరం లేకపోయినా ముందుగానే సిలిండర్లు బుక్ చేసుకోవద్దని వినియోగ దారులకు సూచించారు. అలాంటి చర్యలు తీసుకుంటే కొన్నిచోట్ల తాత్కాలికంగా సరఫరా ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు ఆందోళన చెందకుండా సాధారణ అవసరానికి అనుగుణంగా మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకోవాలని, దేశంలో వంటగ్యాస్ సరఫరా సక్రమంగా కొనసాగుతుందని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.

# ఘనంగా బూర్గుల రామకృష్ణారావు జయంతి

బూర్గుల రామకృష్ణారావు విగ్రహానికి నివాళి అర్పించిన సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో బూర్గుల రామకృష్ణ రావు జయంతి వేడుకలను బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బూర్గుల గ్రామపంచాయతీ తో పాటు బూర్గుల ఎక్స్ రోడ్లో ఉన్న బూర్గుల రామకృష్ణారావు విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూర్గుల పంచాయతీ కార్యదర్శి జగదీష్ మరియు డిప్యూటీ సర్పంచ్ శివలీల, వార్డు సభ్యులు కవిత, సత్యనారాయణ, స్వప్న, తేజశ్రీ, పవన్ కుమార్, సంతోష్ కుమార్ గౌడ్, హరీశ్వర్, జంగమ్మ మరియు గ్రామస్తులు జంగయ్య రాము రాజేందర్ మాసయ్య వెంకటయ్య సురేష్, చాకలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కూనురాజుల సమ్మక్క సునీతకు సన్మానం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాల పొలిటికల్ సైన్స్ సీనియర్ అతిథి లెక్చరర్ కూనురాజుల సమ్మక్క పిహెచ్డి డాక్టరేట్ అందుకున్న సందర్భంగా కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం ఆమెను శుక్రవారం ఘనంగా సన్మానించారు.గుజరాత్ లోని అహ్మదాబాద్ సబర్మతి విశ్వవిద్యాలయంలో పార్ట్ టైం పిహెచ్డి చేశారు.ఆ యూనివర్సిటీలోని సూపర్ వైజర్ డాక్టర్ శివకుమార్ వైష్ గైడ్ షిప్ లో ఎ సోసియో పొలిటికల్ స్టడీ ఆఫ్ ట్రైబల్ ఉమెన్స్ రోల్ ఇన్ ద పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్స్ అనే అంశంపై పరిశోధన చేశారు.ఈ పరిశోధన పూర్తి కాగా ఇటీవల యూనివర్సిటీలో ఓపెన్ వైవా నిర్వహించారు.కూనురాజుల సమ్మక్క వ్యక్తం చేసిన పరిశోధన అంశాలు ఎగ్జామినర్లను సంతృప్తి పరచడంతో ఆమెకు పీహెచ్డీ డాక్టరేట్ ప్రకటించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మహమ్మద్ ఖాసిం బస్తికి చెందిన కూనురాజుల సమ్మక్క అకాడమిక్ విద్య పూర్తి చేసిన అనంతరం 2000సంవత్సరం నుండి బెల్లంపల్లి క్లబ్ మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్ ఉపాధ్యాయురాలిగా చేరారు.బెల్లంపల్లి టేకులబస్తి హైస్కూల్ లో కంప్యూటర్ ఉపాధ్యాయురాలుగా పనిచేశారు.బెల్లంపల్లి బజార్ ఏరియా బ్రాంచ్ హైస్కూల్ లో విద్యా వాలంటీర్ గా విధులు నిర్వహించి ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు సైతం తరగతులు బోధించారు.2022 నుండి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు.2024నుండి బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో పీజీ ఎంఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు తరగతులు బోధన చేస్తు విధులు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు,కళాశాల సూపరింటెండెంట్ పుప్పాల శ్రీనివాస్,బోధనేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు, కళాశాల పూర్వ విద్యార్థులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ.

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



వికారాబాద్ (లోకల్ గైడ్ ):తెలంగాణ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లాలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారులకు సక్రమంగా చేరేలా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు.శుక్రవారం స్థానిక పట్టణం లో గల చౌక ధరల పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాప్‌లో బియ్యం, చక్కెర, తదితర అవసరమైన సరుకుల నిల్వలను పరిశీలించారు. అలాగే సరుకులు లబ్ధిదారులకు సమయానికి అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వేఇంగ్ మిషన్ లో కొలతలు పరిశీలించారు. ఇప్పటి వరకు ఎంత స్టాక్ వచ్చింది, ఎంత వరకు పంపిణి జరిగింది, ఇంకా ఎంత మిగిలి ఉంది అని పూర్తి వివరాలు డీలర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. సరుకుల బరువు, విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ,డి ఎం సి ఎస్ మురళి కృష్ణ, డి ఎస్ ఓ సుదర్శన్,సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చందానగర్‌లో అగ్ని ప్రమాదం.. రూ.75 లక్షల విలువైన ఫర్నిచర్ దగ్ధం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందానగర్ ప్రాంతంలో ఉన్న అన్ను ఫర్నిచర్ షోరూమ్‌లో అగ్ని ప్రమాదం సంభవించి సుమారు రూ.75 లక్షల విలువైన ఫర్నిచర్ సామాగ్రి దగ్ధమైంది. పోలీసులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి, చందానగర్‌లోని అను ఫర్నిచర్ సంస్థలో హెచ్ఆర్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఫిర్యాదుదారు మార్చి 12 రాత్రి సుమారు 9 గంటల సమయంలో విధులు ముగించుకుని షాప్‌ను తాళం వేసి ఇంటికి వెళ్లారు. అదే రోజు రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో షోరూమ్ భవనం నుంచి పొగలు, మంటలు వస్తున్నాయని భద్రతా సిబ్బంది ఫోన్ ద్వారా ఆయనకు సమాచారం ఇచ్చారు. దీనితో వెంటనే సంఘటన స్థలానికి బయలుదేరిన ఆయన ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు కూడా సమాచారం అందించారు. అక్కడికి చేరేసరికి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. జీ+4 అంతస్తుల భవనంలో ఉన్న పడకలు, మెట్రస్‌లు, కుర్చీలు, ఇతర ఫర్నిచర్ వస్తువులు మంటలలో పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో సుమారు రూ.75 లక్షల మేర నష్టం జరిగినట్లు అంచనా.భవనంలో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫైర్ హైడ్రెంట్లు ఉన్నప్పటికీ ఘటన సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో వాటిని వెంటనే గుర్తించి వినియోగించలేకపోయినట్లు తెలుస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ అగ్ని ప్రమాదం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ రాగ రమ్య కల్చర్ అండ్ సోషల్ యాక్టివిటిస్ ఆర్గనైజేషన్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీ రాగ రమ్య




కుత్బుల్లాపూర్ మార్చి 13 (లోకల్ గైడ్ ప్రతినిధి)రవీంద్రభారతిలో శ్రీ రాగ రమ్య కల్చర్ అండ్ సోషల్ యాక్టివిటీస్& ఆర్గనైజేషన్ వ్యవస్థాపకరాలు రమ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. మహిళా మణిహారం అవార్డుతో మహిళమణులను అవార్డు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి కూచిపూడి నృత్య ప్రదర్శనలను సభికులు తిలకించారు. ఆత్మీయ అతిధులు కదిరి వెంకట రమణ రావు నేషనల్ కోఆర్డినేటర్ వరల్డ్ రికార్డ్స్ ప్రెసిడెంట్ భారత్ వరల్డ్ రికార్డ్స్,శిరీష దేవి , సంగీత గురువు, మాధవపెద్ది మాధురి ,సంగీత గురువు, మరువాడ నాగలలిత కామేశ్వరి సంగీత గురువు, ఏ.ఎస్. మాధురివీణ, వోకల్ గురువు, హేమ వనసర్ల యూ.ఎస్.ఏ. కూచిపూడి గురువు, దువ్వూరి పద్మప్రియ సంగీత గురువు,ముఖ్య అతిథి నీరూ తాకుర్,రాంప్ వాక్ జడ్జి,మిసెస్ హైదరాబాద్ సోషల్ ఆక్టివిస్ట్, హరిప్రియ గౌడ్ కూచిపూడి గురువు, రాధిక రాణి భరతనాట్య గురువు,జ్యోతిక రెడ్డి భరతనాట్య గురువు, ప్రశాంతి వేమవరపుకూచిపూడి గురువు, తదితరులని అవార్డులతో సన్మానించారు ఈ సందర్భంగా వారు శ్రీ రాగ రమ్య మాట్లాడుతూమహిళ మణిహారం అవార్డులతో 200 మందితో ఉమెన్స్ వరల్డ్ రికార్డ్స్ చేయడం జరిగింది. చిన్న పిల్లలు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు .వీణ ప్రదర్శన చిన్నారులకి ఎగ్జామినేషన్స్ ఉన్నా కూడా వారు రోజు ప్రాక్టికల్ చేసి ఈరోజు రవీంద్రభారతలో వారు ప్రదర్శించిన విన్యాసాలు సభకులను ప్రేక్షకులను ఆనందపరిచాయిపరిచాయి బాల పురస్కారాలు ప్రతి సంవత్సరం అందించాలని మేము కోరుకుంటున్నాము ఫిబ్రవరి 23న భారతీయ నాట్య వరల్డ్ రికార్డు చేయడం జరిగింది . ఈరోజు రవీంద్రభారతిలో 80 సంవత్సరాల ఓల్డ్ ఉమెన్ పాటని ఆలపించడం జరిగింది. పిల్లలకి ఇలా అవార్డులు సన్మానము సర్టిఫికెట్లు గోల్డ్ మెడలు ఈయటం అంటే మాకు చాలా సంతోషదాయకంగా ఉన్నదని వారు సంతోషం వ్యక్తం చేశారు. గెస్ట్ నీరు ఠాకూర్ సోషల్ ఆక్టివిస్ట్,, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

శనివారం - 14 - మార్చి - 2026

# విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ జిల్లా కౌటాలలో 2వందల మంది విద్యార్థులకు వెలుమూరి అండ్ హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం పరీక్షల సామాగ్రి అందజేశారు.ఈ కార్యక్రమానికి కౌటాల ఎస్ఐ డి చంద్రశేఖర్ ఓకే అదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు జీవితానికి తొలిమెట్టు లాంటిది అని పరీక్షల సమయంలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి ఉత్తమమైన ఫలితాలు సాధించేందుకు కృతనిశ్చయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఫౌండేషన్ సభ్యులు ఎం ఉమేష్,విశ్వనాథ్,బెల్లంపల్లి మున్సిపల్15వార్డ్ కౌన్సిలర్ చింతల వసంత తనయుడు చింతల లోకేశ్వర్,2వార్డ్ కౌన్సిలర్ నిచ్చకోల వంశీలు10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే మారుమూల ప్రాంతంలో నివసించే విద్యార్థులకు 200వందల ఎగ్జామ్స్ పాడ్స్,పెన్స్,జామెంటరీ బాక్సులు ఉచితంగా అందజేయడం అభినందనీయమని ఎస్సై వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలి.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అనర్హులకు కేటాయించకుండా నిజమైన అర్హులైన పేదలకు ఇవ్వాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు శుక్రవారం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించాలని కోరారు.కొన్ని చోట్ల అనర్హులకు ఇళ్లు కేటాయించబడుతున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన చేసి పారదర్శకంగా కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు.అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కౌన్సిలర్లు ఆసాది మధుకర్,దొంగల రాజ్ కుమార్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ తదితరులు ఉన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన టిపి సీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి



కొడకండ్ల (లోకల్ గైడ్ )గిర్ని తండా సర్పంచ్ సుదీర్ నాయక్ వివాహ మహోత్సవ వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్రమైన బంధమని అన్నారు. కొత్తగా వివాహ బంధంలో అడుగుపెట్టిన వధూవరులు పరస్పర గౌరవం, ప్రేమ, నమ్మకంతో తమ జీవితాన్ని ఆనందంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు.కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వివాహ వేడుకలకు హాజరై కుటుంబ సభ్యులతో ముచ్చటించి వారి ఆనందంలో భాగస్వామ్యం అయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మండల నాయకులు నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజేంద్ర నగర్ నార్మ్ లో ప్రధానమంత్రి కిసాన్ ప్రారంభ కార్యక్రమాన్ని విక్షించిన రైతులు.



రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్ ): దేశంలో సాగుచేసే చిన్న, సన్నకారు రైతులకు కొంత ఆర్థికంగా సాగు ఖర్చులకు ఉపయోగ పడేందుకు పి ఎం కిసాన్ పథకం ఎంతో సహాయపడుతుందని నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ అన్నారు. శుక్రవారం రాజేంద్ర నగర్ లోని నార్మ్ సంస్థలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 22 విడత పి ఎం కిసాన్ పతకాన్ని అస్సాంలోని గౌహతి లో ప్రారంభించారు. పి ఎం కిసాన్ అనేది భారత ప్రభుత్వం యొక్క ప్రధాన పథకమని ఇది ఫిబ్రవరి 2019లో ప్రారంభించబడిందని తెలిపారు. నార్మ్ లో ప్రత్యక్ష వెబ్‌కాస్ట్ ద్వారా పి ఎం కిసాన్ కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 100 మంది రైతులతో సహా దాదాపు 300 మంది సభ్యులు భౌతికంగా వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, నిపుణులైన శాస్త్రవేత్తలు డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, నేచురల్ ఫార్మింగ్, పల్స్ మిషన్ వంటి వివిధ కొత్త వినూత్న సాంకేతికతలు, పథకాలు మరియు మిషన్‌లను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు మొక్కలను పంపిణీ చేశారు. రైతులు అన్ని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు ప్రయోజనం పొందేలా ఉత్తమ పద్ధతులను అవలంబించాలన్నారు.

# శ్రీరామ కళ్యాణ మహోత్సవానికి అంబలి పంపిణీ..




బెల్లంపల్లి (లోకల్ గైడ్)తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27న శ్రీరామ కళ్యాణం పురస్కరించుకొని భక్తులకు అంబలి పంపిణీ చేయనున్నట్లు అధ్యక్షులు రంగ రామన్న,ప్రధాన కార్యదర్శి కంటెవాడ నాగేష్ కుమార్,కోశాధికారి కజ్జం రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు దాతలు ముందుకొచ్చి విరాళం అందజేస్తున్నారని ఎవరికి తోచినంత వారు అందజేయాలని కోరారు.అదేవిదంగా ప్రతి సంవత్సరం అందించినట్టుగానే ఎండకాలం ప్రజలకు ఈ సంవత్సరం కూడా 2నెలలు అంబలి పంపిణీ చేయాలని ప్రతిరోజు మధ్యాహ్నం 12గంటలకు అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అంబలి పంపిణికి దాతలు సహకరించాలని వారు కోరారు.

# పుస్తెలతాడు సైజు పేరుతో మోసం ఇద్దరు అరెస్ట్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 13: (లోకల్ గైడ్ తెలంగాణ) సిద్దిపేట టూ టౌన్ పోలీసులు పుస్తెలతాడు సైజు పేరుతో మోసం చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. గజ్వేల్ ఆర్ & ఆర్ కాలనీకి చెందిన గున్నాల అనురాధను నమ్మించి ఆమె బంగారు పుస్తెలతాడును తీసుకుని, నకిలీ పుస్తెలతాడు ఇచ్చి మోసం చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులైన ఎల్లరాజు, గోల్డ్‌స్మిత్ సిరికొండ నాగరాజును అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి బంగారు పుస్తెలతాడును స్వాధీనం చేసుకుని జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. బంగారు ఆభరణాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ సూచించారు.

# ఎటిఎంఎ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని గురజాల గ్రామ రైతు వేదికలో ఆత్మ చైర్మన్ సత్తయ్య ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులకు లబ్ది చేకూరాలని ప్రభుత్వం ఆత్మ ద్వారా పెద్ద ఎత్తున అన్ని మండలాల్లో శిక్షణ కార్యక్రమాలు చేపడుతుందని,రైతులు సద్వినియోగించుకోవాలని కోరారు.అదేవిధంగా కెవికె శాస్త్రవేత శ్రవంతి ప్రస్తుతం ఉద్యాన వన పంటలలో వచ్చు చీడపీడలు వాటి నివారణ చర్యలు తెలిపారు.బెల్లంపల్లి ఉద్యానవన అధికారిని అర్చన మామిడి పంటలో చేపట్టే యాజమాన్య పద్ధతులను వివరించారు.అనంతరం బెల్లంపల్లి మండలం వ్యవసాయం అధికారి సుద్దాల ప్రేం కుమార్ సేంద్రియ సాగు విధానాలను రైతులకు వివరించారు.ఎడిఎ రాజానరెందర్ ప్రస్తుతం వరిలో చేపట్ట వలసిన యాజమాన్య పద్ధతులు,చీడపీడలు వాటి నివారణకు పద్ధతులు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఈఓ శ్రీనివాస్,ఎఈఓ తిరుపతి రైతులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20 లోపు ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



లోకల్ గైడ్ (ప్రతినిధి) కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, వేసవిలో చేపట్టాల్సిన కార్యచరణ ప్రణాళిక,99 రోజులపాటు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి నివేదిక అంశాలపై హౌసింగ్, మిషన్ భగీరథ, జిల్లా పంచాయతీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మంజూరైన 12863 ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 8546 ఇండ్లు గ్రౌండింగ్ చేయబడ్డాయని, మంజూరు అయిన ప్రతి ఇల్లు గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 621 గుడిసెలు ఉన్న గ్రామాలు ఉన్నాయని, వీళ్ళందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రత్యేక కార్యాచరణకై నివేదికలు సమర్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇప్పటికే మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికీ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టని లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు ఇప్పించి ఇండ్ల నిర్మాణాలు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.వేసవిలో నీటి కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో గ్రామపంచాయతీ నిధులతో వివిధ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిపిఓ కు కలెక్టర్ సూచించారు. ఎప్పటికప్పుడు ఓహెచ్ఆర్ ట్యాంకులను శుభ్రం చేస్తూ నాణ్యమైన త్రాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. నీటి సమస్య తలెత్తే గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా నిర్దేశించిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా పరిషత్ సీఈఓ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవికుమార్, సురేష్, హౌసింగ్ పీడీ సయ్యద్ మొక్రం బాబా తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పవిత్రమైన రంజాన్ మాసంలో, తెలంగాణ ప్రభుత్వం చంద్రయాన్ గుట్టలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్‌లో "ఈద్ కా తోఫా"ను పంపిణీ చేసింది.



కుత్బుల్లాపూర్ మార్చి 13 (లోకల్ గైడ్ ప్రతినిధి) పవిత్రమైన రంజాన్ మాసంలో, తెలంగాణ ప్రభుత్వం ఈరోజు చంద్రయాన్ గుట్టలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్‌లో "ఈద్ కా తోఫా"ను పంపిణీ చేసింది. చంద్రయాన్ గుట్ట అసెంబ్లీ ఇన్‌చార్జ్ బోయ నగేష్ పర్యవేక్షణలో పంపిణీ కార్యక్రమం జరిగింది. డీసీసీ అధ్యక్షుడు సైఫుల్లా, చంద్రయాన్ గుట్ట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ & సోషల్ మీడియా కోఆర్డినేటర్ సయ్యద్ అజీజ్ ఉద్దీన్, బ్లాక్ ఎ & బి అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ మరియు యూత్ కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కో-ఆప్షన్ రేసులో బండారు మహేష్?

## పార్టీ విధేయతకు దక్కేనా గౌరవం?



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో విజయదుందుభి మోగించిన కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు కో-ఆప్షన్ సభ్యుల ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ రేసులో ముఖ్యంగా బీసీ వర్గానికి చెందిన సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు బండారు మహేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండానే ఊపిరిగా బతుకుతున్న మహేష్‌కు ఈసారి సముచిత స్థానం దక్కుతుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బండారు మహేష్ కుటుంబం తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలుస్తోంది. గత 20 ఏళ్లుగా క్రియాశీల రాజకీయాల్లో ఉంటూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి మచ్చలేని నాయకుడిగా ఆయన పేరు తెచ్చుకున్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో, అప్పటి అధికార పార్టీ (బీఆర్ఎస్) పెట్టిన అనేక ఇబ్బందులను, ఒత్తిళ్లను తట్టుకొని కాంగ్రెస్ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అత్యంత నమ్మకస్తుడిగా, పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన మహేష్‌కు కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశం కల్పించాలని క్షేత్రస్థాయి కార్యకర్తలు కోరుతున్నారు. బీసీ వర్గానికి చెందిన బలమైన నాయకుడు కావడం, నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత పరిచయాలు ఉండటం ఆయనకు కలిసి వచ్చే అంశాలు. పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది బండారు మహేష్. పదవుల కోసం పాకులాడకుండా, కేవలం సేవే లక్ష్యంగా పని చేసిన ఇటువంటి నాయకుడికి కో-ఆప్షన్ పదవి ఇస్తే అది కార్యకర్తలకు ఇచ్చే గౌరవమే అవుతుందని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. నియోజకవర్గ అభివృద్ధిలోనూ, పార్టీ బలోపేతంలోనూ మహేష్ అనుభవం మున్సిపాలిటీకి ఎంతో ప్లస్ అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. మరి, ఇన్ని ఏళ్ల నిబద్ధతను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం మరియు ఎమ్మెల్యే బండారు మహేష్‌కు ఆ అవకాశం కల్పిస్తారో లేదో వేచి చూడాలి.

# సోషల్ మీడియాలో నటి అనసూయపై అసభ్యకర వ్యాఖ్యలు -నిందితుడిని పట్టుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అనసూయ భరద్వాజ్ పై సోషల్ మీడియా వేదికలలో అసభ్యకర, అపకీర్తి కలిగించే పోస్టులు పెట్టిన వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు అనసూయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. 2025 డిసెంబర్ 23 నుంచి కొన్ని సోషల్ మీడియా ఖాతాల ద్వారా ఆమెపై అవమానకర, అసభ్య వ్యాఖ్యలు, అపకీర్తి కలిగించే కంటెంట్ ప్రచారం జరుగుతోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు నిర్వహించిన పోలీసులు ఇందుకు బాధ్యుడిగా గుర్తించిన జనార్ధన్ (29) అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. ఇంద్రానగర్, హైదరాబాద్‌కు చెందిన జనార్ధన్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఏఎవ్బిశీటటఅఃఘుశ్రీ ద్వారా అనసూయను లక్ష్యంగా చేసుకుని ఏఐ సాంకేతికతతో తయారు చేసిన వీడియోతో పాటు అభ్యంతరకర కంటెంట్‌ను ప్రచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై క్రైమ్ నెంబర్ 81/2026 కింద బిఎన్ఎస్ చట్టంలోని సెక్షన్లు 75, 79, 336(4), 351, 356తో పాటు ఐటీ చట్టం సెక్షన్లు 66ఈ, 67 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.సోషల్ మీడియాలో అసభ్యకర, అపకీర్తి కలిగించే పోస్టులు చేయడం చట్టరీత్యా శిక్షార్హమని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి సైబర్ నేరాలు గమనించినప్పుడు సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లేదా 1930 సైబర్ హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ప్రాధాన్యత ప్రాజెక్ట్ ల భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్, మున్నేరు రిటైనింగ్ వాల్, తీగల వంతెన పనుల పురోగతి పై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మార్చి- 13:లోకల్ గైడ్ :జిల్లాలో చేపడుతున్న ప్రాధాన్యత ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ప్రాజెక్ట్ పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, సీతారామ లిఫ్ట్ ఇర్రిగేషన్ కు సంబంధించి మెయిన్ కెనాల్ పనుల పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. మెయిన్ కెనాల్ కు 338 ఎకరాల భూసేకరణ కు సంబంధించి పట్టా భూసేకరణ పూర్తయినట్లు, అటవీ భూసేకరణ ప్రక్రియ చేపట్టాల్సివుందని అన్నారు. 331 ఎకరాల అటవీ భూమికి సిఏ భూమి గుర్తించాల్సివుందన్నారు. 13, 14 ప్యాకేజీల్లో 13వ ప్యాకేజీకి సంబంధించి భూసేకరణ పూర్తయినట్లు తెలిపారు. ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.మున్నేరు రిటైనింగ్ వాల్ కు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. పోలేపల్లి లో 125 ఎకరాల ఎన్ఎస్పీ భూమిని రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ప్లాట్లుగా అభివృద్ధి కి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. మిగులు భూసేకరణ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. వచ్చే జూన్ నెలాఖరుకు పనులు పూర్తికి కార్యాచరణ చేయాలన్నారు.తీగల వంతెన నిర్మాణంలో షాపులు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వంతెన నిర్మాణ పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఎస్డీసి రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఎఫ్డివో మంజుల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## సరిపోను వంట గ్యాస్ నిల్వలు.. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందొద్దు.. జిల్లా కలెక్టర్




ఖమ్మం, మార్చి -13:లోకల్ గైడ్ :జిల్లాలో సరిపోను గృహావసరాల వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల



శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ, అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ఈ దిశగా అధికారులు, గ్యాస్ డీలర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్యాస్ కొరత ఉందని, అవసరం లేకున్నా బుకింగ్ చేసుకోవడం, ఆందోళన చెందడం వద్దని అన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుంటాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లకు కొరత లేదని సమావేశం లో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు. ఎల్.పి.జి. గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అంగన్వాడీ లకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు వుండవద్దని తెలిపారు. శుక్రవారం హోటళ్ళు, రెస్టారెంట్ లు తనిఖీ చేసి గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 6ఏ కేసులు నమోదు చేసినట్లు, 18 సీలండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గృహావసరాల గ్యాస్ దుర్వినియోగం, బ్లాక్ మార్కెట్ చేస్తే సహించేది లేదని, ఎస్మా యాక్ట్ ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ సమావేశం లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి విజేత, జిల్లా ఇంచార్జ్ రవాణాధికారి శ్రీనివాసరావు, ఆయిల్ సంస్థల ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నార

# డ్రైనేజీ శుభ్రపరిచే పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 30వ వార్డులో డ్రైనేజీ పనులను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ శుక్రవారం ప్రారంభించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తు పలు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నారు.ఈ క్రమంలో బెల్లంపల్లి పట్టణంలోని 30వ వార్డులో డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రపరిచే పనులను ప్రారంభించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా 99రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,ప్రజల సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి,వార్డు కౌన్సిలర్,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుధాకర్ రావు వర్ధంతి వేడుకలు

## నిరాడంబరుడికి ఘనమైన నివాళులు



లోకల్ గైడ్ పెద్దవశీగర మండల ప్రతినిధిమహబూబాబాద్ జిల్లా , పెద్దవంగర: మండలలో పరిధిలోని వద్దే కొత్తపల్లి గ్రామంలో నాటి చెన్నూరు నియోజకవర్గం నేడు పాలకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని ఆయన సమాధి వద్ద అభిమానులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని ఘనమైన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆయన స్ఫూర్తిని మరియు ఆశయాలను ముందు తరాలకు తీసుకెళ్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కేశబోయిన సుభాష్ చంద్ర రాజు యాదవ్, నాయకులు బొల్లు గణేష్ యాదవ్, బొల్లు శ్రీను యాదవ్, చట్టు యాకన్న, యూత్ నాయకులు బొల్లు ధనజయ్,కేశబోయిన అజయ్, బొల్లు (భీముడు) సాయికుమార్, పాక భీమేష్, దండుగల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూజా హాఫ్ సారీ వేడుకలు పాల్గొన్న..ప్రముఖులు, పార్టీ నేతలు హాజరు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మాదాపూర్ పరిధిలోని ఇజ్జత్‌నగర్ ఖానామేట్ సీపీఐ కార్యాలయం సమీపంలో సంగం హరిత-కొండల్ రావు దంపతుల కుమార్తె ఎస్.పూజా హాఫ్ సారీ (లంగ వోణీ) కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారి పూజా బాల్య దశ నుంచి యవ్వన దశలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఈ సంప్రదాయ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాలతో జరిపారు. ఈ సందర్భంగా ఆహ్వానితులు చిన్నారిని ఆశీర్వదించి ఆమె భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు అతిథులను సాదరంగా ఆహ్వానించి సంప్రదాయబద్ధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారి రమేష్ యాదవ్, టిఆర్పీ రాష్ట్ర నాయకులు పటేల్ కృష్ణ, విజయలక్ష్మి, వాసుకి, ప్రశాంత్, రవీందర్ రెడ్డి, పద్మ, శ్రీకాంత్, జెట్టి శ్రీనివాస్, తదితరులు హాజరై చిన్నారి పూజాకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత ఆనందంగా మార్చారు.

## విద్యార్థిని విద్యార్థులు మంచి చదువుతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి.

శ్రీ చైతన్య విద్యార్థినీలను అభినందించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 13.(లోకల్ గైడ్)ఇటీవల నిర్వహించిన నేషనల్ ఒలంపియా టెస్ట్ లో జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు పండు ఋగ్వేదిత గ్రాండ్ ప్రైజ్ ను గెలుచుకోగా, అంతటి సహస్ర మొదటి ప్రైజ్ ను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి విద్యార్థినులను అభినందించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులు మంచి చదువుతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, అందుకు కృషి చేస్తున్న, చైతన్య విద్యాసంస్థల అధ్యాపకులను అభినందించారు .ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మల్లెపాటి శ్రీధర్, శ్రీవిద్య, ఏజీఎం సుజాత, నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ నాగరాజు, రాజేందర్ సాయి రెడ్డి , వాసవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువ జన సంఘం. మిర్యాలగూడ డివిజన్, పట్టణ కమిటీలు రద్దు

అతి త్వరలో నూతన కమిటీల నిర్మాణం.

జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్



మిర్యాలగూడ మార్చి 13( లోకల్ గైడ్ తెలంగాణ )ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం రిజిస్ట్రేషన్ నెం. 1033/77 రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు రిటైర్డ్ డాక్టర్ జె.బి. రాజు చీఫ్ అడ్వైజర్ తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిప్పలపల్లి అవిలయ్య రాష్ట్ర కార్యదర్శి బి. నాగరాజు తెలంగాణలో అంబేద్కర్ యువజన సంఘాలను గ్రామ స్థాయి నుండి మండల స్థాయి, పట్టణ స్థాయి, నియోజకవర్గ స్థాయి కమిటీలను కొత్తగా నిర్మాణం చేసి ఇట్టి సంఘాన్ని తెలంగాణవ్యాప్తంగా బలోపేతం చేయాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చిప్పలపల్లి అవిలయ్య అధ్యక్షతన రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్లో తీర్మాణం చేయడం జరిగింది.అట్టి రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం తీర్మాణం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా సంఘాలను బలోపేతం చేసే క్రమంలో గ్రామ మండల పట్టణ నియోజకవర్గస్తాయి నూతన కమిటీలను పుననిర్మాణం చేసి ప్రకటించుటకు రాష్ట్ర కమిటీ వారు జిల్లాల వారీగా నల్లగొండ జిల్లా అధ్యక్షులైన కొండేటి వెంకట్ ని, జిల్లా వ్యాప్తంగా కమిటీలను కొత్తగా నిర్మాణం చేసి రాష్ట్ర కమిటీ వారికి నివేదిక సమర్పిం చవలసినదిగా కోరినారు.కావున రాష్ట్ర జనరల్ బాడీ సమావేశ తీర్మాణం ప్రకారం వారి ఆదేశాలను నుండి మిర్యాలగూడ పట్టణ కమిటీ డివిజన్ కమిటీ కాలపరిమితి తేది 11.02.2024 నుండి తేది 11.02.2026 వరకు తీరినందున మరలా నూతన పట్టణ, నియోజకవర్గస్థాయి కమిటీలను నిర్మాణం చేయుటకు నల్లగొండ జిల్లా కమిటీ మన సంఘం రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీ సమక్షంలో తీర్మాణం చేయడం జరిగింది.కావున ఉత్సాహ వంతులైన దళిత, గిరిజన, బహుజన ముస్లిం, మైనార్టీ సమాజికవర్గాల వారి పట్ల అవగాహన కలిగి డావ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల సామాజిక ఉద్యమ నేపథ్యం కలిగిన యువకులను మన సంఘం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి పెరుమాల్ల బాలస్వామి సమక్షంలో కొత్త కమిటీలను ఎన్నుకొనబడతయాని తెలిపారు.

## మాజీ డిజిపి హెచ్ జె దొర మృతికి సంతాపం . తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 13. (లోకల్ గైడ్)మాజీ డీజీపీ హెచ్.జె.దొర మృతికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దొర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ఆయన తెలియజేశారు . పోలీసు శాఖలో పలు సంస్కరణలు తీసుకురావడంతో పాటు శాఖను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన ఎంతో కృషి చేశారని సుఖేందర్ రెడ్డి తెలియజేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా, డీజీపీగా ఆయన సేవలను గుత్తా సుఖేందర్ రెడ్డి గుర్తు చేసుకున్నారు.

## ప్రసిద్ధ తెలుగు కవయిత్రి అటటూకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు

ఘన నివాళులు అర్పించిన.

బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,

కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు



మిర్యాలగూడ మార్చి 13 (లోకల్ గైడ్ తెలంగాణ )ఆటూకూరి మొల్ల మొల్లమాంబ జయంతి వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 16వ, శతాబ్దపు ప్రసిద్ధ తెలుగు కవయిత్రి, ఈమె సరళమైన, రమణీయమైన శైలిలో 'మొల్ల రామాయణం' రచించారు. కుమ్మరి కులానికి చెందిన ఈమె, కడప జిల్లా గోపవరంలో జన్మించారు. శ్రీ కృష్ణదేవరాయల కాలానికి చెందినవారు. మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన మొల్ల, తొలి తెలుగు కవయిత్రిగా గుర్తింపు పొందారని మొల్ల రామాయణం రామాయణాన్ని అతి సరళమైన తెలుగులో రచించారు.పండితుల చేత సైతం ప్రశంసించబడిన 'మొల్ల రామాయణం' చాలా ప్రసిద్ధి చెందింది.నిరుపేద కుమ్మరి (కుమ్మర) కుటుంబంలో జన్మించినా, తన కవితా శక్తితో గొప్ప స్థానాన్ని పొందారు. ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో ఈమె జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. తెలుగు సాహిత్య చరిత్రలో మహిళా కవులలో మొల్లమాంబకు అత్యున్నత స్థానం ఉంది. ఈకార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగాధర్ రమేష్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వేముల విరస్వామీ, శ్రీనివాస్ నేత,భజన మండలి అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, తంగళ్లపల్లి రచూరి మల్లేశం,పి.చంద్రయ్య, భూమయ్య,జీ.తిరుపతి ఎస్ రమేష్ శంకర్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144)అమలు..

పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులు మూసివేత.

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మార్చి 13. (లోకల్ గైడ్).జిల్లాలో ఈ నెల 14వ తేదీ నుండి వచ్చే నెల 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.జిల్లాలో నిర్వహించబడుతున్న పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా చేరకుండా ఉండేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడరాదని, ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమ చర్యలు జరగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు ఫోటోకాపీ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రశ్నాపత్రాల లీకేజీ, కాపీయింగ్ వంటి అక్రమాలకు అవకాశం లేకుండా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్లు వినియోగించకుండా మూసివేయాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎస్పీ సూచించారు. పరీక్షా హాల్‌లోకి ప్రవేశించే సమయంలో ప్రధాన గేట్ వద్ద పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని, అభ్యర్థులు వారికి సహకరించాలని కోరారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, వాలెట్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, అవసరమైన చోట మొబైల్ పట్రోలింగ్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద తిరుగుతూ కనిపించినట్లయితే వెంటనే విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా సమయాల్లో పరీక్షా కేంద్రాల సమీపంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా తల్లిదండ్రులు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎలాంటి అనుమానాస్పద చర్యలు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# 50 ఏళ్ల మహిళా పేషెంట్‌కు 'నావిగేషన్ అసిస్టెడ్ బయాప్సీ విజయవంతం

యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ లో రోబోటిక్ అసిస్టెడ్ ఎండోస్కోపిక్ సర్జరీలు..డాక్టర్ కె ఎస్ కిరణ్...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి13(లోకల్ గైడ్ న్యూస్):అధునాతన సర్జికల్ పద్ధతులు - యశోద హాస్పిటల్స్ డాక్టర్ బ్రెయిన్ ట్యూమర్ల చికిత్సలో వాడే లేటెస్ట్ టెక్నాలజీ గురించి మరిన్ని వివరాలు అందించారు:రోబోటిక్ ఎండోస్కోపిక్ సర్జరీలు: యశోదలో రోబోటిక్ అసిస్టెడ్ ఎండోస్కోపిక్ సర్జరీలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా, అలాగే ఇంట్రా-ఆపరేటివ్ వీ=× సహాయంతో ట్యూమర్‌ను వీలైనంత ఎక్కువగా తొలగించే అవకాశం ఉంటుంది.కీ-హోల్ సర్జరీలు (ఖవఎ-ప్తశీశ్రీవ నాబతీస్తవతీఅవం): ఎండోస్కోప్ వాడటం వల్ల పెద్ద గాట్లు అవసరం లేకుండా, చిన్న రంధ్రం ద్వారా చేసే 'కీ-హోల్' సర్జరీలు నిర్వహించవచ్చు. దీనివల్ల పేషెంట్ త్వరగా కోలుకుంటారు.నావిగేషన్ సిస్టమ్ (ఛీఱజఅస్తీఅశీఅ వాఎర్‌వఎ): ఇది ఒక రకమైన 'గూగుల్ మ్యాప్స్' లాంటిది. సర్జరీ సమయంలో మెదడులో ఏ భాగానికి వెళ్తున్నాం, ఎక్కడ ట్యూమర్ ఉంది అనేది నావిగేషన్ మెషిన్ ద్వారా ఖచ్చితంగా తెలుస్తుంది. దీనివల్ల మైక్రో క్రానియోటమీ (మెదడును పూర్తిగా తెరవకుండా చాలా చిన్న భాగం మాత్రమే ఓపెన్ చేసి చేసే సర్జరీ) చేయడం సాధ్యమవుతుంది.వరంగల్ పేషెంట్ కేస్ స్టడీ: ఇటీవల వరంగల్ నుండి వచ్చిన 50 ఏళ్ల మహిళా పేషెంట్‌కు 'నావిగేషన్ అసిస్టెడ్ బయాప్సీ' విజయవంతంగా నిర్వహించారు. ఆమె గత నెల రోజులుగా మెదడులో గడ్డ మరియు టి.బి (ఠీదీ) లక్షణాలతో బాధపడుతున్నారు.

### ముఖ్యమైన పదాలు:

మైక్రో/మినీ క్రానియోటమీ: మెదడు ఆపరేషన్ కోసం చేసే అతి చిన్న గాటు.నావిగేషన్ మెషిన్: సర్జరీలో ఖచ్చితత్వాన్ని పెంచే సాంకేతికత.యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ఈ అధునాతన సదుపాయాల వల్ల సంక్లిష్టమైన మెదడు ఆపరేషన్లు కూడా సురక్షితంగా మారుతున్నాయి.నిరంతర పర్యవేక్షణ శస్త్రచికిత్స జరుగుతున్నప్పుడు న్యూరో మానిటరింగ్ సిస్టమ్స్ ద్వారా పేషెంట్ యొక్క నరాలు, కాలు మరియు చేతుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తారు. ఒకవేళ నరాలపై ఒత్తిడి పెరిగి బలహీనత వచ్చే అవకాశం ఉంటే, అనస్థీషియా డాక్టర్ వెంటనే సర్జన్‌ను హెచ్చరిస్తారు. దీనివల్ల సర్జన్ తగిన జాగ్రత్తలు తీసుకుని ఆ భాగాన్ని సురక్షితంగా తొలగించగలరు.పాత పద్ధతులు జం కొత్త పద్ధతులు: పాత పద్ధతుల్లో పేషెంట్ మత్తులో ఉన్నప్పుడు ఆపరేషన్ పూర్తయ్యాక గానీ ఏదైనా లోపం (డెఫిసిట్) జరిగిందని తెలిసేది కాదు. దీనివల్ల కొన్నిసార్లు శాశ్వత అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉండేది. కానీ ప్రస్తుత టెక్నాలజీతో తాత్కాలిక బలహీనత ఉన్నా, అది 10-15 రోజుల్లో కోలుకునే అవకాశం ఉంటుంది.అధునాతన సదుపాయాలు: యశోద హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న మరిన్ని సాంకేతికతలు:రోబోటిక్ సర్జరీలు ఇంట్రా ఆపరేటివ్ నావిగేషన్ అసిస్టెడ్ సర్జరీలు (న్యూరో మానిటరింగ్ సిస్టమ్స్ మొత్తానికి మన వరంగల్ వైద్యులు అందరూ కూడా సరైన నిర్ణయమే తీసుకున్నారు. ఒక నెల రోజులుగా టిబి గడ్డ పెరుగుతుండటం, అది ఒక క్రిటికల్ ఏరియాలో ఉండటం వల్ల బయాప్సీ కోసం మన దగ్గరికి పంపించారు.మేము ఈ బయాప్సీ కోసం రోబోటిక్ నావిగేషన్ అసిస్టెడ్ సర్జరీ ని ఉపయోగించి ఆ గడ్డను పూర్తిగా తొలగించాము. అదృష్టవశాత్తు అది టిబి గడ్డ అని తేలింది. సాధారణంగా టిబి మందులు వాడినా ఎందుకు తగ్గలేదంటే, ఇది డ్రగ్-రెసిస్టెంట్ టిబి రకానికి చెందింది. వెంటనే మందులు మార్చి చికిత్స అందించడం ద్వారా, నిన్న అడ్మిట్ అయిన పేషెంట్‌ని ఈరోజే డిశ్చార్జ్ చేయగలుగుతున్నాము.

### రోబోటిక్ న్యూరో సర్జరీ వల్ల ప్రయోజనాలు:

తక్కువ ఖర్చు: చికిత్స ఖర్చు చాలా వరకు తగ్గుతుంది.వేగంగా కోలుకోవడం: పేషెంట్ త్వరగా డిశ్చార్జ్ అయ్యి తన పనులు తాను చేసుకోగలుగుతారు.తక్కువ ఇన్ఫెక్షన్: ఈ పద్ధతిలో ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు చాలా తక్కువ.న్యూరో మానిటరింగ్ సిస్టమ్: పేషెంట్ మత్తులో (వెంటిలేటర్‌పై) ఉన్నప్పుడు కూడా, సర్జరీ సమయంలో చేతులు లేదా కాళ్లు పడిపోయే ప్రమాదం ఉంటే మాకు వెంటనే తెలిసిపోతుంది. న్యూరో అనస్థీషియా ద్వారా ఆ వేవ్స్‌ని గమనిస్తూ అత్యంత సురక్షితంగా సర్జరీ పూర్తి చేయవచ్చు అని తెలియజేశారు.

# ట్రాక్టర్లు దొంగిలించిన ఇద్దరు నిందితులు అరెస్ట్ వాహనాలు స్వాధీనం



మిడ్జిల్ మార్చి 13:(లోకల్ గైడ్ )వ్యవసాయ పనులు ముగిసిన తరువాత పొలాల వద్ద ఉంచిన ట్రాక్టర్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మిడ్జిల్ పోలీసులు గురువారం రాత్రి పట్టుకున్నారు.ఈసందర్భంగా శుక్రవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సిఐ నాగార్జున గౌడ్ ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు వారి వద్ద నుండి దొంగిలించిన రెండు ట్రాక్టర్లు, రెండు ట్రాలీలు మరియు ఒక ప్లాటినా బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నందిగం పాపరావు (34) జీవనోపాధికి కూలీ పని చేస్తూ ఉండేవాడు. మూడు నెలల క్రితం వరి కుప్పలు తీయుటకు మిడ్జిల్ మండలం కొత్తూరు గ్రామానికి వచ్చాడు. ఆ సమయంలో అక్కడి రైతులు వ్యవసాయ పనులు ముగించుకొని తమ ట్రాక్టర్లను పొలాల వద్ద బహిరంగంగా ఉంచి ఇళ్లకు వెళ్లడం గమనించాడు.సులభంగా డబ్బులు సంపాదించాలని భావించిన అతను ట్రాక్టర్లు దొంగిలించి వాటిని తన ప్రాంతానికి తీసుకెళ్లి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మాలని యోచించాడు. ఈ విషయాన్ని తన స్నేహితుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్‌కు చెప్పగా అతను కూడా సహకరించాడు.ఈ నేపథ్యంలో గత ఫిబ్రవరి మూడవ వారంలో ఇద్దరూ ప్లాటినా బైక్ పై కొత్తపల్లి గ్రామం నుండి మిడ్జిల్ మండలంలోని కొత్తూరు గ్రామానికి వచ్చి ఫిబ్రవరి 18 అర్ధరాత్రి సమయంలో జాన్ డీర్ ట్రాక్టర్ మరియు దాని ట్రాలీ ను దొంగిలించారు. అనంతరం ఊర్కొండపేట గ్రామ సమీపంలోని సూర్యజ్యోతి కాటన్ మిల్ వద్ద పొదల్లో దాచిపెట్టారు.అలాగే మార్చి 9 రాత్రి సుమారు 11 గంటల సమయంలో మరోసారి కొత్తూరు గ్రామంలోని రైతు పొలంలో ఉన్న మహీంద్రా ట్రాక్టర్ మరియు దాని ట్రాలీ ను దొంగిలించి అదే ప్రాంతంలో దాచిపెట్టారు.మరొక దొంగతనం చేయాలనే ఉద్దేశంతో గురువారం మార్చి 12 రాత్రి బైక్ పై మిడ్జిల్ నుండి కల్వకుర్తి వైపు వెళ్తుండగా బోయిన్పల్లి ఆర్టీసీ బస్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న మిడ్జిల్ ఎస్.ఐ.శివ నాగేశ్వర్ కి అనుమానం వచ్చి ఆపి విచారించగా దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి.పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి ప్లాటినా బైక్‌తో పాటు రెండు ట్రాక్టర్లు, రెండు ట్రాలీలను స్వాధీనం చేసుకున్నారు.

## లకారం ట్యాంక్‌బండ్ వద్ద ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్ల విగ్రహాన్ని నగర మేయర్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు



. ఖమ్మం :లోకల్ గైడ్ : కవయిత్రి మొల్లకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కవయిత్రి మొల్ల తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించారని తెలిపారు. ఆమె రాసిన మొల్ల రామాయణం ద్వారా రామాయణాన్ని సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా తెలుగులో అందించారని పేర్కొన్నారు. ఆమె రచనలు తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్, అలాగే పలు సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 2024 -25 ఎస్ ఎస్ సి స్పాట్ రెమ్యునరేషన్ వెంటనే చెల్లించాలి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . మార్చి 13 . (లోకల్ గైడ్).2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలు మూల్యాంకనం చేసినటువంటి ఉపాధ్యాయులకు నేటికీ రెమ్మునరేషన్ చెల్లించలేదు అని వెంటనే చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బక్క శ్రీనివాస్ చారి , పెరుమల్ల వెంకటేశం లు కోరారు .శుక్రవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. మళ్లీ ఈ సంవత్సరము 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. అయినను గత సంవత్సరం మూల్యాంకనం రెన్యుమరేషన్ ఈ నాటికీ ప్రభుత్వం చెల్లించకపోవడం శోచనీయం. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పదో తరగతి పరీక్షల పత్రాల మూల్యాంకన రెమ్యునరేషన్ వెంటనే ఆయా ఉపాధ్యాయులకు చెల్లించాలని, లేనిపక్షంలో ఈ విద్యా సంవత్సరం జరిగే పదవ తరగతి పరీక్షల పత్రాల మూల్యాంకనం బహిష్కరిస్తామని తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాలలో ముగిసిన ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం!



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి13(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13 వరకు నిర్వహించిన ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ముగిసిందని అన్నారు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం హాజరై మాట్లాడారు. విద్యా రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ జ్ఞానాన్ని నిరంతరం విస్తరించుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమాలు అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించడంలో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమం అధ్యాపకులకు మంచి అనుభవాన్ని అందించిందన్నారు.ప్రొఫెసర్ సబితా జోష్ణ బి ఓ ఎస్ రసాయన శాస్త్రం ఉపాధ్యాయులు అభ్యాస దృక్పథంతో ముందుకు సాగాలని అన్నారు.ప్రొఫెసర్ సంజీవరెడ్డి రసాయన శాస్త్ర విభాగం విశ్రాంతి ఆచార్యులు మాట్లాడుతూ బోధనతో పాటు పరిశోధనపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు.ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి కే యూ జి సి కోఆర్డినేటర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం బోధనలో కీలకమని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ సంతోష్ కుమార్, విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరీక్షల ఒత్తిడిని జయించండి..విజేతలుగా నిలవండి

## ప్రయత్నం మీది..ప్రోత్సాహం మాది..పార్ నంది శ్రీకాంత్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పరీక్షలు అనేవి విద్యార్థుల జ్ఞానాన్ని అంచనా వేసే సాధనం మాత్రమే కానీ వారి జీవితాన్ని నిర్ణయించే అంశం కాదని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ధైర్యంగా, ప్రశాంతంగా పరీక్షలను ఎదుర్కోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చదవాల్సిన పాఠ్యాంశాలను ముందుగానే విభజించుకుని సరైన టైమ్ టేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. గంటల తరబడి నిరంతరం చదవకుండా మధ్య మధ్యలో 5 నుంచి 10 నిమిషాలపాటు చిన్న విరామాలు తీసుకోవడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే రోజుకు కనీసం ఏడు గంటలపాటు సరిపడా నిద్ర తీసుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అర్థం కాని విషయాలను సంకోచం లేకుండా ఉపాధ్యాయులను లేదా స్నేహితులను అడిగి తెలుసుకోవడం వల్ల చదువులో స్పష్టత పెరుగుతుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో తల్లిదండ్రులకు కూడా కొన్ని సూచనలు చేశారు. పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం వల్ల వారిపై అనవసర ఒత్తిడి పెరుగుతుందని, అలాంటి పోలికలను నివారించాలని కోరారు. పిల్లలలో ధైర్యం నింపుతూ మేమున్నాం అనే భరోసా కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం కల్పించి, పిల్లలు ఏకాగ్రతతో చదువుకునేలా సహకరించాలని సూచించారు. పిల్లల ప్రయత్నాలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైతే వారు తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రయత్నం మీది..ప్రోత్సాహం మాది అనే సందేశంతో విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పార్ నంది శ్రీకాంత్ ఆకాంక్షించారు.

## పది పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మార్చి 13లోకల్ గైడ్ :నారాయణపేట జిల్లాలో మార్చి14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే పదోతరగతి పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు.జిల్లా పరిధిలోని 43 పరీక్ష కేంద్రాలలో నిర్వ హించే పదోవ తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపు లుగా వుండరాదని సూచిం చారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మునివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

## ఫేర్వెల్ కార్యక్రమంలో పాల్గొన్న..కొమిరిశెట్టి సాయిబాబా




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం. లోని గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 2026 మార్చి,12 నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం (ఫేర్‌వెల్ పార్టీ)లో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాబోయే పదవ తరగతి బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ప్యాడ్, జియోమెట్రీ బాక్స్, పెన్, పెన్సిల్, స్కేల్‌లతో కూడిన స్టడీ కిట్‌లను అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, నరహరి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్ కేసీఆర్ నగర్ ఫేజ్-2లో ఘనంగా ఇఫ్తార్ విందు

### -మహిళా దినోత్సవ వేడుకలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పఠాన్ చేరు, నియోజకవర్గంలోని తెల్లాపూర్ డివిజన్ లోని కీసీఆర్ నగర్ ఫేజ్-2లో సామాజిక ఐక్యత, సోదరభావం, మహిళా సాధికారత సందేశంతో ఇఫ్తార్ విందు, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకత్వంలో నిర్వహించగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో టెంట్ హౌస్ ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే డబుల్ బెడ్‌రూమ్ కాలనీలలో నివసిస్తున్న ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పఠాన్ చేరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు పఠాన్ చేరు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయగా, పాల్గొని ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మీకు కావాలంటే ఇదే వార్తను పేపర్ స్టైల్‌లో ఇంకా కొంచెం పవర్‌ఫుల్ ప్రెస్ నోట్గా కూడా తయారు చేసి పంపగలను.

## పరీక్షల ఒత్తిడిని జయించండి..విజేతలుగా నిలవండి

## ప్రయత్నం మీది..ప్రోత్సాహం మాది..మిరియాల కుటుంబం




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పరీక్షలు అనేవి విద్యార్థుల జ్ఞానాన్ని అంచనా వేసే సాధనం మాత్రమే తప్ప, వారి జీవితాన్ని నిర్ణయించే అంశం కాదని పేర్కొంటూ విద్యార్థులు ధైర్యంగా, ప్రశాంతంగా పరీక్షలను ఎదుర్కోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు మిరియాల ప్రీతం సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకోవాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. చదవాల్సిన పాఠ్యాంశాలను ముందుగానే విభజించుకుని సరైన టైమ్ టేబుల్ రూపొందించుకోవాలని సూచించారు. గంటల తరబడి చదవకుండా మధ్య మధ్యలో 5 నుంచి 10 నిమిషాలపాటు చిన్న విరామాలు తీసుకోవడం వల్ల మెదడు చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే రోజుకు కనీసం ఏడు గంటలపాటు సరిపడా నిద్ర తీసుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అర్థం కాని విషయాలను సంకోచం లేకుండా ఉపాధ్యాయులను లేదా స్నేహితులను అడిగి తెలుసుకోవడం వల్ల చదువులో స్పష్టత పెరుగుతుందని పేర్కొన్నారు. ఇదే సమయంలో తల్లిదండ్రులకు కూడా కొన్ని సూచనలు చేశారు. పిల్లలను ఇతరులతో పోల్చడం వల్ల వారి మీద అనవసర ఒత్తిడి పెరుగుతుందని, అలాంటి పోలికలను నివారించాలని సూచించారు. పిల్లలలో ధైర్యం నింపుతూ మేమున్నాం అనే భరోసా కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు. ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చూసి, పిల్లలు ఏకాగ్రతతో చదువుకునేలా సహకరించాలని సూచించారు. పిల్లల ప్రయత్నాలకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడైతే వారు తప్పకుండా విజయం సాధిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు "ప్రయత్నం మీది..ప్రోత్సాహం మాది" అనే సందేశంతో విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# మిర్యాలగూడ ఘనంగా

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక అమలుపై..

## సన్నాహక సమావేశం



మిర్యాలగూడ మార్చి 13( లోకల్ గైడ్ తెలంగాణ )మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు టి ఎన్ ఆర్ గార్డెన్స్ నందు నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలి అమలుపై సన్నాహక సమావేశం లో పాల్గొన్నజిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్,శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డీఎస్పీ రాజశేఖర్ రాజు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత,జిల్లా ఉన్నత అధికారులు, నియోజకవర్గ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహించే పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రియతమ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టితో పల్లెలను పట్టణాలను మండలాలను అభివృద్ధి పరంగా ఉన్నతంగా ఉంచాలనే సంకల్పంతో నూతనంగా శ్రీకారం చుట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు.. ముఖ్యంగా గ్రామాల్లో మండలాల్లో మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి.. వాటిని పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుంది



అన్నారు..అంతేగాక మూడు నెలల పాటు ప్రజా ప్రతినిధులను, అధికారులను ప్రజలకు దగ్గర చేసి.. అభివృద్ధి, సంక్షేమ పథకాలలో భాగస్వామ్యం చేసే ఈ కార్యక్రమం చాలా ఉన్నతమైంది అని అన్నారు..కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ప్రజా సేవ చేసే అవకాశం ఉన్న కార్యక్రమం ఇది. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా 99 రోజులపాటు చేపట్టాల్సిన ప్రజాహిత కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు అందరం కట్టుబడి ఉండాలన్నారు, సమస్యలు ఎక్కడ ఉన్నా వాటిని గుర్తించి.. పరిష్కారానికి అయ్యే ఖర్చును అంచనావేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాల్సి ఉందన్నారు..తద్వారా ప్రభుత్వ నిధులతో సమస్యలను సమూలంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీగా ప్రజాప్రతినిధులు ఉండాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దాం అన్నారు.రాజకీయాలు, పార్టీలు ఎన్నికల వరకే.అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు విషయంలో అందరూ సమానమే. మిర్యాలగూడ అభివృద్ధి విషయంలో ఏ పార్టీ వాళ్ళైనా.. ఎవరైనా సరే నేరుగా సంప్రదించవచ్చు. ఎవరు ఏమనుకున్నా.. ఎన్ని అనుకున్నా మిర్యాలగూడ అభివృద్ధి మనందరి లక్ష్యం కావాలన్నారు.ముఖ్యంగా వేసవికాలం వచ్చినందున ఎక్కడ కూడా తాగునీటి సమస్య ఏర్పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన కర్తవ్యం మనందరిపై ఉన్నది...నీటి ఎద్దడి ఏర్పడిన ప్రాంతాలను ముందస్తుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలి...విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి.లో వోల్టేజ్ సమస్యలు లేకుండా చూడాలి. మున్సిపాలిటీ కార్మికులు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు దోమల నివారణకు మెరుగైన పారిశుద్ధ్యం కోసం ప్రత్యేకంగా కృషి చేయాలి.కనీస సౌకర్యాలైన రోడ్లు,విద్యుత్,పారిశుద్ధ్యం,డ్రైనేజ్ వంటి అంశాలకు ముందుగా ప్రాధాన్యతనిచ్చి ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకోవాలి.అంతేగాక కోతులు కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించేందుకు అవంతీపురం గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఏబీసీ సెంటర్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలి అని తెలియజేసారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి విద్యా,వైద్యం అందించేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దాం."నేను..నా మిర్యాలగూడ "అనే నినాదం.. అందరి అభిమతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. 99 రోజులపాటు జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలి అని అన్నారు.. ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు..ప్రభుత్వం సూచించిన విధంగా ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలి అని సూచించారు..మిర్యాలగూడ అభివృద్ధికి, ప్రాంత ప్రజల సంక్షేమానికి సహకరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ సర్పంచ్ లు, కౌన్సిలర్స్, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన ప్రగతి- ప్రణాళికలో

## నిరుద్యోగ సమస్య పై ఆలోచించండి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఏనుగుల రాకేష్ రెడ్డి...వెల్లడి



హైదరాబాద్/ హనుమకొండ ప్రతినిధి మార్చి13(లోకల్ గైడ్ న్యూస్):రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యలపై, కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు యూత్ డిక్లరేషన్ పై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ పై ప్రభుత్వాన్ని నిలదీస్తూ.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఏనుగుల రాకేష్ రెడ్డి తెలంగాణ భవన్ లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో కేవలం ఒక్క రోజు నిరుద్యోగ యువత గురించి, జాబ్ నోటిఫికేషన్ ల గురించి ఆలోచించే సమయం లేదా..?20 వేల పోలీస్ ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లైసెన్సిడ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి. ఎకరం సర్వే చేస్తే కేవలం 10 రూపాయలు మాత్రమే ఇవ్వడం పై పునరాలోచన చేసి, పెంపు పై ప్రకటన చేయాలి.ప్రభుత్వ ఉపాధ్యాయుల జీతభత్యాల పై ఆకునూరి మురళి చేసిన వ్యాఖ్యలకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి.విద్యా శాఖ ప్రక్షాళన పేరుతో ఇచ్చిన రిపోర్ట్ లో ఫీజు రీయింబర్స్మెంట్ తొలగించాలి అనటం నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను విద్యకు దూరం చేయాలన్న కుట్రనే,అప్డేట్ చేయాల్సింది ఓటీఆర్ ను కాదు. అప్డేట్ చేయాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని. అప్పుడే నోటిఫికేషన్ లు వస్తాయి అన్నారు.రిటైర్డ్ జడ్జీలు సైతం తమ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని హైకోర్టు మెట్లు ఎక్కుతున్నారు. ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకొకటి ఉంటుందా...?ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో వివిధ ప్రభుత్వ శాఖలకు ఒక యాక్షన్ ప్లాన్ ప్రోగ్రామ్ ను ప్రకటించడం జరిగింది. తద్వారా, ఇన్నాళ్లకు రాష్ట్రంలో ఒక పాలన ఉందని నిరూపించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నందుకు సంతోషం. కానీ, దురదృకరమైన వార్త ఏంటంటే 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఒక్క రోజు కూడా నిరుద్యోగ సమస్య మీద ఆలోచించడానికి వెచ్చించకపోవడం చాలా దౌర్భాగ్యం.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే అందరూ కలిసి నిరుద్యోగ యువతే లక్ష్యంగా యూత్ డిక్లరేషన్ లు విడుదల చేసి అనేక హామీలిచ్చారు. తెలంగాణలో ప్రతీ ఇంటికో నిరుద్యోగి ఉన్నాడు. వాళ్ళే కోటి మంది నిరుద్యోగ యువత కోటి ఆశలతో ఓట్లేసి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అన్నారు.గత ఎన్నికల సమయంలో ప్రధానంగా ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, జీవో 46 రద్దు, రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు అమలు చేస్తామని ఆకర్షణీయమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కడం జరిగిందని తెలిపారు.కాని, అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్లు అవుతున్న ఇచ్చిన హామీలు గుర్తు రావడం లేదు. వీళ్ల ఓట్లతో సీఎం అయిన రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులకు ఆయన నాయకులకు వీళ్ల గురించి ఆలోచించే తీరిక లేకుండా పోతుంది.ఆఖరికి తన న్యాయమైన హక్కుల సాధన కోసం దిల్ శుక్ నగర్ లో నిరుద్యోగ యువత నిరసన తెలిపితే అక్రమంగా అరెస్ట్ చేసి, అక్రమ కేసులు బనాయించి వాళ్లకు నాయకత్వం వహించే నిరుద్యోగ నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారు. నమ్మి నానపోతే పుచ్చిబుర్రలాయే అంటారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నమ్మి ఓట్లేసి గెలిపిస్తే పుచ్చి బుర్రలు అవ్వడం కాదు. ఏకంగా నిరుద్యోగుల పుర్రెలే పగలగొడుతున్నారని ఎద్దేవా చేశారు.రెండేళ్లు కావొస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంస్కరణ కూడా తీసుకురాలేదు. యూపీఎస్సీ నోటిఫికేషన్ లో సివిల్ సర్వీస్ లో ఉన్నవాళ్ళు నేరుగా పరీక్షలు రాయడానికి వీలుగా లేదని, ఒకవేళ ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్ లుగా విధులు నిర్వహస్తున్న వారు మళ్లీ యూపీఎస్సీ పరీక్ష రాయాలంటే ముందుకు తమ ఉద్యోగానికి రాజీనామా చేయాలన్న నిబంధనను కొత్తగా తేవడం జరిగింది. 2028 నుండి అమల్లోకి రాబోతుంది.జ్యుడీషరీ వ్యవస్థలో ఒక కొత్త సంస్కరణలు వచ్చాయి. ఒక లాయర్ జడ్జి కావాలంటే లా చదివి బార్ అసోసియేషన్ సభ్యులు అయితే జడ్జి పరీక్ష రాసి జడ్జి కావొచ్చు. కానీ, ఇప్పుడు కొత్త నిబంధన ప్రకారం జడ్జ్ కావాలంటే కనీసం మూడేళ్లు ప్రాక్టీస్ చేసి ఉండాలని నిబంధన తేవడం జరిగింది అన్నారు.అలాగే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఏ శాఖలో ఎన్ని ఖాళీలు ఉన్నాయో చెప్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఫైనాన్స్ శాఖకు ఒక నోటిఫికేషన్ ఇచ్చిందని తెలిపారు.మన పక్క రాష్ట్రం కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే, అక్కడ ఇటీవలే నిర్వహించిన ఒక పోటీ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ జరిగిందని నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున ధర్నా చేస్తే ఒక విచారణ కమిటీ వేసింది.కానీ, మన తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రమత్తులో ఉంది ఒక సిలబస్ రివ్యూ కమిటీ వేసి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు ఆ సిలబస్ పై దిక్కుమొక్కు లేదు. ఇది తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చిత్తశుద్ధి సోయి లేదన్నారు?అసలు సిలబస్ ఫైనల్ కాకుండా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు. ఎలా పరీక్షలు నిర్వహిస్తారు. ఎలా పోస్ట్ లు భర్తీ చేస్తారు.నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి రోజుకో మీడియా లీకు ఇచ్చి త్వరలో నోటిఫికేషన్ ఇస్తున్నమని అని అగో నోటిఫికేషన్.. ఈగో నోటిఫికేషన్ అని ఊరించడం తప్ప ఒక్క నోటిఫికేషన్ ఇవ్వడం లేదు.ఈ లీకులను నమ్మి మోసపోతున్న యువత హైదరాబాద్ లో ఇరుకైన గదుల్లో ఒక పూట తింటూ, మరో పూట పస్తులు ఉంటూ.. స్విగ్గి, రాపిడో లు నడుపుతూ పూట గడుపుతున్నారు. పెళ్లీడుకొచ్చిన యువత పండగొచ్చినా పబ్బం వచ్చినా ఉద్యోగం రాకపోవడం తో ఊర్లోకి వెళ్ళి తల్లిదండ్రులకు ముఖం చూపెట్టలేక నగరంలోనే బతికేదిస్తున్నారు.30 దాటిన కానీ సరైన ఉద్యోగ ఉపాధి అవకాశం లేక ఉసూరుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఈ రోజు కూడా ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ రావడం లేదని కాశీపేట మండలానికి చెందిన హరీష్ అనే యువకుడు మల బలవన్మరణానికి పాల్పడటం జరిగిందని తెలియజేశారు.స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా ప్రవేశ పెట్టిన జాబ్ క్యాలెండర్ చెల్లని చిత్తు కాగితం అయిందని అన్నారు.ప్రయివేటు కంపెనీల్లో అయినా ఉద్యోగాలు పొందాలనుకుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి ఉన్న కంపెనీలు తరలిపోవడం తప్ప కొత్త కంపెనీలు రావడం లేదు. రేవంత్ రెడ్డి పాలన వల్ల గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి ప్రముఖ ప్రపంచ దిగ్గజ సంస్థల్లో సైతం లే ఆఫ్స్ అవుతున్నాయ్.కేసీఆర్ హయాంలో, కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు 3 లక్షలున్న ఐటీ ఉద్యోగులను 10 లక్షలకు పెంచడం జరిగింది. కానీ, రేవంత్ రెడ్డి వచ్చాక సాఫ్ట్వేర్ కంపెనీలు బయటపడి బయటకి వెళ్తే కొన్ని వేలాది ఉద్యోగాలు ఊడిపోతున్నాయి.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్క పోలీస్ శాఖలోనే 46, 681 పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది అన్నారు.నాది ప్రజా పాలన అని చెప్పుకునే రేవంత్ రెడ్డి రెండేళ్లు అవుతుంది. ఒక్క పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగమైనా నోటిఫికేషన్ ఇచ్చారా..?మొన్న మున్సిపల్ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతను మభ్యపెట్టడానికి టీజీపీఎస్సీ నుండి ఓటీఆర్ ను అప్డేట్ చేసుకోవాలని సమాచారమిచ్చింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగా అయినా నోటిఫికేషన్ ఇస్తారేమో అనుకున్నారు. కానీ, ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. అసలు అప్డేట్ చేయాల్సింది ఓటీఆర్ ను కాదు. అప్డేట్ చేయాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వాన్ని. స్వయంగా ముఖ్యమంత్రే విద్యా శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ఈ రాష్ట్రంలో విద్యా శాఖను ఎలా ప్రక్షాళన కావాలని కమిటీ వేస్తే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకూడదని ఆ కమిటీ సిఫార్స్ చేసింది. స్వయంగా ముఖ్యమంత్రే నిర్వహించే ఈ శాఖ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను విద్యకు దూరం చేసే కుట్రలు శ్రీకారం చుట్టడం అత్యంత దారుణం.ఈ కమిటీకి ఏమైనా తలా తోక ఉన్నట్టా లేనట్టా అసలు. లక్షలాది మంది పేద విద్యార్థులకు విద్యను చేరువ చేయడానికి తీసుకొచ్చిన ఫీజు రీయాంబర్స్మెంట్ పథకాన్ని ఆపాలనటం కంటే పెద్ద కుట్ర ఇంకొకటి ఉంటుందా...?అపర మేధావిగా ఫీలయ్యే ఆకునూరి మురళి ప్రభుత్వ ఉపాధ్యాయులకు జీతాలు ఎక్కువ ఇస్తున్నారని కమిటి రిపోర్ట్ లో ఇచ్చి ఉపాధ్యాయ వృత్తినే అవమానించారు. మరి మీ ప్రభుత్వం ఇవ్వాల్సిన పీఆర్సి, డీఏ ల గురించి రిపోర్ట్ లో ఎందుకు స్పందించలేదు అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులను బావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతున్న ఉపాధ్యాయుల జీతాల మీద కూడా పడ్డారంటే ఇంతకంటే నీచమైన ప్రభుత్వం ఇంకొకటి ఉంటుందా...? ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయితే వాళ్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని రోదిస్తున్నారు. ఏకంగా హైకోర్టు జడ్జ్ మా రిటైర్మెంట్ బెనిఫిట్ త్వరగా ఇవ్వాలని హైకోర్ట్ మెట్లెక్కి దుస్థితి దాపురించింది అంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏ స్థాయికి దిగజారిందో తెలుస్తుంది.పోలీస్ శాఖలో 20 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలి. జీవో 46, జీవో 29 రద్దు మీద అసెంబ్లీలో ప్రకటన చేయాలి.లైసెన్స్ సర్వేయర్లను విధుల్లోకి తీసుకోవాలి.నిరుద్యోగ అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకుంటే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో ఉద్యమ కార్యాచరణ చేపడతాం అని అన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలి

నారాయణపేట మార్చి 13లోకల్ గైడ్ :ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాగనూర్ మండల ప్రత్యేక అధికారి ఈశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారంమండలంలోని నేరడుగాం గ్రామంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా డ్రై డే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి వెంకటమ్మ,ఉప సర్పం చ్ రవిరాజ్ ,వార్డ్ మెంబర్ అశోక్ వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499